
ధర్మము

# ధర్మ సందేశాలు



ఉచిత గురుకుల విద్య ఫౌండేషన్
www.freegurukul.org


సదాశివ సమారంభాం
గురు దక్షిణామూర్తి
గురు వేదవ్యాస మహర్షి
గురు శుక మహర్షి
గురు నారద మహర్షి
గురు వాల్మీకి మహర్షి
గురు శ్రీకృష్ణ
శంకరాచార్య మధ్యమాం
గురు దత్తాత్రేయ
గురు బాబాజి
గురు గౌతమ బుద్ధ
గురు ఆదిశంకరాచార్య
గురు రామానుజాచార్యులు
గురు జ్ఞానేశ్వర్
గురు రవిదాస్
గురు కబీర్ దాస్
గురు చైతన్య మహా ప్రభువు
గురు నానక్
గురు రాఘవేంద్ర స్వామి
గురు వీరబ్రహ్మేంద్ర స్వామి
యోగి వేమన
అస్మదాచార్య పర్యంతాం
గురు త్రైలింగ స్వామి
గురు లాహిరి మహాశయ
గురు రామకృష్ణ పరమహంస
అమ్మ శారదా దేవి
గురు వివేకానంద
గురు సాయిబాబా
గురు అరబిందో
గురు రమణ మహర్షి
గురు యోగానంద
గురు భక్తివేదాంత ప్రభుపాద
గురు మళయాళ స్వామి
గురు విద్యాప్రకాశానందగిరి
గురు చంద్రశేఖర పరమాచార్య
వందే గురుపరంపరాం..

Free Gurukul

"ఉచిత గురుకుల విద్య ఫౌండేషన్" ద్వారా విలువలు, నైపుణ్యాలతో కూడిన విద్య ఉచితంగా + సులభంగా + ఆకర్షణీయంగా + నాణ్యతతో కూడి అందించే సేవా కార్యక్రమంలో బాగంగా ఈ పుస్తకాన్ని ఇంటర్నెట్ నుంచి సేకరించి అందిస్తున్నాము. సేకరణ కర్త పేరు మాకు తెలియరాలేదు, అయినా వారు మంచి సేవ చేసారు కావున ఇందుకు మేము వారికి కృతజ్ఞత తెలియచేసుకుంటున్నాము.

సాయి రామ్ వారి సేవల విస్తరణలో బాగంగా ఈ ఫౌండేషన్ స్థాపించబడినది. దీనిద్వారానే అన్ని సేవలు అందించబడును. ఇటువంటి పుస్తకాలు మీరు వ్రాసినట్లయితే (లేక) సేకరిస్తే మాకు తెలియచేయండి. మేము ప్రతి విద్యార్థికి ఉచితంగా అందేలా చేస్తాము, తద్వారా ఉన్నత విలువలు, నైపుణ్యాలు కలిగిన విద్యార్థులను మన దేశానికి అందించవచ్చు. మాతో కలిసి నవ భారత నిర్మాణ కార్యక్రమంలో పనిచేయుటకు, భాగస్వామ్యం అగుటకు ఆసక్తి ఉంటే సంప్రదించగలరు.

ఈ గ్రంధాలను ఉచితంగా ఆన్ లైన్ లో చదువుటకు, దిగుమతి(డౌన్లోడ్) చేసుకొనుటకు గల మార్గాలు:

1) ఉచిత గురుకుల విద్య ఫౌండేషన్ వెబ్ సైట్ : www.freegurukul.org
2) సాయి రామ్ వెబ్ సైట్ : https://sites.google.com/site/sairealattitudemanagement
3) మొబైల్ ఆప్: Free Gurukul

గమనిక: భక్తి,జ్ఞాన,ధర్మ ప్రచారార్ధం ఉచితంగా eBook రూపంలో ఇంటర్నెట్ నుంచి సేకరించి ఇవ్వడం జరిగింది. ఇది లాభార్జన దృష్టిలేని ఉచిత సేవ. ఈ సేవలో అంతర్జాలంలోని(ఇంటర్నెట్) లైసెన్సు / కాపీరైటు అభ్యంతరాలు లేనివి అనుకొన్న పుస్తకాలను గ్రహించటం జరిగినది. అనుకోకుండా ఏవైనా అభ్యంతరకరమైనవి ఉన్నచో మాకు తెలుప మనవి, వాటిని తొలగించగలము అని మనవి చేసుకొంటున్నాము.

Website: www.freegurukul.org Mobile App: Free Gurukul email: support@freegurukul.org
Facebook: www.facebook.com/freegurukul Helpline/WhatsApp: 9042020123

" మన లక్ష్యం: విలువలు, నైపుణ్యాలతో కూడిన విద్య అనేది ఉచితంగా + సులభంగా + ఆకర్షణీయంగా + నాణ్యతతో కూడి అందరికి అందించబడాలి "

ఉచిత గురుకుల విద్య ఫౌండేషన్ – Free Gurukul Education Foundation

సర్వం పరమాత్మ పాద సమర్పణమస్తు

## మానవ సంబంధాలు - వ్యక్తిత్వ వికాసం

### విలువలు

ప్రస్తుత కాలంలో ప్రపంచం ఓ కుగ్రామంగా మారింది. కాని మనుషులు మధ్య అంతరాలు పెరిగాయి. ప్రేమ, స్నేహం, అప్యాయత, ఆత్మీయత, అనురాగాలు తరుగుతున్నాయి. ఇది ఈనాటి ప్రపంచ మానవాళి ఎదుర్కొంటున్న అంతర్జాతీయ సమస్య. అందుకే మానవ విలువలు మళ్లీ వికసించాలనీ, మమతానురాగాలు వెల్లువై ప్రవహించాలని, అంతర్జాతీయ స్థాయిలో మానవ సంబంధాలపై చర్చలు, సదస్సులు, సమావేశాలు అన్ని దేశాలలో జరుగుతున్నాయి. నాణ్యమైన విద్యకావాలాంటూ ప్రపంచ దేశాలు అనేక పథకాలను రూపొందిస్తున్నాయి.

మనం కోరుకుంటున్న మానవ సంబంధాలకుమూలం వ్యక్తిత్వ వికాసం. ఎవరికి వారు వికాసం చెందే ప్రయత్నంలో ప్రపంచ మానవ సంబంధాలు మెరుగువుతాయి. వ్యక్తిత్వ వికాసానికి మూలమైన జీవన సూత్రాలలో విలువలు ముఖ్యమైనది.

'సుఖార్థాః సర్వేప్రవృత్తయః' ఏమానవుడైనా సుఖంగా ఆనందంగా జీవించాలనే కోరుకుంటాడు. దుఃఖపడాలని, కష్టపడాలని ఎవరూఅనుకోరు. నిర్భయంగా శాంతియుతంగా బ్రతకాలనే అందరి ఆశయం. జీవితం సరళంగాసాగి సుఖమయంకావటానికి ప్రతివ్యక్తి కొన్నివిలువల్ని పాటించాలి.
'సర్వేజనాఃసుఖినోభవంతు - వసుధైకకుటుంబకమ్' ఈవేదవాక్యాలు మానవతావిలువల మూలభావాన్నిచెప్పేవే. భారతీయ సంస్కృతికి మూలమైన వేదాలు, ఉపనిషత్తులు, భగవద్గీత, రామాయణ, భారతాలు మానవతా విలువల్ని చాటిచెబుతాయి. దేశభక్తి తల్లిదండ్రులసేవ, కుటుంబంపట్ల సమాజంపట్లబాధ్యతలు, భూతదయ, అహింస, కరుణ, పరోపకారం వంటి విలువల్ని బోధిస్తాయి. వీటి ఆచరణే మానవత్వం.

పరుగులుపెడుతున్న నేటికాలంలో అందరూ ఆకాశానికి నిచ్చెనలువేస్తున్నారు. ఈవేగంలో మానవతావిలువలు దిగజారుతున్నాయని మాత్రం గమనించడంలేదు. అవినీతి లంచగొండితనం, మతవిద్వేషం, అక్రమసంబంధాలు, హత్యలు, మోసాలు, దొంగతనాలు, బాధ్యతారాహిత్యం వంటివి దిగజారుతున్నవిలువలకు సూచికలు.

మంచివిలువలు మనిషినిమనిషిగా నిలబెడతాయి. వాటినే సద్గుణాలంటారు. ఆవిలువలుకలవాళ్ళే మంచివాళ్ళు, బుద్ధిమంతులు, జ్ఞానులు, నిజమైనమనుషులు.
వాల్మీకి మహర్షి నారదుడితో-
కోన్వస్మిన్సాంప్రతంలోకే గుణవాన్ కశ్చవీర్యవాన్
ధర్మజ్ఞశ్చకృతజ్ఞశ్చ సత్యవాక్యోధృఢవృతః

ఇప్పుడు భూలోకంలో మంచివిలువలు కలవాడు, పరాక్రమవంతుడు, ధర్మజ్ఞుడు, సత్యవంతుడులాంటి మానవుడి గురించి చెప్పమని ప్రశ్నిస్తాడు. వాల్మీకిప్రశ్నకునారదుడు 'ఇక్ష్వాకువంశ ప్రభవో రామనామజనైశ్రుతః' అంటూ ప్రారంభించి సంపూర్ణమానవతావిలువలున్న శ్రీరామచంద్రుడి గురించిచెబుతాడు. రామాయణంలోని ప్రతి అంశం మానవతా విలువల్ని బోధిస్తుంది. అందుకే మానవత్వపువిలువల్ని ధర్మరూపంలో ప్రతి పాదించి ఆదర్శసమాజానికి అక్షరదర్పణంలా నిలిచింది రామాయణం.

'రామోవిగ్రహవాన్ ధర్మః' శ్రీరామ చంద్రుడు మూర్తీభవించినధర్మస్వరూపం. ధర్మ స్వరూపమంటే మానవతావిలువలు మూర్తీభవించినవాడని గ్రహించాలి. వ్యక్తికి రాముడు ఆదర్శమైతే సమాజానికి రామాయణం ఆదర్శం.

ఇతిహాసమైన మహాభారతం ప్రత్యక్షంగా అర్థపురుషార్థాన్ని బోధించినప్పటికీ పరోక్షంగా మానవతావిలువల్ని వివరించింది. మహాభారతం లోని విదురనీతులు, యక్షప్రశ్నలు మానవతా విలువలస్వరూపాన్ని విశదీకరిస్తాయి.

మానవుని సాంఘిక, రాజకీయ, నైతిక సంఘర్షణలకునిలువుటద్దం భగవద్గీత. సర్వ మానవాళి ఆచరించాల్సిన విలువలతోరణం. అత్యున్నతమానవత్వపువిలువైన జీవకారుణ్యాన్ని స్పష్టంగాచాటింది భగవద్గీత.
'అద్వేష్టా సర్వభూతానాం మైత్రఃకరుణ ఏవచ'

ఎవరైతే పశుపక్ష్యాదులతోసహా సర్వ జీవులపట్ల ద్వేషభావంలేకుండా మిత్రత్వం కరుణ కలిగిఉంటారో అలాంటి వాళ్ళేభగవంతుడికి ప్రియులైనవాళ్ళని బోధించింది.

ఉత్తమమైన అనుసరించాల్సిన విలువల్నే దైవసంపదగాపేర్కొని, త్యజించాల్సినగుణాల్ని రాక్షసలక్షణాలుగా వివరిస్తుంది. నిర్భయత్వం, అంతఃకరణశుద్ధి, దానం, అహింస, సత్యం, త్యాగబుద్ధి, దయ, ఓర్పువంటివిలువలే దైవలక్షణాలు.

'దంభోదర్పోభిమానశ్చక్రోధఃపారుష్య మేవచ। - వీటిని మానవుడు త్యజించాలనేఉద్దేశ్యంతో రాక్షస లక్షణాలుగా చెప్పింది.

ఈనాడు ప్రపంచంలో అశాంతికికారణం మానవజాతిలో లోపించినవిలువలే. కామక్రోధాలకులోనైనమానవుడు దానవుడిగా మారుతున్నాడు. ఎక్కడచూసినా మారణకాండలు, మతవిద్వేషాలు కనబడుతున్నాయి. విలువలుమరచినమానవులవల్లజరిగేవే
ఈదుర్మార్గాలు.

మానవతావిలువలకు మారుపేరు మనిషి అయినప్పుడు ఆ వ్యక్తి దైవమవుతాడు. అలాంటివ్యక్తులసమూహం ఒక స్వర్గమవుతుంది. విలువలుతరిగినసమాజానికి మనుగడలేదని ప్రతివ్యక్తి గ్రహించాలి.

ప్రజల్లో సామాజికవిలువల్నిపెంచడానికి రేడియో, టీవీ, సినిమాలు, పత్రికలు కృషిచేయాలి. విలువలుపెంచే విద్యావిధానం ఉండాలి. చిన్నతనంనుంచి బాలబాలికలకు సత్యము, పరమత సహనం, పరోపకారం వంటి విలువల్ని నేర్పించాలి. ఉత్తమవిలువల్ని భావిభారత పౌరుల్లో కలిగించడంలో తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు తమ బాధ్యతలను గుర్తించాలి.

సమాజంలో ప్రతి వ్యక్తి కుమారుడిగా, తండ్రిగా, భార్యగా, ఉద్యోగిగా, పౌరుడిగా ఎవరికివారు ప్రవర్తించాల్సిన పద్ధతి ప్రకారం నడిస్తే సమాజంలో విలువలుపెరుగుతాయి. ఒక ఉపాధ్యాయుడిగా, వైద్యుడిగా, వ్యాపారిగా, న్యాయవాదిగా తమతమవృత్తుల్లో విలువలతోకూడిన జీవనాన్ని కొనసాగించాలి. ప్రభుత్వాధినేతలు, ప్రజాప్రతినిధులు, ఉద్యోగులు కూడా సామాజిక జీవనవిలువల్ని కాపాడాలి. అప్పుడే 'వసుధైక కుటుంబకం' ప్రపంచమానవులంతా ఒకేకుటుంబం అన్నఆర్యోక్తి ప్రత్యక్షరూపంధరిస్తుంది.

వ్యక్తిత్వ వికాసం - విద్య

ప్రస్తుతకాలంలో ప్రపంచం ఓ కుగ్రామంగా మారింది. కాని మనుష్యులమధ్య అంతరాలు పెరిగాయి. ప్రేమ, స్నేహం, అప్యాయత, ఆత్మీయత, అనురాగాలు తరుగుతున్నాయి. ఇది ఈనాటి ప్రపంచ మానవాళి ఎదుర్కొంటున్న అంతర్జాతీయ సమస్య. అందుకే మానవ విలువలు మళ్లీ వికసించాలనీ, మమతానురాగాలు వెల్లువై ప్రవహించాలని, అంతర్జాతీయ స్థాయిలో మానవ సంబంధాలపై చర్చలు, సదస్సులు, సమావేశాలు అన్ని దేశాలలో జరుగుతున్నాయి. నాణ్యమైన విద్యకావాలాంటూ ప్రపంచ దేశాలు అనేక పథకాలను రూపొందిస్తున్నాయి.

మనం కోరుకుంటున్న మానవసంబంధాలకు మూలం వ్యక్తిత్వ వికాసం. ఎవరికి వారు వికాసం చెందే ప్రయత్నంలో ప్రపంచ మానవ సంబంధాలు మెరుగువుతాయి. వ్యక్తిత్వ వికాసానికి మూలమైన జీవన సూత్రాలలో విద్య ముఖ్యమైనది.

విద్యానామ నరస్యరూపమధికం ప్రచ్ఛన్నగుప్తంధనం
విద్యా భోగకరీయశస్సుఖకరీ విద్యాగురూణంగురుః
విద్యా బంధుజనో విదేశగమనే విద్యాపరాదేవతా
విద్యారాజసుపూజ్యతే నహినధనం విద్యావిహీనఃపశుః॥

విద్య మానవులకు ప్రచ్ఛన్నంగాదాచిపెట్టబడినసొమ్ము. సత్కీర్తి సౌఖ్యాలనుసమకూర్చేదివిద్య. పరదేశంలో బంధువుకూడావిద్యే గొప్ప దైవము, రాజపూజితము. లోకంలో విద్యకుసమానమైనధనంలేదు. విద్యలేనటువంటివాడు పశువుతోసమానం.

విద్యఅంటే స్థూలంగా జ్ఞానాన్ని తెలుసుకోవడమని అర్థం.

'క్షరంత్వవిద్య - అమృతంతువిద్యా' నాశనమయ్యేదిఅవిద్య నాశనం కాని దాన్నే విద్యఅంటుంది శ్వేతాశ్వరోపనిషత్తు.

'విద్యాతఃపురుషవిశేషోభవతి' విద్యవల్లమానవులు శ్రేష్ఠులవుతారు అన్నది నిరుక్తం.

మనిషినిసంస్కరించి, శీలవంతుణ్నిచేసిజీవితాన్ని చైతన్యవంతంచేసే భావపరంపరనే విద్య అంటాం. విద్యాభ్యాసం ద్వారా ఉత్తమభావాలను వంటబట్టించుకుని జీవనమర్గాన్ని సుగమం చేసుకున్నవాడు నిజమైన విద్యావంతుడు. ప్రపంచ నాగరికతలో అత్యంత ప్రాచీనకాలంలోనే మనదేశంలో విశ్వవిద్యాలయాలద్వారా విద్యాబోధనజరిగింది.

పాఠశాలలకు, కళాశాలలకువెళ్ళి నేర్చుకునే దాన్ని సాధారణంగామనం విద్యగాభావించినా వాస్తవానికి విద్యంటే జ్ఞానం. జ్ఞానాన్ని ప్రసాదించే విద్యే మనిషిని పశువుల్నించి వేరుచేస్తుంది.

తినడం, నిద్రించడం, భయపడటం, సంతానాన్నికనటంవంటిలక్షణాలు పశువులకు, మానవులకు సమానంగానే ఉన్నాయి. కాని మంచిచెడులు, పాపపుణ్యాలనుతెలుసుకునే విచక్షణాజ్ఞానం మానవులకే ఉంది. ఈజ్ఞానం విద్యద్వారా సంప్రాప్తమవుతుంది. మనిషిని మనిషిగా బతికించేది విద్య. విద్యద్వారా జీవితపు విలువల్ని గుర్తించి మానవుడు శాంతిసహజీవనంతో ప్రపంచశాంతికి కారకుడవుతాడు. మనిషిని శీలవంతుడిగాచేసి మాధవుడిగా మారుస్తుంది విద్య. అందుకే పెద్దలు 'విద్యలేనివాడు వింత పశువు' అన్నారు.

ప్రతివ్యక్తికి లౌకికప్రయోజనాలతోబాటు జీవితపరమార్థమైన మోక్షాన్నికూడా ప్రసాదిస్తుంది విద్య.

'తత్కర్మయన్నబంధాయ విద్యాయావిముక్తయే।'

ఆయాసాహ్యపరంకర్మ విద్యాన్యాత్శిల్పనైపుణమ్॥ అంటుందివిష్ణుపురాణం. బంధాన్నికలిగించనిదే నిజమైన కర్మ. మోక్షమార్గాన్ని చూపించేదే నిజమైనవిద్య. మిగిలిన కర్మలు, విద్యలు అప్రయోజనాలే. విద్య మానవాళికి ఎన్నో ప్రయోజనాలను సమకూరుస్తుంది. సుఖసంతోషాలనిస్తుంది.

విద్యాదదాతివినయం వినయాదాతి పాత్రతాం।

పాత్రత్వాత్ ధనమాప్నోతి ధనాద్ధర్మం తతస్సుఖం॥

విద్య వినయాన్నిస్తుంది. వినయంవల్ల సుఖాలకుఅర్హత కలుగుతుంది. ఆతర్వాత తద్వారా సకలసంపదలు పొందవచ్చు. సంపదవల్ల దానధర్మాలకు అవకాశం ఏర్పడి, ఆపుణ్య విశేషం వల్ల శాశ్వతసుఖప్రాప్తిరూపమైన మోక్షంలభిస్తుంది.

విద్యాధనానికి చిత్రమైన ప్రత్యేకతలున్నాయి.

నచోరహార్యం నచరాజహార్యం నభ్రాతృభాజ్యం నచభారకారీ।

వ్యయకృతేవర్ధతఏవనిత్యం విద్యాధనంసర్వధనప్రధానం॥

విద్యాధనం దొంగలచే అపహరింపశక్యంకాదు. రాజులచేఆక్రమింపశక్యంకాదు. అన్నదమ్ములచే పంచుకోవటానికివీలుకాదు. ఎంత చదివినా బరువు కలిగించదు. ఖర్చుచేసినకొద్దీ నిత్యంపెరుగుతుంటుంది. ఇన్ని ప్రత్యేకతలున్నాయికాబట్టే విద్యాధనం అన్నిధనాల్లోకి గొప్పదిగా కీర్తించబడింది. ప్రపంచంలో అనేకరకాలవిద్యలున్నాయి. అన్ని విద్యల్లోకి ఉత్తమోత్తమమైనది ఆత్మజ్ఞానాన్ని ప్రసాదించేది ఆధ్యాత్మిక విద్య - అదే ఆత్మ జ్ఞానం. ఆఆత్మ జ్ఞానాన్ని ఎలానేర్వాలో మనకు చెప్పిందిభగవద్గీత.

తద్విద్ధిప్రణిపాతేన పరిప్రశ్నేనసేవయా।

ఉపదేక్ష్యంతితేజ్ఞానంజ్ఞానినస్తత్వదర్శినః॥

ఆత్మతత్వాన్నిదర్శించిన గురువులకునమస్కరించి, వినయ విధేయలలో అడిగి వారినిసేవించి ఆత్మవిద్యనునేర్వాలి.

విద్యలు అనేకంఉన్నప్పటికీ ఋగ్వేదం, యజుర్వేదం, శిక్ష, వ్యాకరణం ఛంధస్సు నిరుక్తి, జ్యోతిషము, కల్పము, మీమాంస, న్యాయము, పురాణం, ధర్మశాస్త్రము- ఇవి చతుర్దశవిద్యలుగా గుర్తించబడ్డాయి. ఆధునికకాలంలో మరెన్నో శాస్త్రాలు అభ్యసించ బడుతున్నాయి.

విద్యయొక్కగొప్పదనం గుర్తించబడబట్టే మనదేశంలో బాలబాలికలకు విద్యతో పాటు స్త్రీ విద్య, వయోజన విద్య, దూరవిద్య, సాంకేతిక విద్య, అందరికీవిద్యవంటి పథకాలకు విస్తృతప్రచారం జరుగుతుంది. దేశవ్యాప్తంగా ఎన్నోపాఠశాలలు, కళాశాలలు, విశ్వ విద్యాలయాలు పనిచేస్తున్నాయి. విద్యార్థులకు గుణాత్మకవిద్యను అందించడంద్వారా వారిని మంచిపౌరులుగాతీర్చిదిద్దవచ్చు. విద్యలోభాగంగా దేశభక్తి, పరమతసహనం, పరోపకారం వంటి మానవత్వ విలువలు ప్రబోధించబడాలి.

ప్రతివ్యక్తి విద్యయొక్క పరమార్థాన్నిగ్రహించి విద్యావంతుడైనప్పుడే 'విద్యయా అమృతమశ్నుతే' అన్న యజుర్వేద వాక్యం సుసంపన్నమవుతుంది.

* * * *

# మానవ సంబంధాలు - వ్యక్తిత్వ వికాసం
## విమర్శ

ప్రస్తుత కాలంలో ప్రపంచం ఓ కుగ్రామంగా మారింది. కాని మనుషులు మధ్య అంతరాలు పెరిగాయి. ప్రేమ, స్నేహం, అప్యాయత, ఆత్మీయత, అనురాగాలు తరుగుతున్నాయి. ఇది ఈనాటి ప్రపంచ మానవాళి ఎదుర్కొంటున్న అంతర్జాతీయ సమస్య. అందుకే మానవ విలువలు మళ్లీ వికసించాలనీ, మమతానురాగాలు వెల్లువై ప్రవహించాలని, అంతర్జాతీయ స్థాయిలో మానవ సంబంధాలపై చర్చలు, సదస్సులు, సమావేశాలు అన్ని దేశాలలో జరుగుతున్నాయి. నాణ్యమైన విద్యకావాలాంటూ ప్రపంచ దేశాలు అనేక పథకాలను రూపొందిస్తున్నాయి.

మనం కోరుకుంటున్న మానవ సంబంధాలకుమూలం వ్యక్తిత్వ వికాసం. ఎవరికి వారు వికాసం చెందే ప్రయత్నంలో ప్రపంచ మానవ సంబంధాలు మెరుగువుతాయి. వ్యక్తిత్వ వికాసానికి మూలమైన జీవన సూత్రాలలో విమర్శ ముఖ్యమైనది.

ఒక విషయానికి సంబంధించిన విశిష్టజ్ఞానాన్నే విమర్శ అంటాం. దేని గురించైనా కూలంకషంగా పరిశీలించడం, శోధించడం కూడా విమర్శవుతుంది. చేసిన మంచి పనిని గుర్తిస్తూ ఆ పనిని మరింత నైపుణ్యంగా చేయలేక పోవడానికి గల కారణాల్ని విశదీకరించడాన్నే విమర్శగా భావించాలి. ఒక వ్యక్తినో, ఒకపనినో, ఒక విషయాన్నో గురించి వ్యతిరేక భావంతో తప్పుగా గుర్తించడాన్ని సాధారణ వాడకంలో విమర్శగా భావిస్తున్నాం.

విమర్శవల్ల ఆయాఅంశాలకు సంబంధించిన గుణదోషాలు వెల్లడవుతాయి. అందుకోసం బుద్ధిమంతుడైన వాడు విమర్శల్ని ఆహ్వానిస్తాడు. మన ప్రవర్తన, మన నిజస్వరూపం ఇతరులు చేసే విమర్శల వల్లే గుర్తించగలుగుతాము. విమర్శనేది నిష్పక్షపాతంగా రాగద్వేషాలకు అతీతంగా ఉండాలి. అప్పుడే అది నిజమైన విమర్శవుతుంది.

కొంతమంది ఏ ప్రయోజనం లేకపోయినా అసూయా ద్వేషాలతో అనవసరమైన విమర్శలు చేస్తుంటారు. వాటి వల్ల ఏ ప్రయోజనం లేకపోగా ఒక్కోసారి ప్రాణాలమీదికొస్తుంది. ఆ రకంగా అకారణవైరంతో విమర్శచేసి ప్రాణాలు పోగొట్టుకున్నవాడే శిశుపాలుడు.

భీష్మాచార్యులవారి సూచనమేరకు రాజసూయ యాగ పరిసమాప్తి సమయంలో శ్రీకృష్ణపరమాత్మకు అగ్రపూజ చేయడానికి నిశ్చయింపబడుతుంది. భీష్మలవారు అగ్రపూజకు శ్రీకృష్ణుని సూచిస్తూ

‘ఆదిత్యశ్చంద్రమాశ్చైవ నక్షత్రాణిగ్రహశ్చయే।
దిశశ్చవిదిశ్చైవ సర్వంకృష్ణేప్రతిష్టితమ్॥

సూర్యుడు, చంద్రుడు, నక్షత్రాలు, గ్రహాలు, దిక్కులు- అన్నీ శ్రీకృష్ణునియందే ప్రతిష్టితములై ఉన్నాయని వివరిస్తాడు. అసూయా ద్వేషాలతో చేదిరాజైన శిశుపాలుడు అందుకు అంగీకరించక అఖిలలోక పూజ్యుడు యజ్ఞపురుషుడైన శ్రీకృష్ణుని విమర్శిస్తూ - దాశార్హుండు పూజార్హుడే’ అంటూ ధర్మరాజును, భీష్మలవారిని, శ్రీకృష్ణపరమాత్మని- అందరిని విమర్శిస్తాడు. తత్ఫలితంగా మరణాన్ని కొనితెచ్చుకున్నాడు.

అనవసరంగా ఎక్కువ మాట్లాడటం వల్ల మనకు తెలియకుండానే అసంబద్ధ విమర్శలు చేయటం జరుగుతుంది. ఇతరులతో మాట్లాడేటప్పుడు సహేతుకంగా ఉండే సత్యమైన మాటలే మాట్లాడాలి. సరళంగా సానుభూతితో కూడిన మంచిమాటల్నే పలకాలి. విమర్శతో కూడిన అనవసర ప్రసంగాల వల్ల సత్ఫలితాలు లేకపోగా మంచిగా ఉండే మానవ సంబంధాలు దెబ్బతింటాయి.

‘నతువృధా వాక్యం సుముచ్యార్యతామ్’ అంటారు జగద్గురుశంకరాచార్యులవారు. విమర్శ చేయడమే ధ్యేయంగా పెట్టుకునేవాళ్ళ మాటలు అధికప్రసంగాలుగా మారి అనర్థాలకు దారితీస్తాయి.

సాధారణంగా కొంతమంది ఇతరుల తప్పులను పట్టుకుంటూ విమర్శ చేయడమే పనిగా ఉంటారు. వాళ్ళ తప్పుల గురించిమాత్రం ఆలోచింపరు. అదేపనిగా అవతలి వాళ్ళను విమర్శించడం, వాళ్ళు చేసిన తప్పుల్ని గోరంతల్ని కొండంతలు చెయ్యడం చేస్తుంటారు.

తప్పులెన్ను వారు తండోపతండంబు
లుర్విజనుల కెల్ల నుండుతప్పు
తప్పులెన్ను వారు తమ తప్పులెరుగరు
విశ్వదాభిరామ వినురవేమ

అంటాడు యోగి వేమన. కాబట్టి ప్రతివాళ్ళు తమతమ తప్పుల్ని గురించి తెలుసుకుని ప్రవర్తించాలి.

'ఆత్మానం విజానీయత్'

నిన్ను నీవు తెలుసుకో అంటుంది ఉపనిషద్వాక్యం. ప్రతి వ్యక్తి నిత్యజీవితంలో ఆత్మవిమర్శ చేసుకుంటూ మంచి మార్గం లో నడవాలి. ఆత్మవిమర్శ ద్వారా ఔనత్యాన్ని సాధించగలుగుతాం.

మనగురించి అవతలి వాళ్ళు చేసే విమర్శ కొంత అప్రియంగాను, కఠినంగాను ఉన్నట్టు కన్పిస్తాయి. అలా ఉన్న ప్పటికీ మనకు హితం చేసే విమర్శల్ని సాదరంగా ఆహ్వానించగలగాలి.

రావణాసురుడు సీతాపహరణం కోసం సహాయం చేయాల్సిందిగా మారీచుణ్ని అడుగుతాడు. అప్పుడు తాపసిగా ఉన్న మారీచుడు

సులభాఃపురుషారాజన్ సతతంప్రియవాదినః
అప్రియస్యతు పథ్యస్య వక్తాశ్రోతాచ దుర్లభః

రాజా వినడానికి ప్రియంగా ఉండేమాటలు చెప్పే వాళ్లు చాలా సులభంగా దొరుకుతారు. అప్రియమైనా హితం చెప్పే వాళ్ళు - అప్రియంగా ఉండే విమర్శను వినేవాళ్ళు చాలా దుర్లభంగా ఉంటారు. నీ ప్రయత్నం అజ్ఞానానికి నిదర్శ నం. ఆ మహనీయుని భార్యను అపహరించడం తుచ్ఛమైన పని. శ్రీరామునితో యుద్ధం నీ వంశనాశనానికి దారితీస్తుం దంటూ నీతిబోధ చేస్తాడు.

అశోకవనవిధ్వంససమయంలో క్రోధమూర్ఛితుడైన రావణాసురుడు, హనుమంతుణ్ని చంపివేయమని ఆజ్ఞాపి స్తాడు. సభలో విభీషణుడు దూత, నిరపరాధియైన ఆంజనేయస్వామిని చంపటం ధర్మ విరుద్ధమని-

'రాజధర్మవిరుద్ధంచ లోకవృత్తేశ్చగర్హితమ్'

దూతనువధించడంవల్ల 'శాస్త్ర విపశ్చిత్త్వం శ్రమేఏవహికేవలం'

నీశాస్త్రపాండిత్యం వృథా, వ్యర్థమైనప్రయాసంటూ విమర్శిస్తాడు. రావణాసురుడు తన నిర్ణయం మార్చుకుంటాడు. సద్విమర్శచేయటం ఆత్మవిమర్శ చేసుకోవడం విజ్ఞుని లక్షణం. ఆత్మవిమర్శ ద్వారా ఔనత్యాన్ని సాధిద్దాం

* * * *

మానవ సంబంధాలు - వ్యక్తిత్వ వికాసం

వినయము

ప్రస్తుత కాలంలో ప్రపంచం ఓ కుగ్రామంగా మారింది. కాని మనుషులు మధ్య అంతరాలు పెరిగాయి. ప్రేమ, స్నేహం, అప్యాయత, ఆత్మీయత, అనురాగాలు తరుగుతున్నాయి. ఇది ఈనాటి ప్రపంచ మానవాళి ఎదుర్కొంటున్న అంతర్జాతీయ సమస్య. అందుకే మానవ విలువలు మళ్లీ వికసించాలనీ, మమతానురాగాలు వెల్లువై ప్రవహించాలని, అంతర్జాతీయ స్థాయిలో మానవ సంబంధాలపై చర్చలు, సదస్సులు, సమావేశాలు అన్ని దేశాలలో జరుగుతున్నాయి. నాణ్యమైన విద్యకావాలాంటూ ప్రపంచ దేశాలు అనేక పథకాలను రూపొందిస్తున్నాయి.

మనం కోరుకుంటున్న మానవ సంబంధాలకుమూలం వ్యక్తిత్వ వికాసం. ఎవరికి వారు వికాసం చెందే ప్రయత్నంలో ప్రపంచ మానవ సంబంధాలు మెరుగుపుతాయి. వ్యక్తిత్వ వికాసానికి మూలమైన జీవన సూత్రాలలో వినయము ముఖ్యమైనది.

మనిషికి నిజమైన ఔన్నత్యాన్నికలిగించేది వినయం. ఎన్ని సంపదలున్నా, ఎంతవిద్యఉన్నా వినయంలేనివారికి సమాజంలో గౌరవముండదు. పైపెచ్చు వినయంలేకపోవడంతో బంధుమిత్రులతో విరోధాలురావటం, సాటివారిమధ్య అవమానాలకుగురవడం జరుగుతుంది.

వ్యక్తిలో అహంకారం, గర్వం, మదం వంటివి లేకపోవడమే వినయం. పెద్దలపట్లగౌరవం, గురువుపట్లభక్తి, సాటివారిపై ప్రేమాభిమానాలు కలిగిఉండటాన్ని వినయమంటాం. వినయవంతుడి జీవితం ఇతరులకు ఆదర్శప్రాయమవుతుంది.

తమకున్న భోగభాగ్యాలు, విద్య, సౌందర్యం, బంధుజనాల్ని చూసుకుని గర్వపడకుండాఉండటమే వినయవంతులలక్షణం. వినయంకలవాడే నిజమైనవిద్యావంతుడు, జ్ఞానవంతుడు. నిరాడంబరంగా జీవించడం, నిరాడంబరంగా మాట్లాడటం వినయవంతుడైనసజ్జనుడి లక్షణం. అందుకే వేమనయోగి

‘అల్పుడెపుడు బల్కు నాడంబరముగాను
సజ్జనుండు బలుకు చల్లగాను
కంచు మ్రోగినట్టు కనకమ్ము మ్రోగునా
విశ్వదాభిరామ వినురవేమ’

అన్నాడు. మనుషుల్లో వినయాన్ని, అహంకారాన్ని కలిగించే విషయాలు ఒకటే కావడం విచిత్రం. ఏ అంశాలయితే బుద్ధిమంతుడికి వినయాన్ని కలిగిస్తాయో అవే అంశాలు బుద్ధిహీనుడికి అహంకారాన్ని కలిగిస్తాయి.

ధనమును విద్యయు వంశంబును
దుర్మతులకు మదంబొనరించును
సజ్జనులైనవారి కడకువయును
వినయమునివియెతెచ్చు నుర్వీనాథా

అంటాడు విదురుడు. రావాణుసురుడు, నరాకాసురుడు, మహిషాసురుడు, దుర్యోధనుడు వంటి వాళ్ళు వినయం లోపించి అహంకారంవల్ల నాశనమైనవాళ్ళే. వినయగుణానికి ప్రతీక భారతంలోని ధర్మరాజు. మహాభారతయుద్ధప్రారంభంలో ఇరుపక్షాల సేనలు సన్నద్ధులైనప్పుడు ధర్మరాజు శత్రుసేనలమధ్యనుండివెళ్ళి భీష్మ, ద్రోణ, కృప, శల్యుల పాదాలకు నమస్కరించివారి ఆశీర్వాదాన్ని అర్థిస్తాడు. ధర్మరాజు యొక్క వినయ పూర్వక ప్రవర్తనతో వారంతా ప్రసన్నులై ఆశీర్వదిస్తారు. వారి ఆశీర్వాదబలంతో యుద్ధంలో అఖండవిజయం సాధిస్తాడు.

‘ధర్మోవివర్ధతి యుధిష్టిర కీర్తనేన’ అందుకే వినయవంతుడైన ధర్మరాజుపేరు కీర్తిస్తేనే ధర్మం అభివృద్ధి చెందుతుందనేది పెద్దలవాక్యం.

పాండవమధ్యముడు, మహాపరాక్రమశాలి, అస్త్రశస్త్రవిద్యానిపుణుడైన అర్జునుడు కురుక్షేత్ర సంగ్రామ సమయంలో కర్తవ్యతామూఢుడై పరిపరివిధాలవాపోయి శ్రీకృష్ణునిపాదాలపైపడి

‘శిష్యస్తేహం శాధిమాం త్వాం ప్రపన్నం।

నేను నీకుశిష్యుణ్ణి, నిన్నేశరణుపొందాను. కర్తవ్యాన్ని బోధించి శాసించమని వినయంగా శరణాగతుడై శ్రీకృష్ణపరమాత్మను వేడుకుంటాడు. అట్లా వినయంగా ఉన్నాడు కాబట్టే యుద్ధవిజయంతోబాటు ఆత్మజ్ఞానాన్ని పొంది శ్రీకృష్ణపరమాత్మ యొక్క విశ్వరూపసందర్శనం చేసుకోగలిగాడు.

వినయవంతుడైన మరోమహానుభావుడు ఆంజనేయస్వామి. శతయోజనవిస్తీర్ణమైన మహాసముద్రాన్ని సునాయా సంగాదాటిన పరాక్రమవంతుడైనప్పటికీ సీతమ్మతో మాట్లాడేటప్పుడు

మద్విష్టాశ్చ తుల్యాశ్చ సన్తితత్రవనౌకసః।
మత్తఃప్రత్యవీరః కశ్చిన్నాస్తిసుగ్రీవ సన్నిధౌ॥

అమ్మా-రావణాదిరాక్షసులనుచంపడానికి సుగ్రీవుడు కోట్లాదివానరసైన్యంతోవస్తున్నాడు. వారంతా బలపరాక్రమాలు కలిగిన వీరాధివీరులు. సుగ్రీవసైన్యంలో నాకంటే తక్కువవాళ్ళెవరూలేరు. అందరిలో నేనే అల్పుణ్ణి-వినయంగా విన్నవిస్తాడు ఆంజనేయస్వామి.

ప్రతివ్యక్తీ సుఖంగా ఆనందంగా జీవించాలనే కోరుకుంటాడు. అందుకోసం ఆయుర్దాయము, విద్య, కీర్తి, బలాన్నిఆశిస్తాడు. ఆనందమయ జీవితంలో ప్రధానమైన ఈ నాలుగు వినయం ఉన్నవాడికే లభిస్తాయంటుంది శాస్త్రం.

అభివాదనశీలస్య నిత్యంవృద్ధోపసేవినాః।
చత్వారితస్యవర్ధంతే ఆయుర్విద్యాయశోబలమ్॥

వినయ విధేయతలతో ఎవరైతే తల్లిదండ్రులను, గురువులను, పెద్దలను సేవిస్తారోవారికే అవిలభిస్తాయి. పెద్దల ఆశీర్వాదబలం సర్వసౌఖ్యాలను సమకూరుస్తుంది.

వినయవంతుడైనవాడు సాటివారిలో గౌరవించబడతాడు. జగద్గురు ఆదిశంకరాచార్యులవారు ప్రశ్నోత్తరరత్న మాలికలో కఃపూజ్యో విద్వద్భి? విద్యాంసుల చేతకూడా పూజింపదగినవాడెవ్వడన్న ప్రశ్నకు 'సర్వదావినీతోయః' సదా సహజమైనవినయగుణం కలవాడని సమాధానం చెప్పారు. 'విద్యావినయేన శోభతే' మనకున్నటువంటి విద్యలుకూడా వినయంవల్లే శోభిస్తాయి.

నేను గొప్పవాణ్ణి-నేను ధన వంతుణ్ణి-నేను విద్యావంతుణ్ణి-నాతో సమానమైనవాడెవరు? - వినయంలేక ఈప్రకారం బింకాలుపలికేవాళ్ళు అసురభావయుక్తులు.అలాంటి వాళ్ళు తమ రజోగుణ, తమోగుణ ప్రభావంతో నశిస్తారు.

ఈ అనంతకోటి బ్రహ్మాండంలో ఈ భూగోళమెంతటిది? భూగోళంలో మనమెంత? మన సంపదెంత? మన విద్య ఎంతని ఒకసారి ఆలోచిస్తే అహంకారం తొలగి వినయవంతులవుతాం.

* * *

మానవ సంబంధాలు - వ్యక్తిత్వ వికాసం
వివేకం

ప్రస్తుతకాలంలో ప్రపంచం ఓ కుగ్రామంగా మారింది. కాని మనుష్యులమధ్య అంతరాలు పెరిగాయి. ప్రేమ, స్నేహం, అప్యాయత, ఆత్మీయత, అనురాగాలు తరుగుతున్నాయి. ఇది ఈనాటి ప్రపంచ మానవాళి ఎదుర్కొంటున్న అంతర్జాతీయ సమస్య. అందుకే మానవ విలువలు మళ్లీ వికసించాలనీ, మమతానురాగాలు వెల్లువై ప్రవహించాలని, అంతర్జాతీయ స్థాయిలో మానవ సంబంధాలపై చర్చలు, సదస్సులు, సమావేశాలు అన్ని దేశాలలో జరుగుతున్నాయి. నాణ్యమైన విద్యకావాలాంటూ ప్రపంచ దేశాలు అనేక పథకాలను రూపొందిస్తున్నాయి.

మనం కోరుకుంటున్న మానవసంబంధాలకు మూలం వ్యక్తిత్వ వికాసం. ఎవరికి వారు వికాసం చెందే ప్రయత్నంలో ప్రపంచ మానవ సంబంధాలు మెరుగవుతాయి. వ్యక్తిత్వ వికాసానికి మూలమైన జీవన సూత్రాలలో వివేకం ముఖ్యమైనది.

వివేకం-జ్ఞానం-బుద్ధి ఇవన్నీ ఒకే కోవకు చెందినవి. వివేకం కలవాడే నిత్య జీవితంలో ఏది చేయతగినది ఏది చేయకూడదనే విషయ పరిజ్ఞానంతో ఉంటాడు. అలాంటి వాళ్ళనే బుద్ధిమంతులు, జ్ఞానులు అంటాం.

అనంత జీవకోటిలో మానవుణ్ణి ఇతర ప్రాణుల నుంచి వేరు చేసేది అతనికున్నటువంటి ఉచితానుచిత వివేచనా శక్తి. అదే మనుషుల కుండే సదసద్వివేకం. మనిషి యొక్క మతిని, గతిని నడిపించి మానవుడు మాధవుడయ్యేందుకు తోడ్పడుతుంది వివేకం.

సాధారణంగా ప్రతి విషయంలో గుణదోషాలుంటాయి. సహృదయుడైన వాడు ఇతరుల్లోని మంచి గుణాలను అభినందించి, దోషాలను బయటకు చాటకుండా ఉంటాడు. అదే వివేకవంతుని లక్షణం.

గుణదోషే బుధోగృహ్ణాన్ ఇందుక్ష్వాడానివేశ్వరః।
శిరసాశ్లాఖతేపూర్వం పరంకంఠే నియచ్ఛతి॥

సముద్ర మథనసమయంలో పరమ శివుడు చంద్రుణ్ణి నెత్తిమీదకెక్కించుకుని అభినందించాడు. హాలాహల విషాన్ని మింగి గొంతుకలో ఉంచుకున్నాడు. ఆ విధంగా ప్రతివ్యక్తి గుణాలకు తలఊపి అభినందించి, దోషాలను చాటకుండా ఉండాలి. అట్లా చేసిన వాడే సహృదయుడైన వివేకి.

మానవుల్లో వివేకం లోపించడమే కామక్రోధాది అరిషడ్వర్గాలకు మూలం. నేటి సమాజంలో మనం చూస్తున్న దుర్మార్గాలన్నింటికి అవివేకమే కారణం. వివేకవంతుడు విషయ జ్ఞానంతో అరిషడ్వర్గాలను జయించి ఆనంద స్వరూపుడవుతాడు. తన వ్యక్తిగత జీవితాన్ని కుటుంబ జీవితాన్ని సుఖమయం చేసుకుని మంచి పౌరుడిగా, మంచి మనిషిగా నిలుస్తాడు.

వివేకం కోల్పోయిన వ్యక్తి రాక్షసుడిలా ప్రవర్తిస్తాడు. ఏం మాట్లాడుతున్నాడో, ఎవరితో మాట్లాడుతున్నాడో, ఏ పనిచేస్తున్నాడో అతనికే తెలియదు. విపరీతమైన కామక్రోధాలకు లోబడి నాశనాన్ని కొని తెచ్చుకుంటాడు. మన పురాణాలు, ఇతిహాసాలు, కావ్యాలు, శతకాలు వివేకం గురించి అనేక రకాలుగా బోధించాయి. వాటిని అవగతం చేసుకుని ఆచరించినవాడే వివేకవంతుడు.

పరీక్షిత్తనే మహారాజు ఒకసారి వేటకోసం అరణ్యానికి వెళతాడు. ఒక మృగాన్ని వెంటాడి అలసిపోయి సమీపంలో తపస్సు చేసుకుంటున్న శమీక మహర్షిని చూసి తాను వెంటాడిన మృగమెటుపోయిందని అడుగుతాడు. ఆ మహర్షి సమాధానం చెప్పకపోవడంతో వివేకాన్ని కోల్పోయిన పరీక్షిత్తు తన ప్రశ్నకు సమాధానం చెప్పలేదని ఋషిమెడలో చనిపోయిన పాము కళేబరాన్ని వేస్తాడు. కొంత సేపటికి అక్కడకు చేరుకున్న ఋషి కుమారుడు శృంగి తన తండ్రి మెడలో పామును వేసినవాడు ఏడురోజుల్లో మహాసర్పంచే కరవబడి మరణిస్తాడని శపిస్తాడు. వివేకంకోల్పోయి చేసిన పనికి ప్రాణాన్నే కోల్పోవలసిన పరిస్థితి ఏర్పడింది పరీక్షిన్మహారాజుకు.

ఎంతటి బలపరాక్రమాలున్నా, ఎంత విద్యావంతుడైనా వివేకంతో సరయిన నిర్ణయాలు తీసుకున్నప్పుడు విజయం వరిస్తుంది. కురుక్షేత్ర సంగ్రామ ప్రారంభానికిముందు సహాయమర్థించడానికి దుర్యోధనుడు, అర్జునుడు, శ్రీకృష్ణపర

మాత్మ దగ్గరకు వెళతారు. పరమాత్మ తాను యుద్ధం చేయను, శస్త్రం పట్టనని చెప్పి మొదటగా అర్జునుడిని చూడటం వల్ల నా సైన్యం కావాలా? నేను కావాలా కోరుకోమని అర్జునుడిని అడుగుతాడు. వివేకవంతుడైన అర్జునుడు శ్రీకృష్ణపరమాత్మను కోరుకుని మహాభారత సంగ్రామంలో అఖండ విజయాన్ని సాధిస్తాడు. వివేకహీనుడైన దుర్యోధనుడు సకల సైన్యాన్ని పొందినప్పటికీ అపజయం పాలయ్యాడు.

ధృతరాష్ట్రునికి హిత వాక్యాలు చెబుతూ విదురుడు వివేక మనబడే బుద్ధిప్రాధాన్యతను వివరిస్తాడు. 'ఏకయా ద్వే వినిశ్చిత్య'- ఎవరైతే వివేకంతో కర్తవ్యాకర్తవ్యాలను నిశ్చయించుకుని పరస్త్రీల పట్ల ఆసక్తిని,జూదము, వేట, మద్యము, కఠోరవచనాలు, కఠోరదండన, అన్యాయపూర్వక ధనార్జనలను వదిలి పెడతారో వాళ్ళు సుఖ వంతులంటాడు. వివేకం కల్గిన వ్యక్తి ఏ విధంగా ప్రవర్తించాలో విశదీకరించాడు సుమతీశతక కర్త. ఆత్మానాత్మ వివేకం కలవాడే నీతిమంతుడని నిర్ధారించాడు.

వినదగు నెవ్వరు చెప్పిన
వినినంతనె వేగపడక వివరింపదగున్
కనికల్ల నిజము తెలిసిన
మనుజుడేపో నీతిపరుడు మహిలో సుమతీ॥

ఎవరు ఏది చెప్పినా విని తొందరపడక ఆ మాటల్లో నిజానిజాలు తెలుసుకుని ప్రవర్తించేవాడే నీతి పరుడు. అలా ప్రవర్తించిన వారి జీవితాలే ఆనందమయంగా ఉండి ఇతరులకు ఆదర్శప్రాయులవుతారు. వాళ్ళు సుఖపడతారు. వారి కుటుంబాలను సుఖపెట్టి సమాజాభివృద్ధికి దోహదం చేసిన వాళ్ళవుతారు.

జగద్గురుశంకరాచార్యులవారు ప్రశ్నోత్తర రత్నమాలికలో
కఃపండితో? 'కో జాగర్తి? పండితుడనగా ఎవరు? ఎవరు జాగరూకత కలవాడన్న ప్రశ్నలకు సమాధానంగా 'వివేకీ-' వివేకం కలిగినవాడంటూ సమాధానం చెబుతారు.

వివేకమే జీవితంలో విజయానికి సోపానంగా గుర్తిస్తే ఆ మానవుడు ధన్యుడవుతాడు. మనమంతా వివేకంతో ముందుకు సాగుదాం.

# అన్నమయ్య సంకీర్తనల్లో ధర్మతత్త్వం

డా  కట్టుమంటి మహాలక్ష్మి, తిరుపతి.

అన్నమయ్య సంకీర్తనల్లో ధర్మా మృత ఛాయలు సమృద్ధిగా వున్నాయి. ఇది ధర్మం ఇది నీతి అని విభజించరాని విధంగా నీతి ధర్మాలు రెండు పెనవేసు కొని సంకీర్తనల్లో కనిపిస్తున్నాయి.

ధర్మాన్ని ప్రతిష్ఠించడానికి భగ వంతుడు భిన్నకాలాల్లో భిన్న ప్రాంతాల్లో అనేక అవతారాలతో ఉద్భ వించాడు. ఆ అవతార ధర్మ తత్త్వాన్ని కొంత దర్శిద్దాం.

దశ విధావతార ధర్మ రక్షకమూర్తి
(సం.పు 2 సంకీర్తన 40)

దశ మస్త కాసుర దశన

''దశ దిశా పరిపూర్ణ పనీయు స్వరూపు'' నిగా లోకతత్వాతీతునిగా అన్నమయ్య స్వామిని ప్రశంసించాడు. భగవంతుడెత్తిన అవతారాలేవో వివరించాడు.

మహావిష్ణువు ఉదరం నుంచి పద్మం పుట్టింది. అందులోంచి బ్రహ్మ పుట్టి సృష్టికి మూలమైనాడు. వేదకర్త ఐన బ్రహ్మ సోమకుడనే రాక్షసుడు వేదాలను దొంగి లించి సముద్ర గర్భంలో దాస్తే విష్ణు మూర్తిని వేడాడు. ఆ సంఘటను అన్నమయ్య సుస్పష్టం చేశాడు.

తేవల నంటే బ్రహ్మదేవునికి వేదములు

సోమ సముద్ర మంయిన చొచ్చితేవానీవు

మత్స్యావతారాన్ని దాల్చి వేదా లను సంప్రాప్తింప జేసిన మహానుభావు డితడేనని అన్నమయ్య శ్రీ వేంకటే శ్వరుని శ్రీమ న్నారాయణ స్వరూపంగా భావించాడు.

వేద రక్షణచేసి అజ్ఞానమనే అంధ కారాన్నుంచి జగత్తును రక్షించిన ప్రభు



వితడు అని మత్స్యావతారాన్ని కొని యాడాడు.

''ఆదికిని నాద్యైన దేవున కచ్చుతున కంభోజ నాభున

కాది కూర్మం బైన జగదాధార మూర్తికిని...''

దేవదానవులు అమృతాన్ని పొందాలని మేరు పర్వతాన్ని కవ్వంగా, వాసుకుని త్రాడుగా జేసుకొని పాల సముద్రాన్ని చిలకడానికి పుపక్ర మించినప్పుడు మేరు పర్వతం సము ద్రంలోకి కృంగిపోసాగింది. దేవతలు విష్ణుమూర్తిని ప్రార్థించగా స్వామి కూర్మావ తారాన్ని ధరించి తన భుజ స్కంధాలపై పర్వతాన్ని సము ద్రంలోకి కృంగకుండా కాపాడినాడు.

''చలమున హిరణ్య్య జక్కాడి యిటుభూ

వలయమును నిలిపిన వరాహమా''

హిరణ్యాక్షుడనే రాక్షసుడు భూమిని చుట్టగా చుట్టి సముద్రంలో దాచగా విష్ణువు వరాహ రూపం దాల్చి తలవంచి భూమిని మోసి పైకి తెచ్చినాడని, తలవంచినంత మాత్రాన అతడు సేవకుడు గాడని అన్నమయ్య వక్కాణించాడు.

''కలికి యను భూకాంత
గాంగిలించిన చేయ''.

వరాహరూపుడై భూదేవిని చేపట్టాడని అన్నమయ్య కీర్తించారు.

జయ విజయులనే వైకుంఠాన్ని కాపలాకాసేవారు సనకసనందనాదుల చేత శపించబడి, మూడు దుష్ట జన్మలెత్తి స్వామిని చేరుకొనేలా స్వామి నుండి వరం పొందారు. హిరణ్యాక్షుడు, హిరణ్య కశిపుడు వారి జన్మలే.

హిరణ్యకశిపుడు బ్రహ్మనుప్రార్థించి, నరులచేతగానీ, దేవతల చేత గానీ, మృగాలచేతగానీ, పగలు, రాత్రులందుగానీ, భూమ్యాకాశ, జలాలందు గానీ, ప్రాణమున్న, లేదా ప్రాణంలేని జంతువుల చేత మృత్యువు రాకుండా వరం పొందాడు.

అతని కుమారుడే ప్రహ్లాదుడు. తల్లి గర్భంలో ఉండగానే నారదోపదేశం పొంది హరిభక్తుడయ్యాడు.

''మొదలు కొలుపు కూటమున నుండి కశిపుడు
చదివించె బ్రహల్లాదుని శాస్త్రములు
అదన నాతడు నారాయణుడే దైవమనె

హిరణ్య కశిపుడు విష్ణువిరోధి గాబట్టి పుత్రునితో అతనికి విరోధం ఏర్పడింది. నిర్దాక్షిణ్యంగా అతడ్ని చంపడానికి ఆ రాక్షసుడు ప్రయత్నించాడు. విషనాగులచేత కరిపించాడు, ఏనుగుల చేత తొక్కించాడు కొండల మీది నుంచి క్రిందికి తోయించాడు. అతడ్ని రక్షించడానికి హరి నృసింహావతారం ఎత్తవలసి వచ్చింది.

ప్రహ్లాదుని దైత్యరాజు నీ హరి ఎక్కడ వున్నాడో చూపమన్నారు.

''అంతట ప్రహల్లాదుడు అన్నిటా నున్నాడనియె
పంతమున దానవుడు బాలుని జూచి
యెంతయు గడగ తోడ ఇందులో జూపుమని
చెంతనున్న కంబము చేతగాని వేసె
అట మీదట బ్రహ్మాండం బదురుచు
కుటిల భయంకర ఘోషముతో
చిట చిట చిటమని పెట పెట పెటమని
పట పట మనుచును బగిలె కంభము''

హిరణ్యకశిపుడు ప్రహ్లాదుని మాటలకు ఉగ్రరూపుడై తన చేతకున్న గదతో స్తంభాన్ని మోది ఇందులో నీ హరిని చూపించ మన్నాడు.

కులగిరులు అదిరేలాగా, జగాలు కంపించగా

''ఘన నారసింహుడు కంబంలోంచి వెడలినారు''

కశపునకు గుండెలు అదిరినాయి.

తొడికి పట్టి విష్ణుడు తొడమీదనిడుకొని
కడపు చించెను వాని గర్వమణగ
''వాడిగోళ్ల చేత వడి హిరణ్యుని జంపి...
అంచెల నీరీతి ప్రహర్లాదుని పగనీగె

భక్తరక్షణకై కంకణం కట్టుకున్న ఆ స్వామి ఉగ్రరూపాన్ని చాలించి అరణ్యంలో లక్ష్మీదేవి ఒడిలో సేద దీరాడు.

అదితి కశ్యపులకు వామనుడుగా మహావిష్ణువు జన్మించాడు.

''తనివోక బలిచేత దాన మడిగిన చేయి''

బలిచక్రవర్తి దానపరుడు దైత్య అంశజుడైనా దయాశీలుడు బలిచక్రవర్తి ముల్లోకాల్ని ఆక్రమించినందున ఇంద్రుడు తన స్థానాన్ని కోల్పోయాడు. ఎవరిస్థానాల్లో వారిని నిల్పడం భగవంతుని ధర్మం. బలినుండి మూడడుగుల దానాన్ని గ్రహించి

''అరుదుగ బలిమద మడపగ నాకస మంటిన రూపము
సరుగన భూమింతయు నొక చరణం బునగొలిచి
పరగిన పాదాంగుటమున బ్రహ్మాండ మునగిలించిన
పరమాత్ము డీతడే పోపతి వెంకట విభుడు''

పరశురామావతారం వీరత్వంతో అహంకారాన్ని ఛేదించడమనే ధర్మాన్ని స్ఫురింపజేస్తుంది.

''బలు వీరులలో వెదికి చూచితే పరశురాముడొక్కడైనాడు''

సవతి తమ్ముడు గోవు జంప బట్టుకపోయి
సవతి తమ్ముని యింట సడిబెట్టగా

అవల యివల సేసిన నతడు వో యితడు.

అంతేగాదు తండ్రి మాటను జవదాటక తండ్రి జమదగ్ని రేణుకా దేవిని హతమార్చమన్నప్పుడు తల్లిని వధించి, తండ్రి మెప్పుపొంది శాపగ్రస్తులైన సోదరులను రక్షించి, తల్లిని బ్రతికించుకొన్నవాడు.

హైహేయుడనేవాడు తండ్రిని చంపితే తల్లి 27 సార్లు గుండెలు బాదుకొని ఏడ్చింది. ''జగతాలు తపసి వేషములును'' ధరించి. పరశురాముడు పరు

శువు ధరించి ఇరవై ఏడుసార్లు భూ ప్రదక్షిణంచేసి క్షత్రియసంహారం చేశాడు.

''ద్రవ్య మిది గొమ్మనుచునిచ్చి'' జనక మహారాజు సభలో శ్రీరాముని అవతార పురుషునిగా గుర్తించి శ్రీరామునికి తన తేజస్సును అర్పించాడు.

శ్రీరామ కథ వింటె రాముని ధర్మనిష్ఠ, మూర్తీభవించిన ఆయన వ్యక్తిత్వం మానవుడిలో ధర్మం పట్ల మొగ్గు కలుగుతాయి.

ఇతడే పరబ్రహ్మ మిదియె రామకథ
శతకోటి విస్తరము సర్వపుణ్యఫలము

రాముని లోకాభిరాముడిగా భవ బంధ దూరుడుగా ధర్మవిచారుడుగా అన్నమయ్య కీర్తించాడు.

ఋష్య శృంగుని సహకారంతో దశరథ మహారాజు పుత్రకామేష్టి యాగం చేసినాడు. అగ్నిహోత్రుడిచ్చిన పాయసాన్ని కౌసల్యకు, కైకకు ఇచ్చాడు. వారిద్దరు సుమిత్రకు చెరి సగం పంచినందున రామ,లక్ష్మణ, భరత, శత్రుఘ్నులు జన్మించారు. విశ్వామిత్రుడు యాగరక్షణ నెపంపై రామలక్ష్మణులకు అరణ్యానికి తీసుకు వెళ్ళాడు. శ్రీ రాముడు ''సహజ విశ్వామిత్ర సవన రక్షకుడయ్యాడు.

హానిచేసేవారు స్త్రీ యైనా వారిని సంహరించడంవల్ల ధర్మహాని లేదని గురువు నుండి గ్రహించి ''గహన వాసినీ తాటకా మర్ధను'' డయ్యాడు రాముడు.

మారీచ సుబాహు మర్ధనుడయ్యాడు.

అహల్యను మహాద్భుతంగా బ్రహ్మ సృష్టించి భూప్రదక్షిణం మొదట చేసిన వానికిస్తానన్నాడు. గౌతముడు సగం ఈనిన ఆవును చుట్టి అది భూప్రదక్షిణంతో సమానమని బ్రహ్మను మెప్పించి అహల్యను భార్యగా పొందాడు. అహల్యపై మోహం గొన్న ఇంద్రుడు అర్ధరాత్రి వచ్చి కోడై కూసి గౌతముడు ఇంటలేని సమయంలో అహల్యను కూడినాడు. అహల్య గౌతమునిచే శాపగ్రస్తురాలైంది. రామపాదధూళి సోకి రాతి రూపం పోయి నాతి రూపం పొందిం దంటాడు అన్నమయ్య.

రామ పట్టాభిషేక వార్త విన్నకైక శ్రీరాముడు పద్నాలుగు సంవత్సరాలు వన వాసం చేయాలని భరతుడు పట్టాభిషిక్తుడు కావాలని కోరింది.

''మారు దల్లి సేతి మాటలు బడలేక
పూరు విడిశి యడవుల కేగి''

అరణ్య వాసానికి తగిన

''గాటపు జడల బిం - కపు భూతము''.....

జటాజూట ధారి అయ్యాడు రాముడు. సీతా, లక్ష్మణ సమేతంగా వనవాసానికి వెళ్ళేటప్పుడు శృంగ భేరి పుర సమీపంలో గంగానదిని దాటించడానికి గుహుడు సహకరించాడు.

''పదునాలు గేండ్లును బాసి నీకెదురు చూచే
మదన గుహునికి బ్రత్యక్షమైతివి'' -

అతనికి రాముడు ప్రత్యక్షమైనాడంట. తిరిగి రాముడు ఎప్పుడు వస్తాడా అని పద్నాలుగేళ్ళు గుహుడు కాచుకొని వున్నాడని అన్నమయ్య వివరించాడు.

అరణ్యవాసం చేసేటప్పుడు చుప్ప నాతి శూర్పణక సీతపట్ల ఈర్ష్యా జనితు రాలైంది. ఆమెకు బుద్ధి గరపే ఉద్దేశంతో రాముడు లక్ష్మణుని చేత ముక్కు చెవులు కోయించాడు.

''చెలిగి చుప్పనాతి గర్వమణచి దైత్యసేనల జంపిన రాఘవా''
''ఖరదూషణాదుల కది ఖండలుగ నేసే''

ఖరదూషణాదులు రామునిపై పగ బూనితే వారిని చచ్చేట్లు కొట్టినట్టు అన్నమయ్య పాడినాడు.

రావణుడు సీత నెత్తుకుపోవాలని మాయా మృగాన్ని కల్పించాడు.

మాయను రాముడు ఛేదించిన విషయం అన్నమయ్య పేర్కొన్నారు సీతను రావణాసురుడు అపహరించినప్పుడు ఆమెను వెతుక్కొంటూ వెళుతుండగా రావణుని ఎదిరించి రెక్కలు విరిగి మృత్యువాత బడిన జటాయువుకు మోక్షమిచ్చెన విషయాన్ని

''జగతి వసిష్ఠుని శిష్యుడట
జటాయువుకు మోక్షమిచ్చెనట''

అని చెప్పి కబందుడనే రాక్షసుడి బాహువులు ఖండించి శాప విముక్తి కలిగించినట్లు చెపుతారు.

శబరి ఒక బోయ వనిత యోగ నిష్ఠ చేత సమాధి స్థితికి పోవాలని వున్న తరుణంలో ''గక్కన శబరి పూజ గైకొన్న వాడై ఆమెను సంతృప్తి పరచినాడు.

''కినిసి వాలి జంపి కిష్కింద సుగ్రీవు కిచ్చె''.

వాలి సుగ్రీవులు అన్నదమ్ము లైనా ఒకరిపట్ల ఒకరు శత్రుభావం గల వారు. వాలి సుగ్రీవుని తరవుగొట్టి భార్యను అపహరించి సుగ్రీవునికి అన్యాయం చేశాడని తెలుసుకొని వాలిని చంపి కిష్కింద సుగ్రీవుని కిచ్చినాడట.

హనుమంతుని సహకారంతో ''లాలిత వానర బల లంకాపహా''రి అయ్యాడు.

విభీషణుడు అధర్మపరుడైన అన్నను వదిలి రాముని చెంత చేరాడు. శరణాగతి పరుడై విభీషణునికి అభయమిచ్చి రావణ వధ అనంతరం విభీషణునికి పట్టం గట్టాడు రాముడు.

విభీషణుడు శరణు వేడగా రాముడు అభయు మిచ్చి రక్షించి నందున విభీషణుడు రావణుని హృదయ మధ్యంలో అమృత కలశం వుందని దాన్ని భేదించమని రామునికి సలహా ఇచ్చాడు.

రావణ సంహారం తరువాత విభీషణునికి పట్టం గట్టి తమ్మునికిచ్చిన మాట ప్రకారం రాముడు పద్నాలుగు సంవత్సరాల అనంతరం అయోధ్యా నగరానికి విచ్చేశాడు.

''సార ధర్మ కులోద్ధారం'' అంటూ సర్వధర్మ నిష్ఠా గరిష్టుడైన రాముడు ధర్మబద్ధమైన జీవితాన్ని గడిపిన విధానాన్ని అన్నమయ్య కొని యాడాడు.

దశావతారాల్లో కృష్ణావతారం ధర్మబోధ కు ప్రదానమైంది. ''జగము లెల్లా నీడేరె జయవెట్టి రిందరును అనే సంకీర్తనలో కృష్ణ జన్మప్రాధాన్యం పేర్కొన బడింది.

''శ్రావణ బహుళాష్టమి సవరేతిరి కాడ''

కృష్ణుడు దేవకీ వసుదేవులకు చెరసాలలో జన్మించాడు. 'శిష్ట రక్షణ దుష్ట నిగ్రహం చేయడానికి కృష్ణుడు పుట్టాడు.

చంద్రోదయం వేళ పుట్టిన కృష్ణుడు పాపాలతో నిండిన భూలోకాన్ని పుణ్యమనే చల్లదనంతో కాపాడ్డానికి కృష్ణావతారం ఎత్తాడు.

కంసుడు తన చావు తన మేనల్లుడి చేతిలో వుందని గ్రహించి అనేకమంది రాక్షసుల్ని కృష్ణుని తుదముట్టించమని పంపినాడు.

పూతన విషపూరితమైన చన్ను బాలునికి దాపించి చంపాలని వచ్చింది. ''పిచ్చలపూతకి చన్ను పీరిచినాడు''.

''గాలి కూటి వానిమెట్టె గాలి రాకాసుని గొట్టె''

బలవంతుడైన తృణావర్తుడనే రాక్షసుడు సుడిగాలివలె వచ్చి బాల కృష్ణుని పై కెత్త బాలకృష్ణుడు అతని మద మణిచాడు.

''అడు వడా నేలతో నలవి శకటా సురుని''

చక్రం రూపంలోవచ్చిన శకటా సురుని నేల గరిపించాడు.

రేపల్లెలో గోపికలు అల్లరి చిల్లరి పనులు చేస్తున్నాడని కృష్ణునిపై యశోదకు చెప్పారు. ఆమె రోలుకు కట్టేసింది.

''ఘన యోగీంద్రుల మతి గట్టు వడ నట్టివాడు

పనిలేక రోల గట్టువడి నాడట్టె''

రోలును రెండు మఱ్ఱి వృక్షాల మధ్యకి కృష్ణుడు లాగినంతనే నల కూబర, మణిగ్రీవులనే గంధర్వులు శాపవిమోచనం పొంది తమలోకానికి వెళ్ళారు.

కాళింది మడుగులో కాళియు డనే సర్పరాజు సరస్సును విషతుల్యం చేసి, గోవులకు, గోపబాలురకు హాని కలిగిస్తుండగా, కాళియ మడుగులోకి దూకి కాళియునిపై నాట్యమాడి నాగపత్నులు శరణు వేడగా దాన్ని తరిమేశాడు.

''ఎన్నికగా వ్రేంకొండనెత్తినాడు'' చిటికెన వ్రేలుపై కొండను ఎత్తి గోప బాలుర్ని రక్షించాడు కృష్ణుడు.

బాలక్రీడల్లో అల్లరి ధర్మాన్ని అన్నమయ్య దర్శింపజేశాడు.

''సొంది సొమ్ముల మీద సోయగపు చెక్కులపై

పెరుగులు మీగడలు పేరుకొనెను

అరుదుగ వీధులను అందరి వుట్లు కొట్టి

దొర తనముల తోడ దొమ్మి సేయు గాను''

అల్లరి చేతలచేత ''మాయ చేసి యిందరిలో మనుజుడై నిలిచె

గోప బాలురు మన్ను తింటున్నా డని కృష్ణుని పై యశోదకు ఫిర్యాదు చేస్తే

ఆమె నోరు చూప మన్నది.

''యీ యెడ లోకాలు చూడె నిట్టె తన కడుపులో....

శ్రీకృష్ణుని సంహరించడానికి కంసుడు చేసిన ప్రయత్నాల్లో ముష్టి యుద్ధం ఒకటి. ఏనుగులచేత చం పించాలనుకొన్నది మరొక ప్రయత్నం.

కృష్ణుడు మధురకు రాగానే కుబ్జ అనే పుష్పలావిక ఇచ్చిన పూలు గంథం గ్రహించి ఆమె వికార రూపాన్ని పోగొట్టి సుందర రూపం ఇచ్చాడు.

''ఇరువుగ గుబ్జ తొల్లిచ్చిన
దేమకు గంథము''

''పిడికిట చాణూరు నేనుగ గొట్టితి
పిన్నలు సేసేటి పనులివియా''

''పాడరో ధర్మము నిల్పె భార మణచె
నోడించె కౌరవ దానవుల కంసాదులజంపె''

కంసుని సంహారంతో భూభారం అణిగి పోయిందని వర్ణించాడు అన్నమయ్య. భూభారం అణగించే ధర్మాన్ని శ్రీకృష్ణుడు పాటించాడు. సత్పురుషులు భూమికి భారంకారు. దుష్టివర్తనవల్లే భూమికి భారం.

వివాహ విషయంగా తనను ప్రేమించిన రుక్మిణిని చేపట్టడంలో కృష్ణుడు నేర్పు ప్రదర్శించాడని అన్నమయ్య వివరించాడు.

ఆర్షవిధి, అసురవిధి, బ్రహ్మ విధి, పైశాచక విధి, దైవ విధి, గాంధర్వ విధి, రాక్షస విధి, ప్రాజాపత్యవిధి అనే ఎనిమిది రకాల వివాహాల్లో ప్రత్యర్థు లయిన వారిని జయించి కన్యను కొని పోవడమనే పద్ధతిని శ్రీకృష్ణుడు పాటించాడు.

నరకాసురుడు వరాహ రూప ధారియైన విష్ణుమూర్తికి భూదేవికి పుట్టిన కుమారుడు. భూదేవి కృష్ణావ తారంలో సత్యగా జన్మించింది. అతడికి తల్లి చేత తప్ప మరి ఇతరులచేత మృత్యువు రాకుండా వరం వుంది. అధర్మ పరుడ్ని పుత్రుడని మన్నించక సత్యభామచేత నరకుడ్ని సంహరింప జేయడంలో భగవంతుడు ధర్మానికిచ్చే స్థానం సుస్పష్టమవుతున్నది.

నరకాసురుని సంహారంతో పదహారు వేల మంది స్త్రీలు అతని చెరలో వున్నవారు నిరాశ్రయు లైయ్యారు. వారందరిని ఆదరించాల్సిన ధర్మాన్ని కృష్ణుడు చేపట్టాడు.

పూర్వం రుద్రుని కోపాగ్నికి భస్మ మైన మన్మథుడు శరీరాన్ని ధరించ డానికి రుక్మిణీ గర్భంలో శ్రీకృష్ణుడు ఆశ్రయమిచ్చాడు. అతడే ప్రద్యుమ్నుడు.

ప్రద్యుమ్నుని వలన రుక్మివతికి కలిగిన వాడు అనిరుద్ధుడు. అనిరుద్ధుడు బాణాసురుని కుమార్తెను స్వీకరించే సందర్భంలో బాణాసురుడు అనిరుద్ధుని నాగపాశబద్ధుడ్ని చేశాడు. శ్రీకృష్ణుడు ఆ విషయం నారదుని వలన గ్రహించి--

''చపలపు బాణునకు మర్మ భేది యగు చక్రధరు'' డయ్యాడు.

బృహద్రథునికి ఇద్దరు భార్యలు. సంతానంకోసం ప్రార్థించి కేశకుడిచ్చిన మామిడిపండు రెండు అర్థ భాగాలుగా భార్యలకిచ్చాడు. రెండు అర్థభాగా లుగా వారికి కుమారులు గల్గినారు. వాటిని వారు భయంతో వీధిలో పార వేశారు. జర అనే రాక్షసి రాత్రి పూట సంచరిస్తూ ఆ రెండు మాంసం ఖండా లను భూజాన వేసుకున్నది. జర అనే రాక్షసి చేత సంధించబడినందున అతడు జరాసంధునిగా పేరు గాంచాడు. అతడిని కృష్ణుడు తుద ముట్టించాడు.

''సమరంలో జరాసంధుని దోలి నతేరు''

జరాసంధుడు బ్రాహ్మణులకు కోరిన వరాలిచ్చే దాత. అతనిలో యుద్ధ కాంక్ష కలిగించి, భీముడి చేత యుద్ధం చేయించి అతని జన్మ రహస్యం ఎరిగిన కృష్ణుడు సంధించ బడిన భాగాలు అతుకు కోకుండా మధ్యలో చెట్టుకొమ్మ నుంచాడు. ఆ విధంగా చేయడం వల్ల తన ద్వార పాలకుల్లో ఒకడైన జరాసంధునికి ముక్తి ఇచ్చినట్లైంది.

''బాల సఖుండు కుచేలున కిష్టసం
పద లొసగిన కృపాపరుండితడె''

కన్నతల్లి దండ్రులను చెరనుండి విముక్తుల్ని చేసి జరాసంధ, శిశుపాల వధ గావించి ''యడిరి రాకాసి మూకల నణ చెనవ్వా'' పసి ప్రాయంలో సాందీపుని వద్ద విద్యబడసి గురుదక్షిణ ఇచ్చే సందర్భంలో ''భావించి సాందీపు

నందు ప్రతిజ్ఞాపాలకత్వము గంటిమి''

గురు దక్షిణగా ప్రభాస క్షేత్రమనే సాగరంలో మునిగి పోయిన తమ కుమారుడ్ని తెచ్చి పెట్టమని గురువు కోరాడు. కృష్ణుడు సముద్రంలోకి ప్రవేశించి పంచజనుని పొట్టచీల్చి అతని దేహంనుంచి శంఖాన్ని గ్రహించాడు. రాక్షసుని ఉదరంలో గురుపుత్రుని కానక యమపురి కేగి పాంచజన్యాన్ని పూరించి గురుపుత్రుని ఇవ్వమని కోరాడు. యముడు అప్పజెప్పిన కుమారుడ్ని గురువుకి అప్పజెప్పి గురుదక్షిణ అనే ప్రతిజ్ఞాపాలనలో కృష్ణుడు సత్యసంధు డయ్యాడు.

తనతోపాటు చదువుకొని అతి పేదరికాన్ని అనుభవిస్తున్న కుచేలుడు కృష్ణ దర్శనార్థం వచ్చినప్పుడు స్నేహ ధర్మాన్ని పాటిస్తూ అతడి సకల సంపదలు కూరేట్టు అభయమిచ్చాడు.

''రమణ ద్రోపది మాన రక్షకుడితడు'' మాయా జూదంలో ధర్మరాజు ఓడినప్పుడు ద్రౌపది నిండు సభలో ఏకవస్త్రగా నిలబడి శ్రీకృష్ణుని శరణు వేడింది. దుశ్శాశనుడు దుర్యోధనుని అజ్ఞమేరకు ఆమెను అవమానింప జూడగా శ్రీకృష్ణుడామెకు అక్షయ వస్త్రాలు ప్రసాదించాడు.

పాండవ రాయబారిగా వెళ్ళి విశ్వరూపాన్ని చూపిన వేదమయుడితడు.

పాండవ రక్షణ గావించి అర్జునునికి కురుక్షేత్ర సంగ్రామంలో గీతోపదేశం చేసి హైందవ ధర్మాన్ని పునరుద్ధరించిన దేవ దేవుడితడు.

''పనులెల్లా నీదే రే బ్రదికె లోకములెల్లా
నినుపులై ధర్మాలు నెలకొనెను''

అని అన్నమయ్య కృష్ణావతారాన్ని కొనియాడాడు.

బుద్ధావతారాన్ని అన్నమయ్య తన సంకీర్తనల్లో ప్రసంశించాడు.

మించిన కాలము కడపట వెదికిన మీదట కల్కావతారము.

అవతారాల్లో కడపటి అవతారం కల్క్యవతారంగా చెప్పబడింది.

''తలకొని ధర్మము తానై నిలుపుట
కలుష విదూరుని గర్వములే
నిలిచి లోకములు నిలిపిన ఘనుడను
కలియుగమున వెంకట పతియే.''

శ్రీమహావిష్ణువు పాదపద్మాలను లక్ష్మీ దేవి సేవిస్తుండగా భృగుమహర్షి కోపంగా లక్ష్మినిలయమైన విష్ణువు వక్షఃస్థలాన్ని తన్నాడు. భృగుమహర్షి జ్ఞానేత్రాన్ని నొక్కి విష్ణుమూర్తి అతడ్ని ఆదరించాడు. లక్ష్మీదేవి కోపించి భూలోకానికి వచ్చేసింది. లక్ష్మి లేని వైకుంఠంలో ఉండలేక విష్ణువు భూలోకానికి విచ్చేసి శ్రీ వేంకటేశ్వరుడై వెలసినాడు. ఆకాశ రాజు కుమార్తెను పద్మావతీదేవిని వివాహం చేసు కున్నాడు. ఈ విషయం లక్ష్మికి తెలిసి శ్రీ వేంకటేశ్వరుని దూషించి శపించింది. శ్రీ వేంకటేశ్వరుడు కలియుగాంతం వరకు భూలోకంలో శిలగా ధర్మరక్షణ గావించ తిరుపతి పుణ్య క్షేత్రాన వెలసినాడని అన్నమయ్య విశ్వాసం.

## పరీక్ష

మానవ హృదయమే ఒక ప్రశ్నా పత్రం!
దానికి సమాధానం మనిషి జీవించే విధానం!
విలువకట్టే పరీక్షాధికారి సర్వేశ్వరుడైన ఆ శ్రీ వేంకటేశ్వరుడు.
సర్వాంతర్యామి అనుక్షణం అన్నీ గమనిస్తూనే వుంటాడు.
పారదర్శకమైన జీవితం, పరమాత్మునిపైన నమ్మకం,
మానవసేవే మాధవసేవగా పయనం వుంటే అడగకనే మోక్షం ఇస్తాడు.
జీవితమనే పరీక్షలో విజయాన్నిచ్చి పరమపదం చేరుస్తాడు.
మేలుకో మానవా! నిత్యం ప్రశ్న అయిన జీవితాన్ని నియమబద్ధంగ
భక్తి శ్రద్ధలతో మలచుకో! భగవంతుని కొలుచుకో!

**ఎస్. ప్రభాకర రెడ్డి, తిరుపతి.**



# "అమ్మా కాస్త బువ్వ పెడతావా?

ఉదయం హడావిడిగా లేవడంతో పరుగుల జీవనం ప్రారంభం. పిల్లల్ని స్కూలుకి పంపడం ఒక బ్రహ్మ ప్రళయం అయిపోతుంది. ఎవరి స్కూలు డ్రెస్ వారికివ్వడం, ఒక ప్రక్క టిఫిన్ మరోప్రక్క బాక్సులలో మధ్యాహ్నం భోజనం సిద్ధం చెయ్యడం ఈ లోపుల శ్రీవారి అరుపులు ఇలా జీవితం తెల్లవారు సమయం నుండి పరుగులతో ప్రారంభమవుతుంది. ఒక్కక్షణం ఊపిరి పీల్చుకోవడానికి వీలుపడదు. యంత్రంలా పనులు చేసేసరికి పిల్లలు స్కూలుకి, శ్రీవారు ఆఫీసుకి వెళ్లడం జరిగింది. సుమిత్రకి వయసు పాతిక, ఇంటర్ పాసై హౌస్‌వైఫ్‌గా సెటిల్ అయిపోయింది.

ఒక దానమూర్తి దానంతో శ్రీవారికి మంచి ఉద్యోగం రావడంతో సుమిత్ర జీవితంలో ఆనందపు జల్లులు ప్రారంభమయ్యాయి. నాన్న చిరుద్యోగి తన తరువాత తమ్ముడు, చెల్లెలు ఉన్నారు. నాన్న నిజాయితీ అమ్మ నీతి వాక్యాలే సుమిత్ర జీవితపు పెట్టుబడి. తమ్ముడి చదువు యింకా పూర్తవ్వలేదు. చెల్లెలికి పెళ్ళిసంబంధాలు చూస్తున్నారు. ఇంకా కుదరలేదు. నాన్న, అమ్మ అనే బంధాలు ఎంతో విలువైనవి. తమ్ముడు, చెల్లి ప్రేమ బంధాలు, నాన్న, అమ్మ శిక్షణలో అంతా మంచి మార్గంలో ఉన్నారు. అమ్మ పురాతనమైన ఆచారాలు, సంప్రదాయాలలోని జ్ఞానాన్ని అంతా పిల్లలకు చిన్నతనంలో నూరిపోసింది. ఇకపోతే నాన్నలోని అణువణువు "నిజాయితీకి" మారుపేరు. ఆ నిజాయితీ, నీతి, ధర్మం, న్యాయము ఆయనకు తన తండ్రి నుండి వచ్చాయి. అవే నిజమైన ఆస్తి అని తాతగారు చెప్పేవారట. వాటిని నమ్మి ఆచరించారు నాన్న. తను పుట్టకముందే ముత్తాత కాలం చేసారు. తను స్కూలు చదువులో ఉండగానే తాతగారు కాలం చేసారు. నానమ్మ తాతయ్యకంటే ముందుగానే కాలం చేసింది. నాన్నమ్మ జ్ఞాపకార్థం నాన్నమ్మ పేరు సావిత్రిని కొంత మార్చి మా నాన్నగారు నాకు సుమిత్రగా నామకరనం చేసారు. ఈ బంధాలన్నీ ఋణ బంధాలు, ఋనం తీర్చుకొని, ముత్తాత, తాత, నాయనమ్మలు వెళ్ళిపోయారు. ఎక్కడికి వెళ్ళిపోయారో తెలియదు. ఇకలేరు, రారు అనేది వాస్తవం. ఇక మిగిలిన బంధాలు అమ్మా, నాన్న, చెల్లి, తమ్ముడు. నాన్నగారు రిటైర్ అయ్యారు. అందుకే చెల్లి పెళ్ళికి తొందరపడుచున్నారు. తమ్ముడి చదువు ఇంకా పూర్తవ్వలేదు. అదృష్టవశాత్తు వాడు మెరిట్‌తో ఎం.బి.బి.ఎస్.లో సీటు సంపాదించుకొన్నాడు. తమ్ముడు డాక్టరు అవ్వబోతున్నాడనే ఆలోచనే ఎంతో సంతోషంగాను, ఆనందంగాను ఉంటుంది. మనిషిగా ఈ భూమిపై పుట్టినవాడు సాటి మానవులకు ఉపయోగపడాలని నాన్నగారు అంటూవుంటారు. ఆ మాటలను తమ్ముడు నిజం చేస్తున్నాడు. ప్రకృతిలోన్ని ప్రతీ చెట్టు, మొక్క మానవజాతికి ఎంతో కొంత ఉపయోగపడుచున్నాయని నాన్నగారు అంటుంటారు. ఈ మధ్యనే చెల్లికి ప్రభుత్వోద్యోగం వచ్చినందున దాని పెళ్ళి సులభంగానే జరుగునని నా ఆశ. సంపాదించే భార్య కావాలనే రోజులివి. తరానికి తరానికి మధ్య ఎంతో వ్యత్యాసం. ఆలోచనావిధానాలు సమస్తం అన్నీ డబ్బుతో ముడిపడిపోతున్నాయి. డబ్బు విలువ రోజురోజుకి పెరిగిపోతుంది. దీనివలన మానవతా విలువలు తరగిపోతున్నాయి. ముత్తాత, తాతగారి ఆశీస్సుల వలన తన పితృవంశంలో డబ్బుకి విలువలేదు. డబ్బుకి విలువ యిచ్చేవారికి ప్రేమబంధాలుండవు. వారి ప్రతీమాట, ప్రతీ ఆలోచన, ప్రతీ కదలిక "డబ్బు" చుట్టూ పెనవేసుకుని ఉంటాయని నాన్న అంటుంటారు. ఒకవేళ అట్టి వ్యక్తులు పైకి ప్రేమతత్త్వంగా మాట్లాడినా లోపల ఆంతర్యం "డబ్బు"తోనే ముడిపడి ఉంటుంది. మనిషికి డబ్బు అవసరం, అలా అని నీచంగా వ్యవహరించకూడదు. దానికి అతిగా విలువ యివ్వకూడదు. డబ్బు చెయ్యలేని పనులులో ఒక ముఖ్యమైనది గతించిన కాలాన్ని తిరిగి యివ్వలేనిది. అందుకే 'కాలం' చాలా విలువైనది అంటుంటారు నాన్నగారు. డబ్బు సంపాదన లేక అధికార సంపాదన మున్నగువాటిలలో ఆశలో పరిగెత్తి మనిషి తనకు భగవంతుడు ప్రసాదించిన అత్యంత విలువైన కాలాన్ని వృధా చేసుకొంటున్నాడు. ధనం, ఆస్తి ప్రోగుచేసుకొని ఆ మనిషి వెనక్కు తిరిగి చూచేసరికి ఎందుకూ పనికిరాని వయసుకి చేరిపోచున్నాడు. తను సంపాదించిన ధనం, అతనికి మాత్రం ఉపయోగపడదు. అనుభవించడానికి వయస్సు, జీవితం ఉండవు. అయినా మనిషి "డబ్బుని" చూచి వ్యామోహభరితుడు అగుచూనే ఉన్నాడు. నాన్నగారి జీతం ఆరోజులలో చాలా తక్కువ, అయినా దాంట్లోంచి ప్రతి సంవత్సరం పెద్ద పండుగనాడు పేదలకు అమ్మచేత వంటచేయించి భోజనాలు పెట్టించి బట్టలు యిచ్చేవారు. అలా అని నాన్న, అమ్మలు ప్రోగేసినది ఏదీ లేదు. ప్రతి సంవత్సరం విధిగా పేదలకు అన్నదానం, వస్త్రదానం చేసెడివారు. నేను, చెల్లి, తమ్ముడు, మా మామయ్యలు, వడ్డన చేసెడివారం. అవి ఎంతో ఆనందపు క్షణాలు, మా ముత్తాతగారి కాలం నుండి ఈ అన్నదానం, వస్త్రదానం పద్ధతి ఉన్నదని మా నాన్నగారు అంటున్నారు. ముత్తాతగారు గౌరవంగా జీవించి కాలం చేసారు. తాతగారు గౌరవంగా జీవించి కాలం చేసారు. వారి పుణ్యఫలాన్ని తాను పొందడం వలననే సంతోష జీవనం, మంచి జీవనం కలిగి యున్నాయని నాన్నగారు అంటుంటారు. బహుశా నాన్న, అమ్మ చేస్తున్న ఈ దానధర్మాలే నాకు ఈ సంతోషకరమైన వైవాహిక

Click here to get your free novaPDF Lite registration key

జీవనాన్ని యిచ్చాయని అనిపిస్తుంది. సంపాదించే డబ్బు దానిని ఉపయోగించేవిధానం, మనిషి చేసే ధర్మ ఆలోచన, ఆచరించే ధర్మవిధానాలే మనిషి జీవితాన్ని శాసిస్తాయని నాన్నగారి సిద్ధాంతం. ధర్మ సంపాదన మనిషిని ఉన్నతుడిని చేస్తాయట. అవి మనిషిని సుఖపెడతాయట. అధర్మపు సంపాదన మనిషి చెడు కర్మని అనుభవించేట్టు చేస్తాయని అంటారు నాన్నగారు. "అధర్మం" ఈ కలియుగంలో పెంచి, పోషింపబడుచున్నది. అధికారాన్ని ధన సంపాదనలు పొందిన కొంతమంది వారివారి శిలా విగ్రహాలను ఏర్పాటు చేసుకొంటున్నారు. అవి ఎంతకాలం? మనిషి మరణంతో అతని జీవితం ముగిసిపోతుంది. ఎక్కడో గాంధీ మహాత్ములులాంటి వారు తప్ప మరణం తరువాత జీవించడం అందునా ప్రజల హృదయాలలో జీవించడం జరుగదు. ధనం, అధికారం సంపాదించుకొన్నంత మాత్రాన గాంధీ మహాత్ములు కాలేరు. చరిత్రలోఎంతోమంది ఇలాంటి ధనమదాంధులు, అధికార ప్రియులు వారు జీవించి యుండగానే బంగారు శిలా విగ్రహాలు నెలకొల్పుకున్నారు. అవి అన్నీ ఈనాడు మట్టిలోను, కాలగర్భంలోను కలిసిపోయాయి. ఆ విగ్రహాలు లేవు. వారి జ్ఞాపకంగా వారి పేర్లుకూడా లేవు. కోట్లున్నవాడు మరికొన్ని కోట్లు సంపాదించాలనే తపన తప్ప జ్ఞానసంపాదన పట్ల ఆశలేదు. తన అధికారం నిలబెట్టుకొనుటకు – ఎంతో మంది అమాయకుల వధ. ఒక విధంగా చెప్పాలంటే నరమేధం సాగుచున్నది. ఈనాడు ఎందుకింత రక్తపుకూడో వారికే తెలియాలి. సాటి మనిషిని నిలువునా దోచేసుకోవడం, సాటి మనిషిని నిలువునా చీల్చిచంపడం, పైగా ఈ పాపాలు పోతాయనే భ్రమతో పుణ్యక్షేత్రాల సందర్శన, హోమాలు, యాగాలు, దైవదర్శనాలు, నిత్యం శివలింగం ఆరాధన, గుడిలో నిత్యం కొబ్బరికాయ కొట్టేయడం, ఇది నేటి కొంతమంది నిత్యకృత్యం. ఒక పాపం మరో పుణ్యంతో పోదు వీరికి అసలు అంతరాత్మ ఉంటేగదా!

తన పదవీ కాంక్షతో భయంకర కుట్రలు, మోసాలు, అవి అన్నీ చివరికి పాప ఫలితాలనే కలిగిస్తాయని గుర్తించక తాత్కాలిక లాభాల వేటలో మనిషి పరుగులు పందెం. ఈ పరుగుల పందెంలో నెగ్గిన వీరుడు రారాజు. సన్మానాలు, ప్రశంశలు, వీరాధివీరుడుగా ఈ నవీన చరిత్రలో లిఖించబడటం. ఇవీ నేటి దౌర్భాగ్యవ్యవస్థ తీరు ద్వాపరయుగంలో గ్రుడ్డివాడైన ధృతరాష్ట్రుడు రాజ్యాన్ని పరిపాలించాడు. అది చివరికి చరిత్ర హీనుల పాలన అయినది.

పిల్లలను విద్యావంతులు చేస్తే ఉద్యోగ అవకాశాలు లేవు. పారిశ్రామిక అభివృద్ధి లేదు. గెడ్డాలు మీసాలు వచ్చాక కూడా ఇంకా తండ్రిపై ఆధారపడటం యిష్టం లేక యువతలో కొంతమంది నక్సలైట్లుగా మారిపోయి వారి విలువైన జీవితాలను దీపపు ప్రమిదల్లా నశింప చేసుకొంటున్నారు. ఎంతో విలువైన ప్రజా జీవితాలను పోగొట్టుకుని రహస్య జీవనం చేస్తూ జీవితపు సంతోషాలు పోగొట్టుకుని జన్మనిచ్చిన తల్లిదండ్రులకు బాధని, దుఖాన్ని మిగులుస్తున్నారు. ఇదీ ఈనాటి దేశ దౌర్భాగ్యం. అధికమైన ప్రకృతి వనరులు, మానవ వనరులు ఉండి ఈ దేశం ఈ రోజు ఈ స్థితికి చేరడానికి కారకులెవ్వరు? విలువైన వర్షపు నీరంతా వృధాగా సముద్రంలోనే కలుస్తుంది.

ఇంతలో పెళ్ళి ఊరేగింపు బ్యాండు సన్నాయి మేళాలతో వీధిలో వెళుతుండడంతో సుమిత్ర ఇంటి వరండాలోకి వచ్చి నిలబడింది. పెళ్ళి కొడుకు, పెళ్ళి కూతురుని టాప్‌లేని పూలతో అలంకరించిన కారులో తీసుకెళుచున్నారు. మనిషి జీవితంలో ఇదొక గొప్ప సంఘటన. పెళ్ళి అనే ఆచారం, సంప్రదాయం హైందవజాతిలో ఒక మహోన్నతమైనది. ఆది మానవునికి అందునా నగ్నంగా అడవులలో చేతి ఆయుధంతో అనగా రాతి ఆయుధంతో విహరిస్తూ ఆకలేస్తే పండ్లు, పచ్చి మాంసం తింటూ నిద్రవేస్తే గుహలలో నిద్రిస్తూ శారీరక కోర్కెలు వస్తే కన్పించిన 'ఆడ' శరీరాన్ని ఉపయోగించుకొంటూ భయంకరమైన ఆటవిక జీవనం నుండి మగవాడు స్త్రీని మరెవరూ ముట్టరాదనే ఆలోచనలతోనాగరికత, ఋషి సంస్కృతి, సంప్రదాయాలు పెరిగిన తదుపరి, భావాన్ని భాషలతో వ్యక్తపరిచే స్థితిని చేరిన తదుపరి మానవుడు తాటి ఆకుని కోసి తను చేపట్టిన స్త్రీ మేడలో వేసి ఆ స్త్రీ తనదని చెప్పడం జరిగింది. చివరికి ఈ తాటి ఆకు తాళి బిళ్లగా ఆ తదుపరి తాళిబొట్టుగా రూపాంతరం చెందినది. దానితో ఈ మానవ జీవనంలో సంసార జీవనం ఏర్పడినది. వయసొచ్చిన యువతి, యువకులు జాతకాలు సరిచూచుకొని పెళ్ళి చేయడం హైందవ ఆచారాలలో ఒకటి. ఎంతో పవిత్రమైన బంధంగా ఈ వివాహ బంధం ముడిపడినది. మూడు ముళ్ళ బంధంతో యిద్దరి జీవితాలు ఒక ఊపిరి వరకూ కలిసి ఉంటుంటాయి. కష్ట, సుఖాలు, దుఖాలు, బాధలు, ఆనందాలు అన్నీ కలిసి పంచుకొంటారు ఈ దంపతులు. అందుకే ఈ మానవ సంఘంలో వివాహితకు ఎంతో గౌరవం, విలువ ఉన్నది. మానవ జీవన సృష్టి కొనసాగడానికి భగవంతుడు "వయస్సు, కోరిక" అనే మాయా భ్రాంతితో కూడి క్షణికానందం ఏర్పాటు చేసాడు. అదంతా ఒట్టి మాయ భ్రాంతి. ఏది ఏమయితేనేమి మనిషిని మనిషితోను, మనసుతోను కలిపే పవిత్ర బంధం వివాహం. కానీ పాశ్చాత్య దేశాలలో స్త్రీ పురుషులు యిద్దరికీ విపరీతమైన అధికమైన "వ్యక్తిత్వం". ఈ వ్యక్తిత్వమే విడాకులకు దారితీస్తుంది. అక్కడ

Click here to get your free novaPDF Lite registration key 

తద్వారా భయంకరమైన మానసిక అశాంతి, అసంతృప్తి జీవనం వారిది. ఈ పాశ్చాత్య ప్రభావం మనదేశంలోను, కొందరిలోను, కొన్ని ప్రాంతాలపైన పడుచున్నది. ఫలితం అధోగతి. దీనికి మరో కారణం "సినామాలు". ఒకనాటి సినిమాలు నైతిక విలువలను పెంపొందించేవి. ఒకనీతిని జాతికి ఇచ్చేవి. ఈ సినామాలకి మూలం ఒకనాడు గ్రీకుదేశంలో క్రీస్తుపూర్వం 4వ శతాబ్దంలో "థెస్పియస్" అనే వ్యక్తి ప్రారంభించిన ఏకపాత్రాభినయనం. ఆ తదుపరి నాటకరంగం అనే దానిని అతనే రూపొందించి ప్రపంచానికి యిచ్చాడు. అది చివరికి సాంకేతిక రంగాల కృషి కారణంగా "సినిమా"గా ఆవిర్భవించినది. ప్రారంభంలో సిగ్గు-నీతి-మానం అనే వాటిలను ప్రధాన వృత్తంగా భావించిన సినిమా ఈ రోజు జుగుప్స కలిగించే సినిమాగా మారిపోయాయి. దీని ప్రభావం వలన అందాలపోటీలు కాదు "యద పోటీ"లు నిర్వహిస్తూన్న లైనులోవచ్చి వారి వారి యదలను బాహాటంగా చూపించడానికి వెనుకాడని యువతలు ఈ రోజున సినిమా ప్రభావం కారణంగా ఉన్నారంటే ఆశ్చర్యపోనవసరం లేదు. ఇదీ సినిమాలోని "వెర్రివ్యామోహం" అనైతికం. హింస ముఖ్యాంశంగా ఈ సినిమాలు కోట్లాది రూపాయలను సంపాదిస్తున్నాయి. మధ్య తరగతివాడు మరీ పెదవాడయిపోతున్నాడు. చదివిన చదువుకి సరిపడే ఉద్యోగం లేక, జన్మనిచ్చిన తల్లిదండ్రులపై ఆధారపడి బ్రతకడం యిష్టంలేకపోయినా ఎందరో యువతీ యువకులు నక్సలైట్లలో చేరిపోతున్నారు. విద్యనభ్యసించిన యువతీ, యువకులకు వ్యవస్థ సరైన ఉద్యోగాలు కల్పించలేకపోతుంది. కాంగ్రెస్, ఆ తదుపరి అనేక ప్రాంతీయ పార్టీలు పాలించాయి. పాలిస్తున్నాయి. కాని భారతమాతను ఘజనీ మహ్మద్ నుండి ఈ రోజు వరకు కొల్లగొడుతూనే ఉన్నారు. నిలువు దోపిడీ మాత్రం ఆగలేదు. ఒకనాడు విదేశీయులు ఈ భారతమాతని దోచినారు. ఈ రోజున దేశదొంగలే నిలువునా బాహాటంగా సిగ్గు, ఎగ్గూ లేకుండా దోచేస్తున్నారు. ఫలితం సగటు భారతీయుడి అప్పు భారం పెరిగిపోతూ, మధ్య తరగతివాడు మరీ పేదవాడుగా మారిపోతున్నాడు.

ధనంపట్ల, అధికారంపట్ల మనిషికి విపరీత వ్యామోమం ఏర్పడిపోయింది. గాంధీ మహాత్ముడు పరదేశీయుల నుండి భారతమాతని విడిపించి స్వదేశీ దోపిడీదార్ల చేతులలో ఈ భారతభూమిని అనవసరంగా పెట్టారనిపిస్తుంది. బ్రిటిష్ పాలనలోనే ఈ దేశం ఇంకా ఉండి ఉంటే బాగుండుననిపించే భయంకర స్థితి ఈ దేశంలో నొలకొని ఉన్నది. ఐదు లేక ఆరు తరాలకు సరిపడే సంపదలను కొంతమంది దోచేస్తున్నారు. దేశం కోసం బలైపోయిన ఒక కుటుంబంలోని ఉన్నతవ్యక్తిని ఒక "లంకపులి" మింగ్రేసి ఈ రోజు జీర్ణం చేసుకొంది. అయినా మరణించిన మహాత్ముడిని పలానాకేసులో నీవు ముద్దాయి వెంటనే స్వర్గం నుండి వచ్చి దౌర్భాగ్యపు చట్టంముందు అంటే కోర్టుముందర నిలబడూ అంటూ పాపిష్టి హెచ్చరికల లాంటి పదప్రయోగంతో అమాయకుల దృష్టిలో తమంత నిజాయితీపరులు మరొకడులేడని తెగ తాపత్రయపడిపోతున్నారు. బ్రహ్మాచారికి సంసారికి ఉండే కష్ట, సుఖాలు లియవు. కాని ఈ దేశంలో ముఖ్యమైన రెండు అధికారాలలో బ్రహ్మాచారులున్నారు. ఇక సంసారుల గోడు వినేది దేవుడొక్కడే సుమా!

పాలకులు విదేశాలనుండి ఋణాలు తెచ్చి తలసరి అప్పు పెంచేస్తున్నారు. ఉసురులతో పొందిన సొమ్ము, అధర్మంతో పొందిన సొమ్ము ఎప్పటికి మంచి ఫలితాలను ఇవ్వవు అనేది ప్రపంచ సత్యం, మనిషిని సుఖపడనివ్వవు.

"అమ్మా కాస్త బువ్వ పెడతావా?" అంటూ ఓ ముసలి ముత్తయిదవు గేటు వద్ద పైటకొంగు కప్పుకొని కన్పించింది. మరలా "అమ్మా కాస్త బువ్వ పెడతావా" అంటూ ఆ గొంతు వినిపించేసరికి, ఆ గొంతు ఎక్కడో జీవితపు గతుకుల బాటలో విన్నదని తెలిసిపోయింది. సుమిత్ర మనసుకి, అవును ఆ గొంతు ఎవరోకాదు.

నాన్నగారు ఉదయం నుండి హడావుడి పడిపోతున్నారు. మంచి చదువుండి చక్కటి వంశం కలిగిన వ్యక్తి సుమిత్రకి భర్త అయితే సుమిత్రకి జీవితం సంతోషంగా సాగుతుంది. ఇకపోతే ఉద్యోగమంటావా? అతని చేతిలో చక్కటి డిగ్రీ ఉంది. అదే అతనికి మంచి ఉద్యోగం తిప్పిస్తుందని నాన్నగారు పదేపదే చెప్పిన మాటలకు అమ్మ సరేనన్నది. మొదటి చూపులతోనే మార్కులు కొట్టేసారు శ్రీవారు.

గతుకుల రోడ్డులో మా ఎద్దుల బండి అటూ ఇటూ ఊగిపోతూ నాయుడుపేట గ్రామంలోకి ప్రవేశించింది. ఎప్పుడూ ఎద్దుల బండి ఎక్కలేదేమో కాస్త భయపడ్డాను. ఆ గ్రామంలో రాజప్రసాదం అంటి ఇంటి ముందర బండి ఆగింది. వీధిలోని ఆడవాళ్ళు, పిల్లలు వచ్చి బండిలో ఉన్న నన్ను శ్రీవారిని చూస్తూ మంచి పిల్లనే చేసుకొన్నావు సుబ్బారావు అంటూ కితాబులు మావారికిచ్చేస్తున్నారు.

ఆ యిల్లు మా అత్తగారిల్లుకాదు. ఆ ఇంద్రభవనం అన్నపూర్ణమ్మ దంపతులది. రామయ్య ఆమె భర్త. ఈ పుణ్య దంపతులు దేవతా స్వరూపులు అని ప్రతీతి. ఆ ఊరిలో ఎవరు పెళ్ళి చేసుకున్నా ఆ దంపతులకు ముందుగా ఆతిధ్యం యిచ్చి పసుపు కుంకుమలు యివ్వడం

అన్నపూర్ణమ్మగారి అలవాటు. ఆమె చేతిలో పసుపు కుంకుమ తీసుకున్న నూతన వధువు పిల్లాపాపలతో సంతోషంగా జీవిస్తుంది. ఆ దేవత ఆశీస్సులు అంత గొప్పవి. అందుచేతనే మా మామగారు మా బండిని అన్నపూర్ణమ్మగారి ఇంటిముందు నిలిపారు. విశాలమైన నుదురు, నేత్రాలతో చిరునవ్వు మోముతో యాభై వసంతాలు పైబడిన నిండు ముత్తయిదువు ఆ అన్నపూర్ణమ్మగారు. పేరుకి తగ్గట్టుగా ఆమె దేవతాస్వరూపిణి.

వారి ఆశీస్సులు, వారిచ్చిన పసుపు కుంకుమలను ఒడిలో పెట్టుకుని అత్తవారింటికి వచ్చాను. బండి మా అత్తారింటి ముందర ఆగింది. అది పెంకుటిల్లు. బండి దిగి దిగగానే ఆడవాళ్ళంతా వచ్చి చుట్టుముట్టారు నన్ను. హారతులు, సంప్రదాయాలు, ఆచారాలన్నీ అయ్యాక లోనికి కుడి కాలు పెట్టించారు. కుడికాలు మొదటిగా సింహద్వారం గడపమీదుగా దాటుతూ ఉన్నప్పుడు మనసులోను, ఆత్మలోను అత్తింటికి మేలు జరగాలని కోరుకొమ్మని అమ్మ నాన్న మరీమరీ చెప్పిన విషయం జ్ఞాపకం వచ్చి అమ్మ చెప్పినట్లుగా నన్ను లోనికి రానిస్తున్న ఆ ఇల్లు పైకి రావాలని శుభం జరగాలని మనసులో భగవంతుణ్ణి కోరుకుంటూ కుడికాలు నెమ్మదిగా గడపదాటించి లోన అడుగు పెట్టాను. అంతా ఆనందమే. కాని మనసులో ఓ దిగులు ప్రారంభమైంది. మావారు అంత చదువు చదువుకొని ఆ పల్లెటూరిలో ఉండిపోయారు. ప్రయత్నాలు చేస్తున్న ఉద్యోగం రావడం లేదు. నా దిగులు రోజురోజుకి పెరిగిపోతుంది. ఓ రోజు నా మనసులోనికి ఓ ఆలోచన వచ్చినది. అన్నపూర్ణమ్మగారి వద్దకు వెళ్ళినా దిగులు చెప్పుకుందామని అనిపించి మా వారికి చెప్పాను. ఆయన సరేనన్నారు. అత్తగారితో చెప్పి ఓ సాయంత్రం నేను, మావారు అన్నపూర్ణమ్మగారి ఇంటికి వెళ్ళాము. ఆప్యాయతతో దగ్గరకు తీసుకుని యోగక్షేమాలు అడిగారు. అన్నపూర్ణమ్మగారికి పరిస్థితిని వివరించాను. ఆమె అంతా విని ఓసి ఇంతేనా పట్నంలో మా దూరబంధువు మంచి ఉన్నతమైన ఉద్యోగంలో ఉన్నాడు. అతను నాకు తమ్ముడి వరుస. అతనికి ఉత్తరం యిస్తాను కలువు. తప్పకుండా నీ ఆలోచనకి తగ్గ ఉద్యోగం వస్తుంది అని చెప్పి లెటరు వ్రాసి చేతికిచ్చారు. అడిగినదే తడవుగా సాయం చేసిన ఆ దేవతకి మనసులో కృతజ్ఞతలు చెప్పుకొని ఇంటికి తిరిగొచ్చాము. ఆ మర్నాడే మావారు పట్నం బయలుదేరి వెళ్ళారు. సకల దేవతలకు మనసులో మ్రొక్కుకున్నాను. రెండు రోజుల తరువాత మావారు ఇంటికి తిరిగివస్తుంటే వాకిట్లోకి ఎదురువెళ్ళి వెళ్ళినపనేమయిందని అడిగాను. గుడ్‌న్యూస్ నాకు బ్యాంకులో జాబ్ యిచ్చారు. నెలకు పన్నెండు వందలు జీతం అని చెప్పారు. ఇక నా ఆనందానికి అవధులు లేవు. అత్తగారితో చెప్పి పరుగున అన్నపూర్ణమ్మగారింటికి నేను, మావారు వెళ్ళి ఉద్యోగం యిచ్చారు అని సంతోష బాష్పాలతో చెపుచూ వారి కాళ్ళకి నమస్కరించాము. ఆమె పిచ్చిపిల్లల్లారా మీ తనపున దేముడున్నాడు అది అంతా నీ అదృష్టం అని ఆశీర్వదించారు. ఇదంతా పదిహేను సంవత్సరాల క్రితం మాట. ఆ తరువాత ట్రాన్స్‌ఫర్‌ల పేరుతో అనేక ఊర్లు తిరిగి చివరికి ఈ మద్రాసు పట్టణంలో జన్మస్థానానికి వెయ్యి కిలోమీటర్ల దూరంలో ఉద్యోగంలో ఉన్నాము. అంతా అవర ఆచారం, వాస్తవానికి మనకంటే వీళ్ళకి భక్తి, ఆవేశం చాలా ఎక్కువ.

అలాంటి అన్నపూర్ణమ్మగారు మావాకిట్లో నిలబడి కాస్త బువ్వపెడతావా అమ్మా అన్న పిలువు. నా గుండెల్ని చీల్చి వేస్తున్నది. పరుగున వెళ్ళి ఆవిడ చేతులు పట్టుకుని తీసుకొచ్చాను. దాయాదులు ఆస్తులపై కోర్టులలో వేసిన కేసులు దాయాదులకు అనుకూలంగా తీర్పు రావడంతో ఉన్నపళంగా ఆస్తులన్నీ పోయాయని దాని కారణంగా బెంగతో రామయ్యగారి ఆరోగ్యం దెబ్బతినగా పట్నం ఆసుపత్రికి వచ్చామని చేతిలో పైసాలేని పరిస్థితి వచ్చిందంటూ అన్నపూర్ణమ్మ చెప్తున్న మాటలకు సుమిత్ర తన కళ్ళల్లో సుడులు తిరుగుచున్న కన్నీటిని ఆపుకొంటూ రామయ్యగార్ని తీసుకొని రండి భోజనం యిక్కడ చేద్దురుగాని అంటూ లేని రోడ్డుపైకి వెళ్ళబోగా అన్నపూర్ణమ్మ సుమిత్ర చేయపట్టుకొని ఆపి, ఉండమ్మ నేను వెళ్ళి ఆయన్ని తీసుకొస్తాను. అంటూ అన్నపూర్ణమ్మ రోడ్డు మీదకి వెళ్ళడం సుమిత్ర వేడినీళ్ళు పెట్టే ప్రయత్నం చేయడం జరిగింది.

రామయ్యగార్ని తీసుకొని వస్తానని వెళ్ళిన అన్నపూర్ణమ్మ ఎంతసేపటికీ రాలేదు. కాచిన వేడినీళ్ళు చల్లారిపోతుంటే సుమిత్ర ఆదుర్దాగా అన్నపూర్ణమ్మగారు చెప్పిన వీధి చివరి వేపచెట్టు వద్దకి వెళ్ళిచూడగా అక్కడ ఎవరూ లేరు. అక్కడే ఉన్న బడ్డీకొట్టు అతనిని అడగగా ఎవరో యిద్దరు ముసలివాళ్ళు చాలాసేపుక్రింత మెయిన్‌రోడ్డువైపు వెళ్ళారని చెప్పాడు. చేసేది లేక సుమిత్ర ఇంటికి తిరిగొచ్చేసింది. ఒకనాడు తనకు ఉపకారం చేసిన దంపతులకు ఆతిథ్యమిచ్చి ఋణం తీర్చుకుందామని భావించిన తనకు భగవంతుడు అవకాశం యివ్వలేదు. పెట్టిన చేయి ఎన్నడూ యాచించదని నాన్నగారు తనకి చెప్పిన మాట జ్ఞప్తికి వచ్చాయి. ఎంతలో ఎంతమార్పు కలియుగంలో న్యాయం-ధర్మం-నీతి తరచూ ఓడిపోతుంటాయని కాని అవి తాత్కాలికమే అని అనుకొంటూ తన ఇంటి పనులలో లీనమైనోయింది సుమిత్ర.

**– పి. గిరిరాజు సిద్ధాంతి**

Click here to get your free novaPDF Lite registration key 

# “దైవం విశ్వజనీన సత్యం’

**30-10-2007, ఆంధ్రభూమి**

ఈ విశాలమైన ప్రపంచంలో ఎన్నో మతాలు, ఎన్నెన్నో మత విశ్వాసాలు. ఈ భూమిపై ఆదిమ మానవుడు ఆహార, శరీరావసరాల తదుపరి గుర్తించి తెలుసుకొన్నది మొట్టమొటి దైవముగురించి, ఆలోచనాపరంరలో మనిషి దైవశక్తిని, దైవ నిర్ణయాన్ని, దైవ నియంత్రణలను తెలుసుకోవడం ప్రారంభించాడు. మతం అంటే మనిషి నమ్మి ఆచరించేది. మతాలు వేరైనా దైవం మాత్రం ఒక్కటే. ఇలాంటి మత విశ్వాసాలలో హైందవులు కర్మ సిద్ధాంతాన్ని కనుగొన్నారు. ముస్లిం సోదరులు “అల్లా” వాక్కుగా కనుగొన్నారు. క్రైస్తవ సోదరులు క్రీస్తు ఆశీర్వాదములు కనుగొన్నారు.

అంటే మనిషఫి చేసే చర్యలే అతని జీవితాన్ని, అతగాడి వారసుల జీవితాన్ని నియం&రతించుచున్నది అన్నది యూనివర్సల్ ట్రూత్. భౌతిక శాస్త్ర సిద్ధాంతాలలో న్యూటన్ శాస్త్రజ్ఞుని నుండి నేటి భౌతిక శాస్త్రజ్ఞుల వరకు అంగీకరించినది చర&య - ప్రతిచర్య సిద్ధాంతం. మనిషి చేసే మంచి చర్య నుండి మంచి ఫలితం. మనిషి చేసే చెడు చర్య నుండి చెడు ఫలితం ప్రతిచర్యగా ఉద్భవిస్తుంది. దీనినే హైందవ జాతి కర్మ సిద్ధాంతంగా విశ్వసిస్తూ ఆచరిస్తూ ఉన్నది.

ఆశ్చర్యమైన అంశం ఏమిటంటే మనిషిలో ఈనాడు చాలా మార్పులు హైటెక్ స్థాయిలో చోటు చేసుకున్నాయి. “ధనం-ఆవసరం-అవకాశం” అనే ఈ మూడు అంశాలుకొంత మందిని ఉన్మాదులుగా మారుస్తున్నవి. ఏ పద్ధతి ఆచరించినా, ఎలా ఆలోచించినా ఎలా వ్యవహరించినా “తనకు లాభం” జరగలిఅనే తీరు ఈనాడు కొంతమమందిలో ప్రస్ఫుటం. అధికారం పరంగాను, అవకాశం పరంగాను తనకు ప్రాప్తించిన అవకాశాన్ని పూర్తిగా సద్వినియోగం చేసుకోవాలి అనేది ఈనాటి కొంత మంది యొక్క ఆలోచన, ఆచరణ. దీని వలన ఎదుటివారి ఏమైపోయినా తనకు అనవసరం. ఎంత మంది ప్రాణాలు గాలిలో కలిసిపోయినా తనకు అనవసరం. ఒక కుటుంబంలోని వ్యక్తి లేదా వ్యక్తుల అకారణంగా ఒక వ్యకి&త కరాణంగా మరణిస్తే ఆ మొత్తం కుటుంబ సభ్యులు ఉసూరుమని రోధిస్తారు. ఈ రోధనే “ఉసురు” అనేబడే శక్తిగా రూపొంది, కారణభూతులైన అట్టి వ్యక్తి లేదా వ్యక్తులను వారి వారి వంశాలను వెంటాడి దహించి దహించి చివరికి మూడు తరం నాటికి బూడిద చేసేస్తుంది. పంచాంగకర్త అంటే నవగ్రహాల స్థితిని, ఉనికిని లోకానికి ఖచ్చితంగా, దోషాలు లేకుండా తెలియజేయాల్సిన బాధ్యతఅతినిది. ఒక దోషపూరిత వివాహం మూర్తం వలన ఏర్పడిన మరణాలు, చెడుసంఘటనలు, కష్ట నష్టాల యొక్క పాపం అట్టి ముహూర్తాన్ని నిర్ణయించిన వారికి ప్రాప్తిస్తుంది. తన కారణంగా మరణించి రోగి తాలూకు బంధువుల రోధన ఉసురుగా రూపొంది ఆ వైద్యునికే ప్రాప్తిస్తుంది. తన అధికారదర్పం కారనంగా రోధించిన వ్యక్తుల ఉసురు ఆ అధికారి కాళ్ళ క్రిందకే చేరుతుంది. కాకపోతే తాత్కాలికంగా భోగభాగ్యాలు ఉంటాయి, అవి ఆనక కంటికి కనిపించకుండా మాయమైపోతాయి. వాదనలతోను తప్పుడు సాక్ష్యాలతోను ఒక దోషిని ఎవరైతే నిర్దోషిగా చట్టము ముందు నిరూపిస్తారో అట్టి వ్యకి&త భుజస్కందాలపైకి ఆ సదరు పాపం మొత్తం చేరిపోతుంది. ఆనగా అతగాడి వంశాలుభయకరమైన కర్మను అనుభవించక తప్పదు.

ఈ భూమిపై మనిషి అనుభవించే బాధలకు, కష్టాలకు అతగాడి లేక అతని ముందు తరాల వారి పాపపు చర్యలే తప్ప వేరు కాదు. ఒక కష్టం ఒక పాపపు చర్య వలన ర్పడిన ప్రతి చర్య. ఆ పాపం యొక్క ఫలితాన్ని అతగాడుఅనుభవించాల్సిందే. కాని అలా అతను అనుభవించాల్సిన “పాపాన్ని’ ఏదో పూజలు, ఏదేదో దైవ ప్రార్ధనలు, ఏవేవో దైవ దర్శనాలు, ఏవేవో పుణ్యక్షేత్ర సందర్శన తొలగిస్తాయని మనిషి భావిస్తే అది కేవలం భ్రమగానే మిగిలిపోతుంది.

కష్టపడి పైసాపైసా కూడబెట్టి సరియైన తిండి తిన, తినక కన్న పిల్లల్ని చదివిస్తే ఆనక ఆ పిల్లలుపెద్దవారై ఉన్నత స్థితి పొంది తన తం&రడి, తల్లిని అనాధ ఆశ్రమాలలో చేరిస్తే అది ఎంతటి ఘోర మహాపాపమో భవిష్యత్తులో వారికి వారి వంశాలకు తెలుస్తుంది. కాని అప్పటికిని ఆ ముసలి తల్లి, తండ్రి పరలోకాలకు వెళ్ళిపోతారు. క్షమాపణ సైతం అడగడానికి ప్రకృతి వారికి అవకాశం ఇవ్వదు. జన్మ ఇచ్చిన విద్యనిచ్చి జీవితాన్ని కలిగించిన తల్లిదండ్రుల ఋణం తీర్చుకోలేనివారు కడకు కడ జీవితంలో భయంకరమైన దైవశాపం పొందక తప్పదు. ఆ దైవశాపం భయంకరంగా ఉంటుందన్న ఆలోచన లేనివారు మాత్రమే తల్లి తండ్రి ఉసురుపొందుతారు. చివరికి ఆ పాపం ఏడు తరాలు ప్రాప్తిస్తుంది. ఆ కోవలోకి చెందినవే కొన్ని వివాహాలు. తల్లి,తండ్రి అనుమతి పొందకుండా జరిగిన వివాహాలు ఆ తదుపరి ఆ తల్లి, తండ్రిల ఉసురులు పొంది చివరకు కష్టాలు పాలైపోతారు. మనిషి హృదయంలో రేగిన బాధలే “ఉసురుగా

తగిలి ఆనక స్థిమితంగా వారిని తీవ్రశజక్షలకు గురిచేస్తుంది. హైటెక్ కాలం కనుక హైటెక్ పద్ధతిలో జరిగేప్రతి మోసం లేదా పాపపు చర్యల యొక్క తీవ్ర దుష్పరిణామాలనుఎవరూ ఈ భూమిపై నుండి తప్పించుకోలేరు.

ధనం చాలా విలువైనది. అలా అని దానిని అధర్మ మార్గాలలో అనేక ఉసురులతో సంపాదిస్తే అది చివరికి ఎందుకు పనికి రానిదైపోతుంది. పైగా అట్టి సంపాదన మూడుతరం నుండి నాశనమైపోతుంది. దీనికి ఉదాహరణ దుర్యోధన మహారాజు పొందదిన రాజ్యసంపదన. చట్టచివరికి ధర్మమే విషయం పొందుతుంది. అధికారం ఉందనే భావనతో ఆనాడు ఏసు ప్రభువుపై శిక్ష అమలు చేయడానికి ప్రయత్నించిన తదుపరి అక్కడ ఆకస్మికంగా ఉద్భవించిన అగ్నిలావాతో ఆ శిక్షకారకులు ఆ లావాద్రంలో మాడి మసైపోయి రోమన్ సామ్రాజ్యాల పతనం ప్రారంభమైనది. తిరుమల–తిరుపతి పుణ్యక్షేత్రంలో "ధర్మాన్ని ఆచరించండి – ఆ ధర్మమే మిమ్ములను కాపాడుతుంది" అనే సూక్తి వ్రాయబడి ఉన్నది అంటేధర్మం ఎంతటి విశిష్టత లక్షణాన్ని పొంది ఉన్నదో వేరే చెప్పనవసరం లేదు. మనిషి విభిన్న మతాలు, విభిన్న మతాచారాలు ద్వారా ఆ భూమిపై జన్మిస్తూ ఉన్నాడు. కాని చివరకు ఎలాంటి వ్యత్యాసం లేకుండా ఈ భూమి అందరిని తనలో చివరిగా కలుపుకొంటుంది. అధర్మ సంపాదననువాదనలతోను, సాక్ష్యాలతోను ధర్మ సంపాదనగా సరిపెట్టుకొంటే అది తాత్కాలికమే. ఎందుకంటే దైవం తన తీర్పును ఆనక చెబుతుంది. ఆ రోజున మనిషి దైవం కొట్టే దెబ్బ నుండి తప్పించుకోలేడు. ముస్లిం భాషలోని సూక్తి "దైవం కొట్టే దెబ్బకు ముందు శబ్దం వినిపించదు" నిశ్శబ్ధంగా దైవం తనదైన చివరి తీర్పును చెబుతాడు. దీనినే ఫైనల్ జడ్జిమెంట్ అందురు. మనిషి అధర&మంగాను, ఉసుర్లుతోను సంపాదించిన హిమాలయాలంత పాపపు స్థిరాస్తులు మూడవ తరం నుండి కరగడం ప్రారంభమై చివరకు మహా సముద్రంలో కలిసిపోతాయి. అలాంటి విషయజ్ఞానము లేనివారు తప్పదు, పాపపు మార్గాలలోను, అధర్మ మార్గాలలోను, కొండంత ఆస్తులను కూడబెట్టి లోఓలప ఉబ్బితబ్బిబ్బు అయిపోతుంటారు. భగవంతుని ముందుర వాద, ప్రతివాదనలు ఉండవు. దొంగతనం, అన్యాయం, ఉసురు, సంపాదనలు, హత&యలు మున్నగు పాపపు పనులుచేసేవారు వారివారి చర్యలను గొప్పగా సమర్ధించుకొంటూ, అనేక దైవ పనులు, పుణ్యక్షేత్ర సందర్శనలు చేస్తుంటారు. పుణ్యక్షేత్రాలంటే చేసిన పాపాలను కడుగుకొనే పాపపు క్షేత్రాలు కాదు. పుణ్యక్షేత్ర సందర్శన అంటే మనిషి దైవజ్ఞానం పొందే పరమ పుణ్యక్షేత్రాలని అర్థం. అబద్దాలతోను, పిడి వాదనలతోను, దొంగ సాక్ష్యాలతోను ఒక మనిషి సాటి మనిషిని నమ్మింపజేయగలడే గాని ఆ దైవశక్తి సంపన్నుడైన దైవాన్ని మాత్రం కాదు. ఆ దివ్యశక్తి సర్వత్రా, సర్వేషు సర్వకాలలోను కలదు అనేది ఆనాటి ఋషీశ్వరుల ఉవాచ ఇదే విశ్వజీనయ సత్యం

సర్వేజనా సుఖినోభవంతు

# దరిద్రం ఎలా ప్రాప్తిస్తుంది

ప్రకృతిలో ప్రతిమనిషి దేహంలోను పరమాత్మ శక్తి దివ్యశక్తిగా ఉంటుంది. ఎదుటివారి దేహంలోని పరమాత్మ పరమైన దివ్యశక్తిని కొంత మంది అతి తెలివిగా ఆచారాలు, సంప్రదాయాలు, పూజలు పేరుతో దొంగిలించి, తత్ ఫలితంగా అధిక లాభం పొందుచుంటారు.

ఉచితంగా తీసుకొన్న వస్తువుకి సమానమైన దివ్యశక్తి తీసుకొన్నవారి దేహం నుండి మాయమై యిచ్చినవారికి చేరును. అసలు కొన్ని పూజలు, ఆచారాలలోని రహస్యం ఇదే. పేరంటం పేరుతో తీసుకొనే గుప్పెడు శనగలు లేదా వేరే పదార్థం, వస్తువుకి సరిపడే దివ్యశక్తిని స్వీకరించినవారు కోల్పోతారు.

పూజ లేదా ప్రసాదం పేరుతో అతి తెలివిగా కొన్ని కొన్ని యిస్తుంటారు. గతకాలంలోఉచితంగా దానంగా అనేక వాటిలను స్వీకరించిన ఆనాటి కుటుంబాలు ఈనాడు కడుదైన్యస్థితిలో జీవిస్తున్నారు.

**ఉచితంగా ఏదీ స్వీకరించకు**

మాజీ రాష్ట్రపతి డా॥ అబ్దుల్‌కలాంగార్కి వారి తండ్రిగారు ఈసూత్రాన్ని వివరించారని 19-6-2007లో ఒక సమావేశంలో వివరించారు. "మనుస్మృతి"లో ఈ విషయం వివరించబడినదని డా॥ అబ్దుల్ కలాంగారు వివరించారు తన తండ్రి తనకు చెప్పిన పాఠాలలో ఇదోకటని వివరించారు.

ఆయచితంగా వస్తుందని ఆశించిన గుప్పెడు శనగలు కాలక్రమంలో గుప్పెడు దరిద్రాన్ని ఇంటికి తీసుకొస్తాయని తెలుసుకోవాలి. కొన్ని తెలివైన జాతులు లేదా కుటుంబాలవారు ఏదో ఒక వంకని ఏదో ఒకటి ఆయాచితంగా ఎదుటివారికి యిస్తుంటారు. దీనిని స్వీకరించిన వారు కోల్పోయేది అధికమే కాకుండా ఆయాచితంగా దారిద్ర దేవత ఇంట్లోకి ప్రవేశిస్తుంది. ఒకసారి ఈ దరిద్రదేవత గృహంలో పాదం మోపిందంటే చాలు అ తరాలు నాశనం అవ్వక తప్పదు.

తస్మాత్ జాగ్రత్త.

# ఏది పాపం? ఏది పుణ్యం?

మానవ అవసరాలు పెరిగాయి. శాస్త్ర విజ్ఞానం పెరిగింది. కాని మనిషి ఆంతర్యం కుచించుకొని పోతుంది. నైతిక విలువలు కనుమరుగవతున్నాయి. ఎటు చూచినా ధనం – ధనం. ఈ ఒక్క పదం తప్ప నేటి మనిషికి మరేది విన్పించడం లేదు. న్యాయం, ధర్మం తుంగలో త్రొక్కేస్తున్నాడు. అసలు అలాంటి పదాలున్నట్లే మనిషికి తెలియదు. ఈ 'ధనం' అనే పదానికి 'స్వార్ధం' అనే పదం 'అసూయ' అనే పదాలు 'ఈర్ష్య' 'ద్వేషాలు' కూడా జతయి మనిషిని మృగం కంటే దారుణంగా మార్చేస్తున్నాయి. ఒక్క సామాన్యుడు, పేదవాడు మాత్రం 'ధనం–న్యాయం–పాపం – పుణ్యం" "కర్మ" అనే పదాలు పట్టుకొని సరిపెట్టుకొని జీవనం ఈనాడు చేస్తున్నాడు. ఈ భూమిపై జీవరాశి మనుగడను శాశించే నవగ్రహాలుసైతం ఈ సామాన్యుడిని పేదవాడిని మాత్రమే శాసించగలుగుచున్నాయి తప్ప. రాక్షసలోకంలో నుండి వచ్చి ఈ భూమిపై మానవ జన్మ పొంది సాటి మానవులను పీక్కుతినే దుర్మార్గ వ్యక్తులను ఏమీ చేయలేక నిస్సహాయ స్థితిలో ఈ నవగ్రహాలు చేతులెత్తేస్తున్నాయి. కాని సామాస్యుడిని, పేదవాడిని ఈ నవగ్రహాలు అణుక్షణం పీక్కు తింటూనే ఉన్నవి.

అందుచేతనే కాబోలు గత యుగాలలో దుర్మార్గులను శిక్షించాల్సిందిగా దేవతలు ఆది దేవుళ్ళను కోరుకొనేవారు.

# ఎవరి ఋణం ఎంత?

రాజస్థాన్‌లోని ఛత్రిగ్రామంలో తన భర్త ప్రభుత్వోగం చేస్తున్న రోజులలో తన యింట్లో పనిచేస్తున్న రుకియా వయసు సుమారు 26 సం॥లు రుకియా ఐదవ సంతానంగా ఆడపిల్ల జన్మిచింది. మగ బిడ్డ జన్మిస్తాదని ఆశించిన రుకియాకి మరలా ఆడపిల్ల జన్మించేసరికి, ఆ పిల్లని పురిటిలోనే చంపేయమని ఆత్తగారి వేధించసాగింది. సరిగ్గా అర్ధరాత్రి ఒంటిగంట ప్రాంతంలో ఎవరో తలుపుపై నెమ్మదిగా చప్పుడు చేస్తున్న శబ్దానికి తెలివచ్చిన తన భర్త, తీరా తలుపు తీసి చూసేసరికి పురిట్టిబట్టల్లో రుకియా, ఆమె భర్త సాబు రుకియా చేతిలో పసిబిడ్డ. అమ్మా మీరు రేపు ఆంధ్రా వెళ్లిపోతున్నారు గదా నా బిడ్డని కూడా మీతో తీసుకొనిపోండి యిక్కడ ఉంటే దీన్ని మా అత్త చంపేస్తారనీ రాజస్థానీ భాషలో వేడుకొంటుంది. మా వారివైపు చూసాను. మాకు అసలే సంతానం లేక మానసిక దిగులుతో ఉన్న రోజులవి, మా వారు రఘునాథ్‌గారు నావైపు చూసి లక్ష్మి సరే అన్నారు. ఒక్కసారి నా గుండెల్లో వేయి కాంతులు వెలిగాయి. ఎంతో అబ్బురంగా రుకియా చేతుల్లోని పసికందుని నాచేతుల్లోకి తీసుకొన్నాను. గుండెలకు హత్తుకొన్నాను. రుకియా తన బిడ్డని ముద్దులు పెట్టుకొని కన్నీళ్ళతో నిలబడిపోయింది. ఈ లోగల మావారు లోపలకి వెళ్ళి వెయ్యి రూపాయలు తీసుకొని వచ్చి రుకియా చేతిలో పెట్టి ఖర్చులకు ఉంచుకో అన్నారు. కడుపేదరికంలో ఉన్న రుకియా కాదనలేదు. నేను బ్రతికి ఉంటే ఎప్పుడైనా ఒకసారి వచ్చి నా బిడ్డను చూస్తానని తన రాజస్థానీ బాషలో చెప్పి నాకు, మా వారికి నమస్కరిస్తూ వెనుదిరిగిపోయిన ఆ దృశ్య ఘడియలింకా నా కన్నుల్లో మెదుల్తానే ఉన్నవి. సరిగ్గా పాతిక సంవత్సరాల క్రితం మాటలు. ఆ తరువాత అమెరికాలో స్థిరపడిన తన ముద్దుల బిడ్డ, రాజస్థానీ అనే పేరు ఎందుకు పెట్టావని అడిగేది. నీవు లేక లేక రాజస్థాన్‌లో అనేక దేవుళ్ళ ఆశీస్సులతో జన్మించినందున నిన్ను ముద్దుగా రాజస్థానీ అని పిలవడం. ఆ పేరే నీకు నిశ్చయమై పోయింది అని తను చెప్పడం జరిగింది.

కాని ఈ మధ్య తన అంతరాత్మ తిరగబడుతుంది. తన కూతురికి ఆమె జన్మ రహస్యం చెప్పాలని తన అంతరాత్మ ప్రబోధిస్తుంది. అమెరికాలో మెడిసిన్ చదివిన తన కూతురుని వెంట బెట్టుకొని ఇండియాలోని చుట్టాలను చూచి పోదామని ఇండియా వచ్చి తన కూతురుని వెంట బెట్టుకొని రాజస్థాన్‌లో ఛత్రీ గ్రామానికి బయలుదేరింది లక్ష్మి.

ఛత్రీ గ్రామం చాలా మారిపోయింది. పెద్దపట్టణంగా మారింది. రుకియా కోసం ప్రయత్నించింది సమాచారం దొరకలేదు. రుకియాకి ఒకనాడు తన భర్త తీసిన రుకియా ఫొటోని అక్కడి లోకల్ టి.వి.లో చూపించి రుకియా సమాచారం చెప్పిన వారికి తగిన బహుమతి ఇస్తామని ప్రకటించింది.

రెండవరోజు రాత్రి లాడ్జిలో నిద్రిస్తుండగా తలుపుపై శబ్దం విన్పించింది. అదే శబ్దం ఇరవై ఐదు సంవత్సరాల క్రితం శబ్దం. ఒక్కసారిగా లక్ష్మి లేచి వెళ్ళి తలుపు తీసింది. ఎదురుగా పెద్ద వయసులో ఉన్న రుకియా, రుకియా భర్త సాబు ఒకరిలో ఒకరు చూస్తూండగా కళ్ళలో కన్నీటి భాష్పాలు. రుకియా గదిలోకి చూస్తుంది. ఎంత అరాటం, తన బిడ్డని చూచుకొనాలనే ఆరాటం తల్లి గుండెల్లో ఉప్పెనా ఉద్భవిస్తుంది. ఇది జన్మనిచ్చిన ప్రతి తల్లికి ఉంటుంది. మంచంపై నిద్రిస్తున్న తన కుతురుని దూరం నుండి చూస్తునే ఉంది రుకియా, "ఆవో అందర్ ఆవో" అన్న నా మాటలకు రుకియా, అమె భర్త సాబు, వారి కూడా నలుగురు ఆడవాళ్ళు లోపలికి వచ్చారు. తను వెళ్ళి కూతురుని లేపింది. ఎవరు వీళ్ళు అంటూ కూతురు తనవైపు చూచింది. అప్పటికే మూగబాధతో గొంతుకు పూడుకొని పోగా లక్ష్మి వాళ్ళను చూసి ఈమె నీకు జన్మనిచ్చిన తల్లి, ఇతను నీ తండ్రి సాబు, వీళ్ళు అంటూ ఉండగా రుకియా కలుగజేసుకొని వాళ్ళు తన కూతుళ్ళని చెప్పింది. ఒక్కసారిగా ఏర్పడిన ఈ హఠాత్పరిణామానికి రజనీ అని ముద్దుగా పిలుచుకొనే రాజస్థానీ నిర్ఘాంతపోయింది. ఈమె తనకు జన్మనిచ్చిన తల్లీ, ఈయన తన అసలు తండ్రి. రుకియా ఒక్కసారిగా చేతులు చాపి అమ్మా అంటూ ఉండగా రజనీ రుకియా చేతుల్లోకి యిమిడి పోయింది. తల్లి కూతుళ్ళు ఏడుస్తూనే ఉన్నారు.

# కలియగ మాయ

ద్వాపర చివరిలోనే కలి తనదైన ప్రభవాన్ని చూపడం ప్రారంభించాడు. తత్ ఫలితంగా శకుని మోసపు ఎత్తులు, ఆనాటి ఒక వర్గంవారి ఉన్మాదం. ప్రస్తుతం ఈ కలియుగం మోసం, కపటం, దుర్గాం. మోసపు నవ్వుతో మాయలు, హత్యలు, యిత్యాధి మార్గాలలో అధికమైన ధన సంపద, భయంకర అధికార దాహర్తి. ధుర్యోధనుడు సయితం ఎందుకూ పనికిరాడనేది ఈనాటి కొంతమంది వ్యక్తులను చూస్తే మనకే తెలుస్తుంది. ఆశ్చర్యమైన విషయం – ఈ రాక్షసులంతా క్రమం తప్పకుండా దైవదర్శనం, దానికి కారణం వారి పాపాలు వారికి ఎక్కడ తుగుతాయోనని భయం. నా పరిశీలనలో ఒక వ్యక్తి పరమ దుర్మార్గ పద్ధతిలో జీవించే వ్యక్తి తరచు ఓ పుణ్యక్షేత్రం సందర్శన చేసేవాడు, కాని ఒక చిన్న సంఘటనలో భయంకర వ్యాధిగ్రస్తుడై సంవత్సరాలపాటు కర్మని అనుభగించి మరణించాడు. భగవంతుడు ధర్మాన్నే రక్షిస్తాడు. జాతకంలో దశబలంగా ఉన్నప్పుడు అతగాడు చేసే ప్రతీ పాపపు ఆలోచన విజయం పొందుతుంది. కాని ఆ తదుపరి శిక్ష అతగాడికి తప్పదు. ఇదే కలియుగ విచిత్రం 'మాయ'.

భగవంతుడు చూచేది మనిషి హృదయపు పొరలలోని రంగుని, వాసనను తప్ప వ్యక్తి చేసే విషపు నవ్వులు, మాయమాటలు, నటనలను, అంగు పద్దతులను కాదు. ఇలాంటి వాటిలతో ఒక మనిషి ఎదటి వ్యక్తి లేదా వ్యక్తులను నమ్మించగలడు కాని భగవంతున్ని మాత్రం కాదు.

# ఈ విషయంలో ఋషీశ్వర్లు కనుగొన్నది?

హైందవ మత పునాదులు మహాఋషీశ్వర్ల చేత వేయబడినవి. భగవంతుడుని అనగా పరమాత్మని, పరమాత్మ తత్వాన్ని ఈ ఋషీశ్వర్లు పరిశోధించి కనుగొన్నారు. వీరు అచంచలమైన ఆత్మశక్తిని పొంది 'దివ్యదృష్టి' అనబడే వరాన్ని, శక్తిని పొందుతారు. ఈ దివ్య దృష్టితో వారు ఆత్మ ఉత్పత్తిని తద్వారా 'కార్య' సిద్ధంతాన్ని గ్రహించారు. ఈ సమస్త సృష్టి భగవంతుని చేత సృష్టించబడి భగవంతునిలో లీనమై పోవుచున్నది. ఆత్మ, పరమ్మాతల బంధాన్ని ఈ ఋషీశ్వర్లు కనుగొన్నారు.

వీరు తమ తమ దివ్యదృష్టిశక్తితో ఈ మహా విశ్వాన్ని వీక్షించారు. ఈ సృష్టిలో ఎన్ని లోకాలున్నవి గాంచినారు. ఏఏ లోకాలలో మానవ జీవ ఉత్పత్తి, వినాశనం జరుగుచున్నదో వీక్షించారు. ఈ క్రమంలోనే మనం నివశిస్తున్న భూమికి క్రింద ఏడు అధమ లోకాలున్నవని కొనుగొన్నారు. అదే విధంగా భూమికి ఉపరి తలమునందు 7 ఊర్ధ్వలోకాలున్నవని చెప్పడం జరిగింది.

నరకలోకంలో సలసలమరిగే నూనెలో వేస్తారని అనెడివారు. ఆ విషయం చర్చిద్దాం ఇక్కడ.

వాషింగ్‌టన్‌లోని దక్షిణమధ్య ప్రాంతంలో ఒకరోజు ఆకస్మికంగా భూమిలోపల పెద్దపెద్ద శబ్దాలు రావడం ప్రారంభం జరిగినది. అవి రాబోయే భూకంపం అని భావించి ప్రజలు వీధులలోకి వచ్చేసారు. కాని భూకంపం రాలేదు కాని, శబ్దాలు వస్తూనే ఉన్నాయి. ఈ వింత శబ్దాల విషయం తెలుసు కోవలసిందిగా డాక్టర్ అజాకోవ్ నేతృత్వంలో కొంతమంది శాస్త్రవేత్తలను ప్రభుత్వం నియమించినది. ఈ శాస్త్రవేత్తల బృందం ముందుగా అక్కడ నేలకి ఒక భారీ డ్రిల్లింగ్ మిషన్‌తో రంధ్రం చేసారు. అలా ఆ రంధ్రంన్ని తొమ్మిది మైళ్ళ క్రింద వరకు చేశారు. ఆ రంధ్రం లోంచి శబ్దాలు వస్తూనే ఉన్నవి. ఆ రంధ్రం చివరిలో ఉష్ణోగ్రత 2007 డిగ్రీలున్నట్లు కనుగొన్నారు. ఈ రంధ్రం తొమ్మిది మైళ్ళ తదుపరి డ్రిల్లింగ్ జరిగి సున్నితంగా కేవలం గాలిలో మర తిరుగు చున్నంతగా తిరగడం మొదలైంది. ఆ భూమి రంధ్రంలో మైక్రో ఫోన్లు అమర్చగా లోపల భారీ శబ్దాలు, పడిపోతున్నట్లు లాగుచున్నట్లు, కదలికలు కనుగొన్నారు. ఈ పరిశోధనను ప్రారంభించేంత వరకు డాక్టర్ అజాకోవ్ ఒక నాస్తికుడు, ఈ పరిశోధన అనంతరం అతనొక ఆస్తికుడుగా మారిపోయాడు మనిషి నేత్రానికి కనిపించని లోకం ఉన్నదని ఆయన గ్రహించాడు. ఆ రంధ్రం చివరిలోని అత్యంత అధిక ఉష్టం ఉన్నదని తెలిసింది. మరి నరకంలో సలసలకాగే నూనె అనే పదానికి అర్థం అత్యధిక ఉష్ణం.

ఈ భూమిపై బ్రతికుండగా దుర్మార్గ పనులు, ధనం కోసం రాజ్యాధికారం కోసం మారణహోం, హత్యలు, మోసాలు, కపట నవ్వులు, విషపు నవ్వులు, తన క్రింద పనిచేసేవారిని అతిక్రూరంగా

భావన కొందరికి, తన క్రింద పనిచేసే మానవులను కనీసం జంతువులుగా కూడా చూడని కొంతమంది యజమానులు, చట్టాన్ని చేతులలోకి తీసుకొని లేదా చట్టంలో ఉన్న లోసుగులను కొంతమంది నల్లకోటు వాళ్ళు అడ్డుగా పెట్టి అన్యాయాన్ని రక్షించడం దుర్మార్గ పద్ధతిలో కోట్లాది రూపాయల ఆస్తులు, స్త్రీ హత్య, శిశు హత్యలు, వైద్యాన్ని అడ్డు పెట్టుకొని కొంత మంది దుర్మార్గపు పనులు, ఇలా ఇలా అతి క్రూరంగా భూమిపై తమ ఉనికిని చాటుకొంటూ క్రమం తప్పకుండా దైవజనులు, హోమాలు, దైవ హుండీలలో లక్షల, కోట్ల పాపపు సొమ్ము కానుకలు, నమ్మివచ్చిన భార్యని హింసించడం, హత్య చేయడం ఇత్యాది అధర్మపు పనులు చేసెది వారు వారి మరణానంతరం వారి వారి ఆత్మలు ఈ భయంకర నరకంలో బంధించబడి శిక్షింపబడతాయన్నదే నగ్న సత్యం. అట్టి ఆత్మలు మరణానంతరం ఈ భూమిపై తన వారికి ఎక్కువ సార్లు స్వప్నములలో కన్పించదు. ఈ శిక్ష కాలంలో శిక్షని అనభవించేటపుడు ఎంత ప్రాయశ్చితంపడిన ఫలితం ఉండదు. ఆ శిక్ష తదుపరి హీన జన్మ, నీచ జన్మ ఎత్తి గత జన్మలోని వారి అందరికి ఋణం తీర్చుకోవల్సి ఉంటుంది. గత జన్మలో అతగాడు అధర్మంగాను, దుర్మార్గంగాను సంపాదించిన కొట్లాది రూపాయల ఆస్తులు అధికారాలు అన్ని శూన్యం అయిపోతాయి. ఎవరు భార్య, ఎవరు భర్త, ఎవరు సంతానం. ఎవరికి ఎవరూ లేకుండా పోతారు. డబ్బు మాయలోపడి అజ్ఞానాంధకారంలో మనిషి మృగంగా మారిపోవడం వలన ఆ ఆత్మే శిక్షకి గురైపోతుంది. అతని పాపపు చర్యలకారణంగా అతగాడి వంశాలు ఏడు తరాలు వరకు కర్మని అనుభగించక తప్పదు. అధమ లోకాలు ఏడు. ఈ ఏడు లోకాలలోను పాపి ఆత్మ వరుస శిక్షలకు గురగును. ఈ శిక్ష కాలం పూర్తి అయ్యేంత వరకు ఈ భూమిపై జీవించే అతగాడి వంశం ఏడు తరాలు దుష్ట కర్మని అనుభగించక తప్పదు.

డా॥అజాకోవ్ అతని బృందంలోని శాస్త్రజ్ఞులు విన్న శబ్దాలన్నీ బాధతో పెట్టే అర్తనాదాలు. ఈ ఆర్తనాదాలను ఆనాటి ఆయన బృందంలోని శాస్త్రజ్ఞులందరూ అతి శక్తవంతమై మైక్రోఫోన్‌లో వినడం జరిగింది. న్యూమెక్సికో చరిత్రలో ఒకసారి ఆకస్మికంగా భయంకరమైన ఆర్తనాద శబ్దాలు వినిపించాయట. 1998 జూలైనెలలో సాయంత్రం సమయంలో ఓషన్ బీచ్‌లో వెయ్యి విమానాలు ఒక్కసారిగా వెళుచున్నంత శబ్దం వినిపించి ప్రజలు భయభ్రాంతులయ్యారు.

ఇలా చరిత్ర పుటలలోకి తొంగి చూస్తే ఈ కలియుగంలో ఈ వింత అర్తనాథ శబ్దాలు, చాలానే కన్పిస్తాయి.

భారత సంగ్రామం ధుర్యోధునుని మరణంతో ముగిసిన తదుపరి వేద వ్యాసుడు ప్రత్యక్షమైనాడు. భర్తలను తన వారిని

దర్శించదలచినవారిని అక్కడ సమీపంలో ఉన్న నదిలో స్నానం ఆచరింపజేసాడు. ఆ నదిలో స్నానం ఆచరించుచుండగా వారివారి ఆత్మలు వారివారి భౌతిక దేహాలనుండి బయటకు వచ్చి అంతకు మునుపు మరణించిన వారి ఆత్మలతో కలిసి పైలోకాలకి వెళ్ళడం అక్కడ ఉన్నవారు ప్రత్యక్షంగా చూసారు. భీష్మాచార్యుడి ఆత్మ అందరూ చూస్తుండగా సూర్య మండలంవైపు పయనమైపోయినది.

తూర్పుగోదావరి జిల్లా సామర్లకోటలోని ఒక రైతు మరణ ఘడియలలో తన ఆరుగురు ఆడపిల్లలు, తన ఏకైక కుమారుడు చూస్తుండగా ఆ రైతు శరీరంలోంచి ఆత్మ ఒక కాంతిపుంజం బంతివలె ఛాతి నుండి బయటకి వచ్చి అందరూ చూస్తుండగా అక్కడ ఉన్న తలుపు ద్వారం గుండా బయటకు వచ్చి ఆకాశంలోకి వెళ్ళిపోయిన సంఘటన అతి కొద్దిపాటి సంవత్సరాల క్రింత జరిగింది. ఆ రైతు సంతానం జీవించే ఉన్నారు. పుణ్యాత్ముల ఆత్మలు, ఊర్ధ్వలోకాలకే వెళతాయి.

అందుచేతనే ప్రపంచ దుర్మార్గుడు హిట్లర్, సద్దాం మున్నగు, ఇంకా కొంతమంది దుర్మార్గ నాయకులు, నియంతలు వారివారి మరణానంతరం నేటి వరకూ ఏ ఒక్కరికి స్వప్నంలో కన్పించలేదు.

నరకం-స్వర్గం అంతా నాన్‌సెన్స్ ఇంత సైన్స్ డవలప్‌మెంట్ చూచి ఇంకా నరకం -స్వర్గం ఏమిటనే వాళ్ళు ఎంతోమంది ఉన్నారు. దీనికి కారణం జ్ఞానం అనేది అందరికి కలుగదు. వారివారి గత జన్మల కర్మని అనుసరించి అజ్ఞానాంధకారాలలో జీవించక తప్పదు.

ఒకనాడు మహాఋషిశ్వరులు వారి వారి దివ్యదృష్టితో వీక్షించిన ఊర్ధ్వ లోకాలు అధమలోకాలున్నవన్నది సత్యం, యదార్ధం.

దుర్మార్గపనులు, హత్యలు చేసిన పాపాత్ములను తమ తమ ఆలోచనా తెలివితో చట్టం ముందర ఎవరైతే రక్షించి నిర్ధోషిగా నిరూపిస్తారో అట్టి దౌర్భాగ్యులు కొందరు, రాజకీయ అధికారం కోసం హత్యలుచేసేవారు, స్త్రీ హత్య చేసేవారు ఇత్యాధి బాపతు వ్యక్తులు మరణానంతరం వెళ్ళేది చేరేది అధమ లోకాలే.

తన భార్య బిడ్డలు, లేదా రాబోయే తన తరాల కోసం మనిషి భయంకరమైన అవినీతి, అధర్మం, అన్యాయం, హత్య మున్నగు మార్గాలలో మూటకట్టి బ్యాంకులలోనో, యితర రూపాలలోనో మూట కట్టిన సొమ్ము చివరికి ఎందుకూ పనికి రాదు. పైగా యితగాని మరణంతో అతగాడి భార్య, సంతానంతో సంబంధాలు పూర్తిగా త్రెగిపోతాయి. ఆ తదుపరి వారెవరో అతనెవరో. అతను మరోలోకంలో మరో రూపంలో దేహజీవనం పొందుతాడు. అయినా వెర్రి మరియు అజ్ఞానంతో తన వాళ్ళు, తన వాళ్ళు అని భ్రాంతి చెంది ఎంతెంతో ఆస్తులను సంపాదించి యిస్తుంటాడు మనిషి. ఈ సంపాదనంతా ధర్మబద్ధమైనపుడు ఆ సంపాదన స్వీకరించువారు, సద్వినియోగం తప్పక పొందుతారు. కడుపులో విషం, కాని పైకి చిరుమందహాసం ఇలాంటి నీచులు చివరికి చేరేది అధమలోకాలే. అక్కడ శిక్షని తప్పించుకోలేరు.

ఉన్న శక్తి ఏమిటనేది యింత వరకూ మానవుడు గుర్తించలేదు. అక్కడ సముద్ర తరంగాల లోపల ఉన్న 'మృత్యు ఆకర్షణ'ని పరిశోధించలేకపోయారు.

ఈ భూమి క్రింద ఏడు అధమ లోకాలున్నవని వీక్షించిన ఋషీశ్వర్లు మానవజాతిని ధర్మమార్గంలో నడపడం కోసం అనేక ధర్మ నియంత్రణలు పేర్కొన్నారు.

ఈ విశ్వంలో కన్పించే ప్రతీ నక్షత్రం ఒక సూర్యుడు. ఈ ప్రతీ సూర్యునికి నవగ్రహాలు. ఈ నవగ్రహాలలో ఒకటి భూమి. ఆ భూమిపై మానవ జీవనం. ఇలా ఇలా అనేక సూర్య మండలాలు అనేక భూమండలాలుగా ఈ అద్భుత అనంత విశ్వంలో ఉన్నవి. మన భూమి భౌతిక దేహ జీవనం పొందే ఆత్మ ఆ యితర అనేక భూలోకాల నుండి మరియు ఊర్ధ్వలోకాల నుండి వచ్చుచున్నవే. ఈ భూమిపై జన్మించిన మనిషి రక్త బంధం - ఆత్మ బంధం అనే మాయలో జీవిస్తాడు. మరణం తదుపరి ఈ రక్త బంధం. ఆత్మ బంధం శూన్యం. కేవలం గత జన్మ ఋణాలు తీర్చుకోడానికి ఏర్పడిన బంధాలే యివన్నీ.

నేటి ఆధునిక కాలంలో మనిషి భయంకర, దుర్మార్గ బుద్ధి, హత్య బుద్ధి, కపట బుద్ధి, విషపు నవ్వు బుద్ధితో జీవనం చేస్తూ వీలైనపుడల్లా దైవకార్యలు, దైవస్మరణలు దైవ దర్శనాలు చేసేస్తూ తన ఆశయ సాధనలో సాగిపోతున్నాడు. తన పాపాలన్నీ ఈ దైవస్మరణతో పోతాయనేది అతని వెర్రి భ్రమ. భగవంతుడు చూచేది మనిషి హృదయాంతర పొరలలోని రంగుని, ఆలోచనలను మాత్రమే. అంతేగాని మనిషి ప్రదర్శించే అంగులు, నవ్వులను మాత్రం కాదు. మనిషి ఆచరించే ప్రతీ ఒక్కపని, ఆలోచనల పూర్తి ఫలితాలని ఆ మనిషి అనుభవించక తప్పదు. నీచుడు హిట్లర్ పారిపాలన చేశాడు. గ్రుడ్డిరాజు పాలించాడు. రాక్షసులు రాజ్యపాలన చేశారు. అంతమాత్రాన వారంతా ఉన్నతులుకారు.

ఇది నిజమా?!

ఈ లోకాలు నిజమా? అనే ఆలోచన వస్తుంది. ఎలాంటి పరికరాలు, భూతద్దాలు వగైరాల వగైరా లేని రోజులలో అనగా యుగాల క్రిందట మహాఋషీశ్వర్లు విశ్వంలోని గ్రహాలను నక్షత్రాలను వారి దివ్య దృష్టితో వీక్షించి చెప్పటం జరిగింది.

తస్మాత్ జాగ్రత్త

భార్యని చంపే భర్తలు, హత్యలు చేసి అధికారం పొందవచ్చు. ధనార్జనలో మోసాలు చేసేవారు, నమ్మి మూడు ముళ్ళువేసిన భర్తని అవమానించే లేక యితర వ్యక్తితో సంబంధాలు పెట్టుకొని తద్వారా భర్తని కడతేర్చేవారు, ఒక మాటలో చెప్పాలంటే అధర్మం ఆచరించే వారు మరణానంతరం శిక్ష పొందే లోకాలు ఉన్నవి. అయితే, శిక్ష పడ్డప్పుడు చూద్దాం! అని భావించే వారు ఉంటారనే ప్రకృతి తల్లిదండ్రి పాపాలను వారి సంతానం అనుభగించే విధానం కొనసాగిస్తుంది.

ఈ అధర్మ ఆచరణ వ్యక్తులు మరణానంతరం పొందే ప్రథమ లోకం మాత్రం నరకం. ఇది తథ్యం, యదార్ధం.

# మరలా ఎప్పుడో? ఎక్కడో?

వేదగ్రంథాలు, ఋషీశ్వర వర్గాలు ఈ దైవ సృష్టిలో పదునాలుగు లోకాలున్నవని చెబుతున్నారు. పంచభూత శక్తులతో మాతృ గర్భంలో మానవ రూపం ధరించిన ఆకారంలోని పరమాత్మనుండి ఆత్మ కిరణం సూర్య భగవానుని ద్వారా ప్రవేశించడంతో మానవ జన్మ ఈ భూమిపై ప్రారంభం అవుచున్నది. ఆ తదుపరి అమ్మ, నాన్న, సోదరక్రమం. గురువు, బంధువులు, స్నేహితులు, శత్రువులు, జీవితభాగస్వామి, సంతానం ఇలా ఒకదాని తరువాత ఒకటి ఈ మానవ జన్మకి ప్రాప్తించుచున్నవి. ఆ తదుపరి జీవనం, జీవన విధానం, ఎంతో సంతోషం, దుఃఖం, ఆనందం, ఆప్యాయత, అభిమానం మున్నగు పదాల చుట్టూ మానవ జీవనం పెనవేసుకొంటుంది. ఎంతో ప్రేమ, ఎంతెంతో గాఢ ప్రేమాభిమానాలు.

ఇవి అన్ని ఈ జన్మలో ఈ భూమిపై మనిషికి జన్మతః ప్రాప్తించుచున్నవి. మరణం తదుపరి జననం ఉన్నదనేది అత్యంత ఖచ్చితమైన విషయం. దీనిని వేదాలు ఏనాడో వివరించాయి. ఈ వేద వివరణలోని ఒక భాగాన్ని శ్రీకృష్ణ పరమాత్మ భారత యుర్ధ ప్రారంభంలో మనిషి కర్మ సిద్ధాంతంగా వివరించారు. అదే మన భగవద్గీత. దీనిని ముందుగా విన్నవాడు అర్జునుడు. అదే సమయంలో మౌనంగా యుద్ధ రథంపై జెండా రూపంలో అధిరోహించిన ఆంజనేయుడు విన్నాడు. ఏది ఏమైనా ఈ భూమిపై మనిషికి బంధాలు ఏర్పడి జీవనం కొనసాగుచున్నది. ఆ మనిషికి మరణం ప్రాప్తించిన తరువాత ఆ ఆత్మ మరో లోకంలో మరో గర్భంలో జన్మించడం జరుగుచున్నది. ఆ తరువాత ఆ ఆత్మ మరలా మరో లోకంలో జన్మించడం, మరో జీవనం, మరో బంధము, మరో తల్లి, తండ్రి, సోదర బంధుగణాలు. ఇలా ఇలా 'ఆత్మ' యొక్క జీవన ప్రయాణ క్రియ కొనసాగుచున్నది. ఆత్మకి ఒక జన్మలో తారసపడి లేదా ఏర్పడిన బంధాలు మరలా అనేక వస్తువులతో అదే విధంగా ఏర్పడటం లేదు. అంచేతనే 'మరలా ఎప్పుడో ఎక్కడో' ఆ కలయిక అనేది దైవ రహస్యం. ఈ జన్మలో ఏర్పడిన కలయిక అత్యంత విలువైనది. ఈ జన్మలో పరస్పరం ఋణం ఉంచుకొంటే మరలా మరోజన్మలో కలవక తప్పదు. గత ఋణ శేష బంధాలే ఈ జన్మలోజీవన బంధాలు.

**– పి. గిరిరాజు సిద్ధాంతి**

Click here to get your free novaPDF Lite registration key 

# నిలువెత్తు విగ్రహాలు ఏం చేస్తాయ్?

ఒక వ్యక్తి కడుపేదరికంలో  జన్మించి ఆ తదుపరి రాజకీయ మార్గంలో పయనించి కోట్లాది రూపాయలను సంపాదించి, తన నిలువెత్తు విగ్రహాలను ఆ దేశంలోని చాలా ప్రాంతాలలో నెలకొల్పారు. అతగాడి పేరు కన్పించని ప్రాంతమంటూ ఆదేశంలో లేకుండా ఏశాడు. ఓరోజున మృత్యు దేవత అతనిని వరించినది. అతని మరణం తదుపరి అతని వారసులు అతనిని క్రమేపి మరచిపోయారు. కాని అతగాడి ఆత్మ ఆ ప్రాంతానికి బహుదూరంగా కడు హీనస్థితిలో జన్మించాడు.

మనిషి మరణం తదుపరి కనుమరుగయ్యేక అతని విగ్రహాలు ఎందుకు పనికి వస్తాయి. గాంధీ మహాత్ముడు, ఆయన లాంటి వారు మాత్రం మరణం తదుపరి ప్రజల హృదయాలలో జీవిస్తారు.

తనూ వారిలా జీవించేయాలని కలలు కని నిలువెత్తు విగ్రహాలను ఏర్పాటు చేసుకొన్న ఇలాంటి దౌర్భాగ్యులు సద్దాంహుస్సేన్ లాంటి వారిని చూచి జీవితపు విలువలు తెలుసుకొంటే మంచిది. వారివారి సమాధులను బంగారాలతో నింపుకొన్న పిరమిడ్‌లలోని మమ్మీ రూపాల రారాజులు చివరికి పొందినది ‘శూన్యం’ గతకాలంలో పాలించిన రాజులు, రారాజులెవ్వరూ మరణం తదుపరి తిరిగి కన్పించలేదు. ఏ జన్మ జీవితం ఆ జన్మదే. సద్వినియోగం చేసుకొంటే ఉత్తమ మరు జన్మలేకుంటే నీచ జన్మ. నీచ జన్మ ఆ తదుపరి జన్మగా ప్రాప్తించునన్న ఆలోచనలు లేని కొంత మంది అవినీతి, అధర్మ మార్గం ద్వారా కోట్లాది రూపాయలకు ఓ చేత్తో సంపాదించేస్తూ మరో చేత్తో ప్రజల సేవకుడిని అని అంటూ అనేక మీడియాలలో తరచూ మనకు కొంత మంది రాజకీయనాయకులు కన్పిస్తుంటారు. బహుశా ఇది నేటి కొంతమంది రాజకీయ నీతి అని ఆఫ్రికా దేశాలలోని ప్రజలు భావిస్తుంటారు. ఈ వాస్తవ కథ ఆఫ్రికా దేశాలకు సంబంధించినది సుమా!

# “నియంత్రణ”

జననం మనిషికి మొట్టమొదటి అనుభవం. కాని ఆ తదుపరి ఆ అనుభవాన్ని ఎవరికి చెప్పలేడు, జ్ఞాపకం చేసుకోనూ లేడు. మరణం మనిషికి చిట్టచివరి అనుభవం. కాని ఈ మరణ అనుభవాన్ని ఎవరికి చెప్పలేడు. ఈ జననం మరణం మధ్యకాలమే మనిషి జీవనం. ఈ జీవనం అంతా అతని గత జన్మ పాపపుణ్యాల ఆధారంగా దైవం నిర్ణయిస్తుంది. ఆ గతజన్మ కర్మ జీవనం అనుభవిస్తూ మనిషి దైవజ్ఞానం ఆ తదుపరి ఆత్మజ్ఞానం, ఆ తదుపరి ముక్తిజ్ఞానం, ఆ తదుపరి సిద్ధిస్థితి పొందుతాడు.

జీవన విధానంలో కాలాన్ని, యుగాన్ని అనుసరించి మనిషి కోరికలు, అభిలాష, ఆశయాలు ఏర్పడుచున్నవి. రాతియుగంలో మనిషి ఆశయం ఆహార అన్వేషణతో కొనసాగుతుంది. ఆ తదుపరి యుగాలలో సంపదలతో కొనసాగుచున్నది. ఆ తదుపరి చివరి యుగమైన కలియుగంలో మనిషి ‘దృష్టి’ అంతా ధనంచుట్టూ పరిభ్రమిస్తుంది. ఈ పరంపరలో మనిషి ధర్మాన్ని, అధర్మాన్ని, రాక్షసత్వాన్ని పొందుతుంటాడు. ధర్మబద్ధమైన మనిషి ధర్మబద్ధమైన ‘ధనం’, ధర్మబద్ధమైన జీవనవిధానాలతో కొనసాగుతాడు. అధర్మ పద్ధతిలో అన్యాయసొత్తు, ధనం సంపాదిస్తాడు. కాని చివరికి అది శూన్యం అయిపోతుంది. మనిషి అనుభవించే ప్రతి ఒక్క సంఘటన గతజన్మ కార్యాలతో ముడిపడి ఉంటుంది.

ఇకపోతే ‘ఋణం’ అనేది మనిషిని జన్మజన్మల నుండి వెంబడిస్తుంది. ఈ ఋణంతోనే మనిషి జీవనం ముడిపడి ఉంటుంది. ఎవరిసొమ్ము ఎవరికి ఋణం? ఎవరి సాహచర్యం ఎవరికి ఋణం? అనేది కూడా గతజన్మ ఆధారంగా ఏర్పడుచున్నది.

ఆత్మ మాలిన్యాలలో కొన్ని – మోసం – ద్రోహం అసూయ – భయంకర స్వార్థం. ఇవే మనిషిని అతని వారసులను పతనం చేస్తున్నవి.

ఎవరి మరణం ఎవరి చేతులలో? ఎవరి దుఃఖానికి ఎవరు మూలం? అనేదికూడా గతజన్మ కర్మతోనే ముడిపడి ఉంటుంది.

‘యుగం తరువాత యుగం’ యిది హైందవకాలమానంలోని లెక్క. ఇరవై ఎనిమిదవ మహాయుగంలోని కృతయుగం, త్రేతాయుగం, ద్వాపరయుగముల తదుపరి కలియుగం ప్రధమపాదం జరుగుచున్నది నేడు. మనిషి ఆలోచనలో ఎన్నో మార్పులు సంభవించాయి. ఒకనాడు నీతికి, ధర్మానికి కట్టుబడిన మనిషి నేడు అవినీతి, అధర్మాలకు కట్టుబడిపోయాడు. పాపం–పుణ్యం అనే పదాలను హిందూ మహాసముద్రంలోకి విసిరేసాడు. ‘స్వార్థం–మోసం–అత్యాశ’ అనే పదాలచుట్టూ పరిభ్రమిస్తున్నాడు. ‘అన్యస్త్రీని బలత్కరిస్తే భస్మమయిపోతావని’ ఒక దేవత రావణాసురునికి శాపమివ్వడం వలన, శాప ఫలితం తెలిసిన ఆనాటి రావణుడు తన అధీనంలో ఉన్న సీత జోలికి వెళ్ళలేదు. మనసు ఉస్సూరుమని రోదిస్తూ ఉంటే అది ప్రారంభంలో ఉసురుగా మారి ఆ తదుపరి శాపంగా రూపొంది కాలనాగై కాటేస్తుంది. భారత సంగ్రామం తదుపరి రాజ్యాన్ని, కొడుకులను పోగొట్టుకొని దుఃఖంలో ఉన్న గాంధారి, ధృతరాష్ట్రులను పరామర్శించడానికి పాండవులతోపాటు వెళ్లిన శ్రీకృష్ణపరమాత్మను గాంధారి కడుపుకోతతోశపించిన మాటలు ఆ తదుపరి యాదవ వంశ నాశనం అయ్యేట్టు చేశాయి. తన రాజ్యంగుట్టు, యింటిగుట్టు శ్రీరామునికి చెప్పిన రావణాసురుని సోదరుడు విభీషణునికి రావణాసురుడు చివరిలో శపించిన శాపం తాకింది.

ఇవన్నీ గతకాలంలోని కొన్ని సంఘటనలు. మరి ఈనాడు కాలం పరుగులో మనిషి ‘స్వార్థం–అత్యాశ–అధర్మం’ అనే సంకుచిత భావనలతో గావిస్తున్న రక్తపాతాలకు అతను, అతని వంశీయులు మూల్యం చెల్లించుకోక తప్పదు. అధికారాన్ని అడ్డుపెట్టుకొని, రాజకీయాన్ని అడ్డుపెట్టుకొని, తన వృత్తిని అడ్డుపెట్టుకొని, తన మేధస్సుని అడ్డుపెట్టుకొని పూర్తి ధనాశతోను, అధికార ఆశతోను కావిస్తున్న మారణ హోమంయొక్క ఫలితాలు అతగాడి వారసులను విడిచిపెట్టవు. లుంబినీ పార్కు కానివ్వండి,

మక్కా మసీదు కానివ్వండి, నిన్నటి జైపూర్‌లలో గావించిన అమాయకుల వధయొక్క 'శాపం-పాపం' ఆయా వ్యక్తులను విడిచి పెట్టదు. ఒకనాడు భరతమాత స్వేచ్ఛ స్వాతంత్ర్యాలకొరకు ఎందరో, ఎందరెందరో మహానుభావులు అసువులు అర్పించారు. అనేక త్యాగాలు చేసారు. కాని వారి వారసులెవ్వరూ నేటి రాజకీయాలలో లేరు. కాని నేడు రాజకీయాలను అడ్డుపెట్టుకొని వేలు, లక్షలు, కోట్లాది రూపాయలను సంపాదించి తమతమ వారసులను సయితం వారి రాజకీయ వారసులను చేయడం గమనిస్తున్నాము. వాస్తవానికి ఈ సొమ్ము వారి భవిష్య తరాలకు ఉపయోగపడదు. అవకాశం ఉందికదా అని నిర్భాగ్యులను తుపాకీ గుళ్ళకి బలిచేస్తున్న సంఘటనలు, లేదా అత్యాచారం చేస్తున్న సంఘటనలు రోజూ చూస్తున్నాము.

వైద్యవృత్తి చేతిలో ఉందికదా అని కొందరు స్వార్థంతోను, ధనాశతోను గావిస్తున్న అన్యాయాలు చూస్తున్నాము.

పేద విద్యార్థుల కొరకు ప్రభుత్వం యిచ్చిన ధనాన్ని దొంగిలించేవారిని చూస్తున్నాము. లంచం పేరుతో సంపాదించే మూటల వివరాలను ఎసిబి దాడుల్లో చూస్తున్నాము. "ధనం" అనేది ఒక "శక్తి". మనిషి తనను ఏ పద్ధతిలో సంపాదిస్తున్నాడు అనేదానిని ఆ "ధనశక్తి" గమనిస్తుంది. దానిని అనుసరించే ఆ ధనం మంచి-చెడూ అనే ఫలితాలను కాలగమనంలో అట్టి వ్యక్తులకు యిస్తుంది. ఈ ధన లక్షణాన్ని గమనించని వాళ్లు అనేక అధర్మమార్గాల్లో ధనసంపదలు సంపాదిస్తుంటారు. ధర్మ నియంత్రణ సృష్టిమూల సిద్ధాంతం.

స్నేహానికి ఒకరు, ప్రేమకి మరొకరు, వివాహానికి యింకొకరు అని భావించే నేటి యువతలో కొందరి జీవితాలు ఎలా కడతేరిపోతున్నాయో చూస్తున్నాము.

బెనజీర్ బుట్టో హత్యని చూచి "అయ్యో" అనుకొన్నాము. కాని ఆ బెనజీర్ బుట్టో ఒకనాడు ప్రధాని హోదాలో ఉన్నప్పుడు భారత సరిహద్దుల్లో గావించిన హత్యలకు గ్రీన్ సిగ్నల్ యిచ్చిందెవరని తెలిస్తే "అయ్యో" అని అనము.

భగవంతుడు కావాలని ఎవరికి అపకారం చేయడు. గతకాలంలోని కర్మల ఆధారంగా ఆయన తనదైన తీర్పుని చెబుతాడు.

అధర్మం, అన్యాయం వలన ప్రాప్తించిన సంతోష, ఆనందాలు తాత్కాలికం. ధనం స్తితి- హోదా సంపాదించడం ఘనకార్యం కాదు. న్యాయబద్ధమైన స్థితి పొందడం గొప్పధనం. ఎంతో మందిని ఉసురుపెట్టి ధనం సంపాదించిన వ్యక్తి వారసులు చివరికి కర్మజీవితాలు పొందుతారు. తప్పుడు లెక్కలను చూపి ఎదుటివాడి ఆస్తిని, ధనాన్ని కాజేస్తే భగవంతుడు చివరికి అతగాడికి తప్పుడు లెక్కలు చూపించి అతనిని, అతని వంశాన్ని శూన్యం చేసేస్తాడు. కంటికి కన్పించని సిరిసంపదలను మనిషి ఏర్పరచుకోవాలి. అవే అతనికి అతని వారసులకు సకల సంతోషకరమైన జీవితాన్ని యిస్తాయి. ఇది గొప్ప బాంకు బాలెన్స్. దొంగసొమ్ముతోనూ, లంచాలతోనూ, అధర్మ మార్గాలలోనూ స్థిరాస్తులను, బాంకు బాలెన్సులను సంపాదించి మురిసిపోతుంటారు కొందరు. చివరికి ఆ నవ్వులన్నీ గుండెలు బాదుకొనే ఏడ్పులుగా మార్చేస్తాడు ఆ సర్వేశ్వరుడు. అధర్మ సొమ్ము శాశ్వత సంతోషాన్ని, ఆనందాన్ని యివ్వదు. గతయుగాల సంఘటనలే దీనికి నిదర్శనం.

బలమైన వాస్తుని ఏర్పాటుచేసుకొని, ఖరీదైన పూజలను ఆచరించినంతమాత్రాన 'ఉసుర్లు-శాపాలను మనిషి తప్పించుకోలేడు.

మనిషి కూడా ప్రకృతిలోని ఒక భాగం. ప్రకృతి ఉత్పత్తిని ప్రేరేపిస్తుంది. మనిషి సంతానోత్పత్తి చేస్తున్నాడు. ఇవి రెండూ ఉత్పత్తికి నిర్దేశింపబడినవి. ప్రకృతి స్వార్థం-మోసం లేకుండా ఉత్పత్తి క్రియ చేస్తుంది. కాని మనిషి నిలువెల్లా విషపు ఆలోచనలతోను, విషపు నవ్వుతోను సిరులను సంపాదించి రాబోయే వంద తరాలకు సరిపడుతుందని భ్రమిస్తాడు. అది ఒట్టి భ్రమ. అతగాడి మరణం తదుపరి ఆ సిరులన్నీ వృధా అయిపోతాయి. భ్రష్టులు, మంద బుద్దులు, రోగిష్టివాళ్లు మాత్రమే అతని వంశంలో జన్మిస్తారు. ఒకనాడు భారతదేశంలోని స్వర్ణదేవాలయాలను కొల్లగొట్టిన గజనీమహ్మద్ వారసుల వంశాలు ఈ రోజున అడ్రసులేరు. గతకాలంలో భరతభూమిలోని సిరిసంపదలను ఎందరో విదేశీయులు దోచుకొని దేశాన్ని కొల్లగొట్టారు

Click here to get your free novaPDF Lite registration key

కాని ఈనాడు ఆ వ్యక్తుల తాలూకు వంశాలేవి లేవు. అధర్మ మార్గంలో సంపాదించిన సిరిసంపదలు కలకాలం నిలబడవు. ముత్తాతగారు చేసిన పాపాలకు మునిమనుమలు బలిపశువులు అవుతారు.

ఎవరిని ఎలా రక్షించాలి, ఎవరిని ఎలా శిక్షించాలో ఆ పరమేశ్వరునికి తెలుసు. భగవంతుడు 'ప్రేమ' స్వరూపుడు. ఎవరినీ కావాలని శిక్షించడు. రామాయణం, భారతం, గ్రీకుల ఇలియాడ్, బైబిల్ ప్రవచనాలలోను, ఖురాన్ గ్రంథంలోను, జైనుల విశ్వాసంలోను, బుద్ధుని ప్రభోదనలలోను కన్పించేది ఒక్కటే. అదే 'ప్రేమ' తత్త్వం. మదర్‌థెరిస్సా ఈ ప్రేమ తత్త్వాన్ని ఆచరించి చూపిన దేవత.

ఒకమనిషికి సాటిమనిషిపై సహజంగా ఉండాల్సిన ఈ 'ప్రేమ' మాయమయిపోయి దీనిస్థానంలోకి "స్వార్థం–మోసం–కుటుం, అత్యాశ–అధర్మం' చోటు ఏర్పరచుకొన్నాయి. కొంతమంది స్వామీజీలు దైవాంశ సంభూతులు. కాని కనీసం సాటిమనిషికి ఏర్పడిన ఒక చిన్న శారీరక రుగ్మతను సయితం వారు తగ్గించలేరు. వీరికి జేలు, జేజేలు. మతంపేరుతో కొంతమంది ఈనాడు చేస్తున్న, ఆచరిస్తున్న అకృత్యాలను మనం రోజూ చూస్తూనే ఉన్నాము. మతం మాటున మనిషి మృగ లక్షణాలు చూస్తున్నాము.

కష్టపడి చదివించిన తల్లిని–తండ్రిని ఈనాడు ఎంతమంది ఆదుకొంటున్నారు. తండ్రికి అనారోగ్యం వస్తే అతనిని అతని కర్మకి విడిచిపెట్టిన దౌర్భాగ్యులు ఎంతోమంది మనకు కన్పిస్తున్నారు. కుటుంబాలకు ఏవిధంగాను ఉపయోగపడకుండా జీవించే దౌర్భాగ్య సంతానం ఎంతోమందిని చూస్తున్నాము. ఎన్నో కబుర్లు చెబుతారు కాని తమతమ కుటుంబాలకు ఏమాత్రం ఉపయోగపడరు. తమను ఉన్నతులను గావించిన తండ్రిని ఏ ఒక్క విషయంలోను ఆదుకోవడం చేతకాని హీనులను మనం చూస్తున్నాము. లేదా తల్లితండ్రులను అనాధ శరణాలయాలలో చేర్పించి భార్య, పిల్లలతో కార్లల్లో షికారు చేసే కొడుకులను చూస్తున్నాము.

కాని ఒక్కటి నిజం. దైవం తన తీర్పుని చెబుతుంది. ఆ తీర్పుయొక్క శిక్షనుండి ఎవరూ తప్పించుకోలేరు. కాలం పండేంతవరకూ శిక్ష అమలుకాదు. అంతదాకా మనిషి ఎగిరి ఎగిరి గెంతుతూనే ఉంటాడు. ఉసుర్లు–శాపాలు నాన్‌సెన్స్ అంతా ఒట్టిదే అని భ్రమించే దౌర్భాగ్యులను కాలం తనదైన శైలిలో శిక్షిస్తుంది.

ఫలాన ఫలాన ఖరీదైన పూజలు, దైవదర్శనాలు లేదా ఖరీదైన వాస్తుని ఏర్పాటు చేసుకొని తనదైన నీచపద్ధతిలో మనిషి కొనసాగుతుంటాడు. అమాయకులను, అభం శుభం తెలియని అమాయకులను హతమార్చి పిశాచ ఆనందాన్ని పొందే పాపులు వారి చర్యల ఫలితాలను అనుభవించక తప్పదు. పూజలు, హోమాలు, దానాలు, దైవనామస్మరణలేవి వారి వారి పాపాలను తొలగించవు. దైవశిక్షనుండి తప్పించుకోలేరు. ఈ చర్య గడచిన ప్రతీయుగంలోను "కాలం" చేసి చూపించినది.

కాలం యొక్క శక్తిని భగవంతుని యొక్క యుక్తిని గ్రహించని అజ్ఞానులు తమదైనశైలితో జీవనం చేస్తూనే ఉంటారు. కాలం కూడా తనదైనశైలితో సమాధానం చెబుతూనే ఉంటుంది. ఇది ప్రతీ యుగంలోను జరుగుచున్న చర్యే.

అన్నెం పుణ్యం ఎరుగని అమాయకులను బాంబుదాడులతో హతమార్చిన పాపం వారికి ఏడు తరాలు ప్రాప్తిస్తుంది. సాటిమనిషి రక్తం త్రాగుతూ వికటాట్టహాసం చేసే భయంకర రాక్షసులు గతయుగాలలోను జన్మించారు. ప్రస్తుత కాలంలోను జన్మించి తమదైన రాక్షస–పిశాచ ఆనందాలు పొందుచున్నారు. ఇది ఉన్నతమైన దైవచర్యమాత్రం కాదు. ఇలాంటి రాక్షసులను ఎలా ఎప్పుడు శిక్షించాలో ఆ దైవానికి తెలుసు.

ప్రతీయుగంలోను అధర్మాన్ని శిక్షించడం, ధర్మాన్ని రక్షించడం అనే నియంత్రణ జరుగుచునే ఉన్నది. దీని కారణంగానే ఈ భూమిపై సామాన్య మానవులు జీవిస్తూ ఉన్నారు.

యతో ధర్మస్య తతో జయః

– – పి. గిరిరాజు సిద్ధాంతి, పంచాంగ కర్త, పెద్దాపురం.

Click here to get your free novaPDF Lite registration key

# ఒక వైద్యుడి సంపాదన

ఇతగాడు ఎయిడ్స్ పరీక్షలకు వచ్చే కొంతమందికి నెగిటివ్ ఉన్నప్పటికీ పోజిటివ్‌గా చెప్పి లక్షలాది రూపాయలు తీసుకొని మూడు నాలుగు నెలలు వైద్యం చేసి ఆ తదుపరి నెగిటివ్ రిజల్ట్స్ వచ్చాయని సదరు వ్యక్తులను నమ్మించెడివాడు. ఈ విధమైన సంపాదనతో కోట్లాది రూపాయల ఆస్తులు సంపాదించి తన ముగ్గురి సంతానానికి మంచి విద్య చెప్పించాడు.

ఎయిడ్స్ వ్యాధి లేని వ్యక్తులను ఎయిడ్స్ వ్యాధి సోకిందని ‘ధనం’ అన్యాయంగా సంపాదించడానికి లేని ఎయిడ్స్ వ్యాధి ఉందని నమ్మించాడో అదే ఎయిడ్స్ వ్యాధి అతగాడి ముగ్గురు సంతానానికి వచ్చి మరణించారు. మోసం ఎప్పుడూ మోసఫలితాలనే యిస్తుంది.

ఈ విషయంలో ఎవరికి మినహాయింపు ఉండదు. కాకపోతే కొంత కాలవ్యవధి పడుతుంది. ‘ధర్మాన్ని’ అధికమించి సంపాదించే ప్రతి ఒక్క పైసా చివరికి చెడు ఫలితాన్నే యిస్తుంది. తప్ప శుభ ఫలితాలు యివ్వదు. దీనిని గుర్తించని వ్యక్తులు మాత్రం అన్యాయపు మార్గంలో సంపాదన జీవనం చేస్తుంటారు. ఈ విధమైన పాపాలు ఏడు తరాలు ప్రవహిస్తాయి. ఈ తరహా జీవనంలో తాతగారు చేసిన పాపాలకు ఆయావంశాలలో పుట్టకతో బాధలు, కష్టాలు, రోగాలతో జననాలు కలుగుతాయి.

అత్నుఒక నీచ, పాప, అధర్మసంపాదన వ్యాపారి, కాని తన పాపాలు తనను వెంటాడకుండా ఉండాలని నిత్యం రోజుకి కనీసం రెండుసార్లు దేవాలయం చుట్టూ ప్రదక్షణ, పూజలు. దౌర్భాగ్యం ఏమిటంటే తన పాపాలన్నీ ఈ దైవ సందర్శనతో పోతాయని అతగాడు భావించడం. ఇతగాడు చేసిన పాపాల ఫలితాలను అతి తీవ్రంగా అతగాడి మూడవ తరం నుండి ప్రారంభ అయ్యి ఏడు తరాల వారసులవరకు అతి ఘోరమైన శిక్షని అనుభగిస్తారనే దైవజ్ఞానం అతనికి కొరవడినది.

తన మాతృదేశం పేదరికంలో మ్రగ్గిపోతుందని, తన ఊరిలో లెప్రసి వ్యాధిగ్రస్తులున్నారనియూ, తను ఆ ఊరిని ఉద్ధరిస్తున్నాని మోసపు మాటలతో అధికమైన సొమ్ము సంపాదించి ఆ ఊరికి రూపాయికి పావలా ఖర్చుచేసి పెద్ద పెద్ద ఆస్తులను సమకూర్చుకొనే వాళ్ళని కొన్ని కొన్ని దేశాలలో మనం చూడగలుగుచున్నాము. ఈ విధమైన వైట్ కాలర్ నేరగాళ్ళు చట్టాలకు దొరకరు. కాని దై చట్టాన్ని మాత్రం తప్పించుకొలేరు. ఇలాంటి వారు సంపాదించే సొమ్ము గురించి ప్రజలకు తెలుసు. దాన్ని బట్టే అట్టి వ్యక్తులకు గౌరవం, విలువ యిస్తుంటారు. అతి పేదరికంలో పెరిగి ఉన్నత స్థితిని పొందిన వాళ్ళుల్లో కొంతమందికి ధనంపై కల్గిన మానసిక పిచ్చి కారణంగానే ఈ విధంగా ప్రవర్తిస్తుంటారు. కాని వీరు సంపాదించిన ఆస్తులేవీ యితని వారసులకు ఉపయోగపడవు.

అనైతిక, అధర్మ వ్యాపారాలు ద్వారా సంపాదించుకొన్న కొండంత ఆస్తులేవి ఎలుకంత ఉపకారము చేయవు.

జన్మనిచ్చిన తల్లి–తండ్రుల ముసలితనంలో వారి అవసరాలు చూడకుండా స్వార్ధంతో వ్యవహరించే సంతానం, తత్‌ఫలితాలను వారి సంతానం ద్వారానే పొందుతారు. అధర్మ చర్యలెప్పుడూ అధర్మ ఫలితాలనే కల్గిస్తాయి.

అవకాశం అధికారం కల్గియుండటం వలన మోసపురిత చర్యలతో పొందిన రాజ్యం చివరికి దుర్యోధనుని నాశనం చేసి నిరుపయోగం అయ్యినది. ‘ధనం’ అనేది ఒక శక్తి. ఇది పైకి కన్పించదు. తనని ఎలా సంపాదించాడో అనే విషయాన్ని ఆ ధనం గమనిస్తుంది. దానిని అనుసరించి తత్ ఫలితాలను అది యిస్తుంది. తరతరాలుకు ఉపయోగపడాలనే ఆశయంతో అధర్మంగా సంపాదించిన కోట్లాది రూపాయాల ఆస్తులు చివరికి ఎందుకూ పనికి రాకుండా పోతాయి. లంచాల రూపంలోనో అధర్మ పద్ధుతుల ద్వారానో సంపాదించే సంపాదనలు మంచి ఫలాలు యివ్వవు.

భర్త రెండు చేతులా సంపాదిస్తున్నాడు. తనకు కల్గిన నలుగురు సంతానంలో యిద్దరు అతి చిన్న పిల్లలుగా ఉండగా చిన్న చిన్న అనారోగ్యాలతో మరణించారు. ఆ తదుపరి మూడవ సంతానం బాబు కూడా మరణించాడు. అప్పుడు అర్థం చేసుకొన్నది అతని భార్య ఆకస్మిక మరణాలకు కారణం భర్త పాపిష్టి సంపాదన అని, ఈ లోగ చివరి సంతానం పాపకి అనారోగ్యం, హాస్పటల్‌కి తీసుకెళ్ళిన ఆ యిల్లాలు తక్షణం తన మెడలో ఉన్న తన తండ్రి కష్టార్జితంతో చేయించిన పుస్తెల తాడుని అమ్మివేసి ఆడబ్బుతో పాపకి వైద్యం చేయించగా పాప ప్రాణాలు దక్కాయి. అటు నుండి అనగా ఆ హాస్పటల్ నుండి పాపని కట్టు బట్టలతో తీసుకొని పుట్టింటికి వెళ్ళిపోయి అతగాడికి విడాకులు యిచ్చేసింది. పాపిష్టి సంపాదన ఎంత భయంకరమో, ప్రమాదమో ఆ యిల్లాలు గ్రహించినది. యిక మరలా అతగాడి జీవితంలోకి తొంగి చూడలేదు. తన విద్యర్హతలతో ఉద్యోగం సంపాదించి పాపని పెంచి పోషించి విద్యావంతురాలని చేసి వివాహం చేసింది. కష్టార్జితపు సొమ్ముకి వెయ్యి ఏనుగుల బలం ఉంటుంది. అధర్మ సొమ్ముతో తాత్కాలిక ప్రయోజనమే కాని శాశ్వత లాభాలు ఉండవు.

హత్యలు చేయించి కుట్రలు పన్ని ఒక దేశంలో ఒక రాజకీయనాయకుడు రాజ్యాధికారాన్ని పొందాడు. చివరికి ఎన్నో కోట్లాది రూపాయల ఆస్తులను దేశదేశాలలో దాచుకొన్నాడు. కాని అతగాడిని, అతగాడి సంతానాన్ని ప్రత్యర్ధులు హతమార్చారు.

‘ధనం’ అనేది ఒక అద్భుత శక్తి. దానిని పంచభూతాలు, భగవంతుడు మెచ్చే విధంగా ‘ధర్మ’ పద్ధతులలో సంపాదించాలేగాని మోసపు నవ్వు లేదా అంగు నటనలను ప్రదర్శిస్తూ అధర్మ పద్ధతులతో సంపాదిస్తే అతగాడి మూడవ తరం నుండి సదరు పాపాలకు శిక్ష అమలు అవుతుంది.

ఏది పాపం ఏది పుణ్యం అనే విచక్షనను కూడా కొందరు మరచిపోయి ప్రవర్తిస్తున్నారు. రాబోయే కాలంలో ఏర్పడే ఫలితాలను ఊహించడంలేదు. కపట నవ్వుతో ఎదుటి వారిని నమ్మించవచ్చు కాని భగవంతుడిని నమ్మించలేము. భగవంతుడు మనిషి

# పుణ్యక్షేత్ర సందర్శన ఎవరికి?

ధర్మమార్గంలో జీవనం చేసే వ్యక్తులు పుణ్యక్షేత్రాలు సందర్శిస్తే తప్పక మోక్షం వస్తుంది. ఆధర్మ మార్గం, అన్యాయ మార్గం, మోస మార్గం, హత్య, కుట్రల మార్గాలలో జీవించేవాళ్ళు పుణ్యకేత్రాలుకు వెళ్ళి అక్కడ దైవాన్ని సందర్శించినంత మాత్రాన అట్టి వార్కి ఆ దైవం తన ఆశీస్సులను ఎట్టి పరిస్థితిలోను యివ్వడు. అధర్మానికి దైవం తన ఆశీస్సులు ఎలా యిస్తాడు? అంచేతనే తిరుపతిలోని గర్భగుడి నుండి బయటకి వచ్చిన తదుపరి 'ధర్మాన్ని ఆచరించండి అదే మిమ్ములను కాపాడుతుంది' అని వ్రాయబడి ఉంటుంది. కొంతమంది పై పేర్కొన్న తప్పుడు మార్గాల్లో జీవిస్తూ దైవ ఆశీస్సులను ఆశిస్తూ దైవ పుణ్యక్షేత్రాలను సందర్శిస్తుంటారు. కాని అది వారికి అడిఆశగానే మిగులుతుంది. అయితే తాత్కాలికంగా సుఖ సంతోషాలు మాత్రం ఉంటాయి. అతదుపరి కాలం పండాక కర్మను తప్పించుకోలేరు. ఈ సృష్టిలో ప్రతీ పదానికి ఒక ధర్మం నియంత్రించబడినది. ఈ ధర్మ నియంత్రణ పాటిస్తే ధర్మదేవత అట్టివారి గృహంలో నివాసముంటుంది. అతిక్రమిస్తే అధర్మదేవత ఏదో ఒక రోజున ఆ గృహంలో పాదం మోపుతుంది. ఆనాటి నుండి ఆ వంశాలలో భయంకర జీవనాలు ఏర్పడును. గత కాలంలో సంపాదించుకొన్న కొండల్లాంటి సిరిసంపదలు మాయమయిపోతాయి. అందుచేతనే తాతగారు, ముత్తాగారు చేసిన పాపాలకు లేదా పాపపు సంపాదనకి వారి మునిమనువళ్ళ సైతం వడ్డీ చెల్లిస్తుంటారు.

ధర్మ మార్గంలో జీవనం చేసేవారు పుణ్యక్షేత్ర సందర్శణ చేస్తే మోక్షం సిద్ధిస్తుంది. యుగాలు గడిచిన ఈ సిద్ధాంతం నిత్యనూతనం.

# శాపమంటే? అవి నిజమేనా?

శ్రీరామచంద్రుని పట్టాభిషేకము తదుపరి రామరాజ్య సుభిక్షం రాజ్యంగా ఉండిన రోజులలో తోటలో చిలుకలు పలుకుతున్న పదాల అర్థం చేసుకొన్న సీతాదేవి ఆ చిలుకలను చేరి అవి పాడుకొంటున్న సీతారాముల వర్ణనను విని ఆశ్చర్యచకితురాలై ఆ చిలుకలను బటులచేత బంధించి తెప్పించుకొని వాటిని వివరము అడుగగా, వాల్మీకి మహర్షి ఆశ్రమంలోనే పట్టి అక్కడనే పెరిగినాము. వాల్మీకి మహర్షి రామాయణ గాథని లిఖించిన తన శిష్యులచేత పాడించుచుండగా నిత్యం అవి పాటలను, ఆ కథని వినిన తమకు రామాయన గాథ, కంఠస్తమయ్యి, తాము కూడా నిత్యం ఆ రామాయణ గాథని వల్లె వేస్తుంటామని చెప్పగా శ్రీరామునిని వర్ణించమని సీతాదేవి అడుగగా ఆ ఆడ చిలుక శ్రీరాముని వర్ణనని వర్ణించి తనని ఆ విధంగా అడిగిన స్త్రీ సీతాదేవి అని గ్రహించి నామధేయం అడగగా తనే సీతాదేవఇనని చెప్పడం జరిగినది. అంతటా ఆ చిలుకలు తమని విడచి పెట్టవలెనని వేడగా సీతాదేవి ఆ ముచ్చటైన రామ పలుకులకు మిక్కిలి చకితురాలై వెంటనే విడిచిపెట్టలేదు. గర్భంతో ఉన్న ఆడచిలుక అక్కడే మరణించెను. మరణానికి ముందర గర్భిణిగా ఉన్నపుడు తనను తన భర్త నుండి వేరు చేసిన కారణంగా సీతాదేవి గర్భం వచ్చిన తదుపరి భర్తకి దూరమగునని శపించి మరణించెను. ఆ తదుపరి మగ చిలుక అక్కడికి వచ్చి మరణించిన తన భార్యని చూచి మిక్కిలి బాధకి గురై తన అయోధ్యలో మనిషిగా జన్మించి తన మాటల వలననే సీతాదేవి ఎడబాటు పొంది మిక్కిలి దుఃఖించునని శపించి దేహం విడిచెను. (పక్షిపురాణం ఆధారంగా)

ఆ తదుపరి కాలంలో ఆ మగ చిలుక ఒక రజకునిగా ఆవిర్భవించి తనదైన కఠిన మాటలు మాట్లాడం జరిగినది. రావణుని చెరలో ఉన్న సీతాదేవికి దేవేంద్రుని అమృతాన్ని దేవతలు ఇవ్వగా తన పతికి, మరిదికి ఆ అమృతంలోని భాగాలను భూదేవికి అర్పించి తనదైన అమృతాన్ని తీసుకొనినది. తత్ఫలితంగా రావణుని చెరలో ఉన్న సీతాదేవి ఎలాంటి అన్న పానీయాలను తీసుకొనలేదు. విషపూరితమైన శక్తిని గాలిలో నింపే అశోక చెట్ల నడుమ ఉన్న సీతాదేవికి వాయుదేవుడు తనదైన శక్తితో అశోక చెట్ల విషపూరితమైన గాలిని వడబోసి స్వచ్ఛమైన గాలిని ప్రసాదించెను. ఇకపోతే ఆమె పాదం మోపిన రావణ స్థలంలో భూదేవి తనదైన శక్తితో ఆ నేలని (స్థలాన్ని) శుద్ధి చేసెను. సీతాదేవిని రావణ వధ తరువాత శ్రీరాముడు తిరిగి చేపట్టడం జరగగా యావత్ అయోధ్యావాసులు మిక్కిలి సంతశించగా ఒకే ఒక వ్యక్తి 'రజకుడు' తనదైన మాటలతో శ్రీరామునిని నిందించగా, ఆమాటలకు వ్యధ చెందిన శ్రీరాముడు లక్ష్మణుని సాయంతో సీతాదేవిని వనవాసంలో విడిచి పెట్టెను.

ఆ సమయానికి సీతాదేవి గర్భం దాల్చెను. ఒకనాటి చిలక జంటల శాపంతో సీతాదేవి గర్భం దాల్చిన తదుపరి భర్తకి దూరంగా ఉండవలసి వచ్చింది. 'శాపాల'నేవి ప్రతీకాలంలోను ఉన్నవి. ప్రస్తుతమూ ఉన్నవి. దీనికి వాక్ శక్తి కావలసి ఉన్నది.

అది తూర్పుగోదావరి జిల్లాలోని ఒక ఊరు. ఒక ఉత్తమ బ్రాహ్మణుడు కుమార్తె వివాహం చేయదల్చి తనకున్న రెండు ఎకరాల భూమిని అమ్మకం పెట్టబోవగా, ఆభూమి కౌలుదారుడు ఆ భూమి వదలకపోవడంతో ఒక లాయరుని ఆశ్రయించగా, చివరికి కేసు పెట్టి కోర్టులోనెగ్గి, తన కోర్టు ఖర్చులకు ఆ భూమి సరిపోయినదని సదరు లాయరుగారు చెప్పగా ఆ వృద్ధ బ్రాహ్మణుడు గుండెలు పగిలేగా రోధించి నేలపై ఉన్న మన్ను తీసి అరచేతులతోనే నేలపై విడిచి, అటు దేశాంతరాలు పట్టి పోయెను. ఆ తదుపరి ఆ లాయరు ఏకైక కుమారుడు ఒక ప్రేమ వివాహ సందర్భంగా ఆత్మహత్య చేసుకొనగా, ఆ తదుపరి సంవత్సరం తిరిగేలోగా కుమారుని ఎడబాటు భరించలేక ఆ లాయరు కూడ కన్నుమూసెను. ఇది ఆ బ్రాహ్మణుని శాపం.

దీనినే 'ఉసురు' అంటారు. ఉసురులు తగిలి కొండల్లాంటి ఆస్తులు నాశనమైనవారు ఎందరో, ఎదుట వ్యక్తిని అకారణంగా దూషిస్తే అది శాపంగా తగలకమానదు. ఎదుటివారి మనసుకి మిక్కిలి బాధకలిగితే అది ఉసురుగా మారిపోయి నాశనం కల్గిస్తుంది.

అధికారం, లౌఖ్యం, మోసం, అవకాశం అనే పద్ధతులు ద్వారా ఎదుటివార్కి కల్గించే ప్రతి ఒక బాధ ఉసురుగా కాలాంతంలో పరిణమిస్తుంది. మనిషిని సర్వనాశనం చేస్తుంది.

అత్తామామలు, భర్త వలన బలవంతంగా విషం మ్రింగి ఆ తదుపరి ప్రభుత్వాసుపత్రికి పరుగున వెళ్ళి తనకు జరిగిన విషప్రయోగం గురించి డాక్టరుకి చెప్పి హాస్పటల్‌లో మరణించిన సంఘటన ఒకనాడు ఒక ఊరిలో జరిగినది. ఆ తదుపరి ఆ అత్తామములు, భర్త సర్వనాశనం అయ్యినారు. ఇలాంటి సంఘటనలు కోకొల్లలు. ఇంటి కోడలు మరణానికి కారకులైన వారిని ప్రకృతి విడిచిపెట్టదు. సర్వనాశనం చేస్తూనే ఉన్నది. స్త్రీ ఉసురు, స్త్రీ శానం కాలనాగై కాటేయక వదలదు. ఒక అధికారి అకారణంగా ఏ కాలితోనైతో ఒక అమాయకుడిని తన్నాడో ఆ అధికారి కాలు కాలగమనంలో క్యాన్సర్ వ్యాధికి గురైన సంఘటలు చూసాము. మనిషి దేహంలోని ఆత్మహృదయపు పొరలలో ఉద్భవించి ఏర్పడిన 'ధర్మ'బద్ధమైన చర్యను ఎదుటి వ్యక్తి అధర్మంతో చిత్రవధ చేసినపుడు అట్టి ఆత్మ హృదయపు పొరలో అమిత దుఖ పూరితమైన రోదన జనిస్తుంది. ఈ హృదయ దుఖపూరితమైన రోదనే ఉసురుగాను లేక శాపంగాను రూపాంతరం చెందును. ఎదుటివార్కి అధర్మంగా ఏ అపకారమైతే చేస్తామో అదే అధర్మ అపకారం త్వరితకాలంలో వెనక్కి వచ్చి తగులును. ఇది ప్రకృతి యొక్క ధర్మ నియంత్రణ. ఈ విధమైన ధర్మనియంత్రణ లేకుంటే సామాన్యుడుఈ భూమిపై ఏనాడో కనుమరుగైపోయేవాడు. సీతాదేవి హృదయాంతరాళలో జ్వలించిన అగ్ని జ్వాలలకు యావత్ లంక సర్వనాశనం అయ్యినది. ద్వేషం ఉన్నచోట కొడితే తిరిగి వచ్చి ప్రేమ ఉన్నచోట తగులును. ఎవరూ దేనికీ అతీతులు కారు. దీనినే ఆత్మ సంతోషం, ఆత్మ దుఖం అందురు. ఆత్మ దుఖమే ఉసురుగాను శాపంగాను వెనక్కి వచ్చి తగునును.

**– పి. గిరిరాజు సిద్ధాంతి**

Click here to get your free novaPDF Lite registration key

# నాగజాతి పాము - మనిషి పాపాలు

పాములలో అతి విశిష్ట లక్షణాలు కల్గిన పాము త్రాచుపాము. దీనికే నాగపాము అందురు. త్రాచు లేదా నాగపామును చంపడం మహాపాపం. ఈ పాపం మనిషి వంశాలలో ఏడు తరాల ప్రభావం చూపుతుంది. జాతకంలో కాలసర్పదోషం ఉన్నవార్ని ఈ పాము దోషం వెంటాడుతుంది. అట్టి జాతక దోష నివారణకు కాళహస్తి దేవాలయంలో సర్పదోషనివారణ పూజ చేస్తుంటారు. ఈ సర్పదోషం ఎంత అధికంగా ఉన్నది? అంటే అది ఏ స్థాయిలో దోషం కల్గిస్తుందనేది అనుభవజ్ఞులైన జ్యోతుష్యులకు తెలుస్తుంది. సాధరణంగా ఈ సర్పదోషం మనిషి యొక్క నేత్రాలను లేదా వైవాహిక జీవన సంతోషాలను సంతానాన్ని, దోషపూరితం చేస్తుంది.

భార్య గర్భం దాల్చిన సమయంలో ఆమె భర్త త్రాచుపాముని చంపిన యడల ఆ గర్భం నిలవదు లేదా జన్మించిన సంతానం సర్పమోము రూపురేఖలతో జన్మిస్తున్నారు. ఈ విధమైన కేసుని నేను నా వృత్తి జీవనంలో చూచాను.

తన భర్త అడవి ఘాట్‌రోడ్‌లో రోడ్డుకి అడ్డంగా పడుకొని ఉన్న పెద్ద నాగుపాము మీద నుండి తన లారీ నడిపిన పాపానికి ఆస్త్రీకి ఏ ఒక్క గర్భం నిలవలేదు. ఇది నా వృత్తిలో నా దృష్టికి వచ్చిన ఒక కేసు.

భోజనం చేస్తుండగా గృహంలోకి వచ్చిన మగ త్రాచుని చంపగా కేవలం గంట తేడాలో ఆడ త్రాచు పాము రాగా దానిని ఆ మరుసటి రోజున దొడ్డిలో గడ్డిమొక్కలలో కదలాడిన త్రాచు పాము పిల్లలను చంపిన మహాపాపానికి ఆ దంపతుల మధ్య ఆకస్మిక వైరం ఆ దంపతులు విడిపోవడమేకాకుండా అతగాడు జైలు పాలైపోయాడు. ఆ పాముని చంపిన రోజు రాత్రి అతని కలలో పాము కన్పించి నాశనం చేస్తానని చెప్పడం ప్రతి రోజు అతనికి ఎదురుపడింది.

తన పెరట్లోకి వచ్చిన నాగుపాముని చంపిన నేరానికి అతగాడి కొడుకు, కూతురుల వివాహిక జీవనం పెళ్ళయిన సంవత్సరములోనే న్యాయస్థానానికి పెళ్ళి వైవాహిక జీవితం సంతోషాలు లేకుండా పోయినవి.

మనిషి చేసే కొన్ని మహాపాపాలలో ఒకటి హత్య, లేదా హత్యలు, స్త్రీ, హత్య, శిశుహత్య, ధనం చోరత్యం. గృహస్తుల ఉసురు. ఉసురు సపాదనలు. ఇలాంటివి చివరికి సర్పశాపంగా రూపొంది తరాలు వెంటాడి వంశాలను అతలాకుతలం చేసేస్తుంది. తాతగారు లేదా ముత్తాగారు చేసిన పాపాలకు మనవడు లేదా మునిమనముల జీవితాలు సర్వభ్రష్టత పొందడం, ఉన్మాదులు, లేదా జైలు శిక్ష జీవితాలు పొందడం. యివన్నీ పాపం పామై వెంటాడటం వలన జరుగును. తమిళ జాతివారు సుబ్రహ్మణ్యస్వామిని నిత్యం ఆరాధిస్తారు. ఈ సుబ్రహ్మణ్యేశ్వరుడు మనిషి యొక్క సర్ప శాపాన్ని నివారించగల్గుతాడు.

పాములను తరచూ చంపే యనాదులలో కొంతమంది వారివారి జీవన స్థితులు ఆనాడు, ఈనాడు ఎలా ఉన్నవి అంటాయనేది వేరే చెప్పనవసరం లేదు. పొలంలో తరచు మంచంపై మధ్యాస్తకాలం నిదురించే ఓ యువకుని తలవద్దకి తరచూ వచ్చి వెళ్తుచున్న నాగుము విషయం తెలుసుకొన్న ఆ యువకుడు మాటువేసి ఆ పాముని చంపడం జరిగింది. ఫలితంగా సంవత్సరం తిరకుండా ఆ యువకుడు హైటెక్ హాస్పటల్ సయితం గుర్తు పట్టని వ్యాధితో మరణించిన సంఘటన ఒకటి జరిగింది.మనిషికి స్వప్నంలో నల్లపాము కరచినట్లు కలవస్తే, త్వరితకాలంలో ఆ మనిషి మరణం లేదా తీవ్ర అనారోగ్యం పొందుతాడు. పాముల గుంపు మనిషిని వెంటాడు చున్న యెడల అతగాడ్ని అతని గత జన్మ పాపాలు వెంటాడుచున్నాయని అర్థం. అతి తెల్ల పాము వచ్చి అతనితో ఆడుకొంటున్నట్లూ స్వప్నం వస్తే రాబోయే అదృష్టరోజులని గుర్తించవచ్చు. మనిషి గత జన్మ లేదా ఈ జన్మ పాపాలు, వంశ శాపాలు నాగుపామై తరిమి తరిమి వెంటాడి వెంటాడి జీవన గతులను మార్చివేయును.

అంచేతనే నాగుపాము యొక్క విశిష్టతను మనిషి గ్రహించాలనే ఉద్దేశ్యంతోను, గత జన్మ పాపాలను క్షమించమని వేడుకొడానికి తమను రక్షించమని మనిషి వేడుకొనే పూజే నాగుల చవితి. ఇది హైందవజాతి యొక్క అద్భుత దైవజ్ఞానం, కర్మజ్ఞానం.

అవకాశం దొరికినదికదా అని అమాయకులను నిర్దాక్షిణ్యంగా చంపే వ్యక్తులకు ఈ నాగ శాపం ప్రాప్తిస్తుంది.

హత్యా రాజకీయాలతో తాత్కాలికంగా పదవులు ప్రాప్తిస్తాయి. అతదుపరి వారి వారి వంశాలు నాగశాపానికి గురై భయంకర కర్మ జీవివితాన్ని పొందుతారు. మనకు రోడ్లుపై కన్పించే పిచ్చివాళ్ళు భయంకర వ్యాధిగ్రస్తులంతా వారివారి వంశాలలో ఒకనాటి పెద్దలు చేసిన పాపాలకు ప్రతిరూపాలు.

# శత్రుశేషం - సంసార దుఃఖ- సౌఖ్యం

గత జన్మలో అతిగా మిగిలిపోయిన కాపురం యొక్క శత్రుశేషం ఈ జన్మలో భర్తగానో, భార్యగానో మనిషి అనుభగించాల్సి ఉంటుంది. సాక్షాత్తూ శత్రువు జీవిత భాగస్వామి రూపంలో ఉంటుంది. అంటే ప్రత్యక్ష నరకం. ఈ విధంగా గత జన్మ శత్రువు భర్త రూపంలో ఉంటే ఆ 'స్త్రీ' అనుక్షణం నరకవేదనను అనుభగించాల్సి ఉంటుంది. ఈ కోవకు చెందినవారే అత్మహత్యలకు గురి అగుట, పిచ్చివారిగా మారిపోవుట జరుగును. లేదా ప్రతిక్షణం మానసికంగా కృంగిపోవుట జరుగును. ఇది గత జన్మ తాలూకు పాప ఫలితం. ఇట్టి కాపురాలు ఆర్థికంగాను, సామాజికంగా ఆశించిన వృద్ధి పొందలేవు.

గతజన్మ శత్రుశేషం భార్యరూపంలో ప్రాప్తిస్తే అట్టి మగవాడు అనుక్షణం మానసిక వేదన పొందడం వలన జీవన అభివృద్ధి ఆలోచనలు చేయలేక, ఒకవేళ చేస్తే అనుభవారాహిత్యంతో భర్య అడ్డు తగిలి భర్తీ చేయడానికి వీలులేని ఆర్థిక నష్టాలకు గురగును. జీవితకాలం తదురి వెనుక్కు తిరిగి చేసుకొంటే అట్టి కాపురాలు భగవంతుడు యిచ్చిన విలువైన జీవితంలో పొందిన ఆర్థిక, సామాజిక వృద్ధి శూన్యంగా మిగులును. ఇవన్నీ గత జన్మ శత్రు శేష ఫలితాలు. ఈ కోవకు చెందిన మగవారు సన్యాసులుగా మారిపోచుంటారు.

పరస్పరం మాటకలుపుకొని విలువలు యిచ్చుపుచ్చుకొనే కాపురాలు దినదిన ప్రవర్ధమానమై ఆర్థికంగాను, సామాజికంగాను మంచి వృద్ధిని సాధిస్తాయి.

మిత్ర ఋణ శేషం. శత్రు ఋణ శేషాలతోనే వైవాహిక జీవనం ఈ భూమిపై ఏర్పడుచున్నది.

# దైవ సమానుల ఆత్మశక్తి

1933వ సంవత్సరంలో 13వ దలైలామా "తుపెన్ గ్యాటిసొ" మరణించారు. అయితే ఆయన మరణాన్ని పెద్ద విషయంగా భావించని టిబిటయన్లు తమ 14వ దలైలామా ఎక్కడో జన్మించి ఉంటాడని, అతనిని ఏ విధంగా గుర్తించాలని ఆలోచించసాగారు.

13వ దలైలామా యొక్క మృతదేహాన్ని దక్షిణాముఖంగా కుర్చీలో కూర్చొబెట్టారు. కొన్నిరోజుల తరువాత ఆ మృతదేహం తూర్పుముఖంగా తిరిగి ఉండటం గమనించి, దీనిలో ఏదో అంతర్గతంగా ఆదేశం ఉందని భావించి, ఆ ఊరికి తూర్పుముఖంగా 14వ దలైలామా కోసం అన్వేషించడం ప్రారంభించారు.

వారికి "తాక్స్టస్ర్" అనే గ్రామంలో తాము అన్వేషిస్తున్న వ్యక్తి తారసపట్టాడు. అతనికి వారు అనేక రహస్య పరీక్షలు నిర్వహించి సంతృప్తి చెందారు. అతడు వారు అడిగిన అనేక కఠినమైన ధార్మిక సంబంధమైన ప్రశ్నలకు సమాధానం చెప్పి, వారు చూపించిన త్రిదండాన్ని తరతరాలుగా ఆచారంలో ఉన్న దలైలామాల దండం గుర్తించాడు.

1940వ సంవత్సరం జనవరి 14వ తేదీన ఆవ్యక్తి అత్యంత విశిష్ఠమైన 14వ దలైలామాగా అభిషిక్తుడయ్యాడు. అయితే అప్పటికి అతని వయస్సు కేవలం రెండు సంవత్సరాలు.

**– డాక్టరు పి. అరవింద్ కుమార్**

Click here to get your free novaPDF Lite registration key

# తిరుగు ప్రయాణానికి ఏర్పాట్లు?

సాధారణంగా ప్రయాణం వెళ్లేటప్పుడు సామాన్లు సర్దుకోవడం సహజం. కాని ఈ భూమిపై జన్మించిన మనిషి నాలుగైదు పదులు దాటిన తదుపరి తన తిరుగు ప్రయాణం నిమిత్తం సమాయత్తం అవ్వాలి. అది అతనికి మంచిది. జీవితపు ప్రయాణంలో అలసిపోయిన వారు కొందరు, ఓటమిలతో కొందరు విజయ దర్పంతో మరికొందరు. దుఃఖభారం, అవమాన భారం, ఆర్ధిక భారం, సంసార భారం, అనారోగ్యభారం ఇత్యాది అనేక విషయాలతో పోరాడి అసిపోయిన మనసుకు ప్రశాంతత కావలసి ఉంటుంది. తనవారి కోసం తపన తగ్గించుకోవాలి. తపనకి ఆరాటానికి అంతూ పొంతూ ఉండదు. ఏదో ఒక ప్రయోజనం లేనిదే చిన్న చీమను కూడా భగవంతుడు ఈ భూమి పై సృష్టించడు. ప్రతి ఒక్క జీవికి ఏదో ఒక ప్రయోజనం ఉంటుంది. ఇవన్నీ నాలుగైదు పదులుదాటే సరికి ఎలాగూ పూర్తయిపోతాయి. సంసారం, భోగభాగ్యాలు అనేవీ అతని కూడా తిరుగు ప్రయాణంలో ఉండవు. తిరుగు ప్రయాణంలో కూడా ఉండేవి అతగాడు ఈ జన్మలో సంపాదించుకున్న పాప–పుణ్యాలు. వీటి ఫలితాలను అతని మరణానంతరం అతని వారసులు ఎలానూ అనుభవిస్తారు. అతగాడు కూడా ఆ పాప–పుణ్యాల ఆధారంగా మరు జన్మ పొందవల్సి ఉంటుంది.

ఏదీ–ఎవరూ తనకు శాశ్వతం కాదనేది మనిషికి చివరి ఘడియలలో తెలియడం వలన ఎలాంటి ప్రయోజనం ఉండదు. పుణ్యం సంపాదించడానికి ధన సిరులే అవసరం లేదు. 'మాటసాయం' చేసినా చాలా పుణ్యం. యితరులకు అపకారం ఆశించకపోవడమూ పుణ్యమే. పాపం చేయడమంటే భగవంతుడు ఎదుటివానికి చేస్తున్న మంచిని అడ్డుకోవడమే. తద్వారా దైవ ఆగ్రహానికి గురిఅవుతారు. అదే పాపం అతినిని శిక్షిస్తుంది.

తను చెయ్యాల్సిన పనులు ధర్మబద్ధంగా పూర్తిచేసి, తన బాధ్యతలు నిర్వర్తించి, ఆ సర్వేశ్వరుడ్ని ఆరాధించుకొంటే ఆయనే తన వద్దకు పిలిపించుకొంటాడు. కనుక ఆ చివరి ప్రయాణానికి సన్నద్ధం, సమాయత్తం అవ్వడం మంచిది. ఆ సర్వేశ్వరుడి పిలుపుకోసం ఎదురుచూడడమే తిరుగు ప్రయాణానికి ఏర్పాట్లు.

# వైరాగ్యం దేనికి దారి తీస్తుంది?

సూర్యభగవానుని నుండి ఉద్భవించిన ఆత్మ తల్లిగర్భంలో రూపంపొంది ఈ భూమిపై జన్మిస్తుంది. ఈ అనంత సృష్టిలయ కారకుడు ఈ సుర్యభగవానుడే. ఈ భూమిపై జన్మించిన శిశువు దేహం వృద్ధి చెందుకొలదీ అనేకానేక, ఆశలు, కోరికలు, మృగతృష్ణలు నిత్యం. క్షణక్షణం పొందును. వాటిని వశపరచుకొనుటకు నిత్య పోరాటం. ఈ పోరాటంలో కొంతమంది విజయం మరికొంతమంది అపజయం. మానవుడి ప్రధమ కోరిక ఆహారం. ఈ ఆహారంలో అనేక రుచులు. దీనిని జిహ్వాచాపల్యం అందురు. ఆ తదుపరి యవ్వనం, ఆ తదుపరి ధనం కోరిక, ఆ తదుపరి సంతానం కోరిక, ఆ తదుపరి దైవం కోరిక. మనిషి హృదయం కోరికల ఫ్యాక్టరి. కాని ఏ ఒక్కదానిలో కూడా మనిషి పూర్తి తృప్తి పొందలేడు. నాది నాది అని భావించి జీవితంలో ఆరాటపడింది ఏదీ అతనిది కాదు అని తెలుసుకొని మొదటి పరాజయాన్ని పొందుతాడు. ఏదీ అతనిది కాదు. ఎవరూ అతని సొంతం కాదు. ఈ జన్మలో వారు తనవారు, మరుజన్మలో వారెవరో, ఇతనెవరో, ఎవరికి ఎవరూ ఒక్కటిగాదు. భిన్నమైన జీవనాలు, మనిషి సంపాదించిన ఆస్తులేవి అతనితోరావు. అనుభవించిన సుఖాలు సంతోషాలు ఏవి మూటగా అతనితో రావు. తను ఎవరికొరకై ఆరాటపడి ఆశతో జీవనం చేసాడో వారెవరూ అతనితోరారు. 'తను' అనేవాడు కేవలం వంటరి. ధనం సంపాదించి సంపాదించి విరక్తి పొందును. ధనం కోసం వెంపర్లాడి, పోరాటం చేసి చివరి ఓటమిలో ధనంవల్ల వైరాగ్యం పొందును. ధనం పట్ల వైరాగ్యం, బంధువుల పట్ల వైరాగ్యం, ఆఖరికి జీవితం పల్ల వైరాగ్యం పొంది భగవంతుని ప్రేమ కొరకు పరితమించి భగవంతుని ముక్తి కోసం ఎదురుచూచి చివరికి వైరాగ్యంతో దేహం వదిలి, మనిషి తను ఎవరో తెలుసుకున్న తదుపరి సమస్త విషయాలపట్ల వైరాగ్యం ఏర్పడును. ఈ వైరాగ్యమే దైవముక్తికి దారి తీస్తుంది. భగవంతుని కార్యం నెరవేర్చుటకు ప్రతిజీవి ఈ భూమిపై జన్మిస్తుంది. తనదైన దైవకార్యం పూర్తిచేసి తిరిగి ఆ పరమాత్మ చెంతకి పోతుంది. ఇదే మానవ లేదా యితర జీవుల జీవన కార్యం. బాల్యం, యవ్వనం, వృద్ధాప్యం ఈ అంచెలను ఎవరూ ఆపలేరు. మార్చలేరు. ఏ ఒక్కస్థితి స్థిరం కాదు. ఏ వయసు ముచ్చట ఆవయసుదే. ఏ వయసు విలువ ఆ వయసుదే. ఈ సృష్టిలో చివరి మానవ చర్య వైరాగ్యం. ఈ వైరాగ్యంలోనే దేహంలోంచి ఆత్మ విడుదల, తృప్తి, అసంతృప్తి అనేవి మనిషి జ్ఞానాన్ని, జీవన విధానాన్ని అనుసరించి ఉంటాయి.

అసహ్య స్థానంలో మాయా వ్యామోహం, మాయ సుఖం. ఇది శరీర వాంఛలలో ఒక ముఖ్యమైనది. ఆ సర్వేశ్వరుడు మనిషిని ఎంత వెర్రివాడిని చేశాడో ఈ ఒక్క అసహ్య స్థానంలో మాయా సంతోషం, ఆకర్షణని ఏర్పాటు చేయడంతో తెలుస్తుంది. అయినా ఈ మాయా వ్యామోమం మాత్రం కేవలం తాత్కాలికమై ఆ తువాత అంతా అసహ్యం. ఈ విషయాన్ని గ్రహించగలిగిన వాడికి విరక్తి తప్పదు. ఈ విరక్తే ఆనాడు వేమన మహనీయుని చేత అనేక సూక్తులు వ్రాయించినది. అనేకానేక రుచులతో, ఖరీదైన వస్త్రాలతో, పెంచి పోషించిన దేహం మరణంతో క్షణకాలంలో కుళ్ళి నశిస్తుంది అని తెలిసిననాడు రుచులపైన, వస్త్రధారణపైన వైరాగ్యం ఏర్పడుతుంది.

ఈ అందమైన లోకాన్ని ఉన్నతిని, అందరిని విడిచిపెట్టక తప్పదని తెలిసిననాడు లోకాలపైన, అన్నిటిపైన, అందరిపైన వైరాగ్యం ఏర్పడుతుంది. మరి దేనిపై వైరాగ్యం ఏర్పడదు అని ఆలోచిస్తే మనిషి దేహంలోని 'ఆత్మ'కి పరమాత్మపైన వైరాగ్యం ఏర్పడదు. పరమాత్మపై ఆరాటం, ఉబలాటం, ఆశ, చూపు, కోరిక ఏర్పడి అది అతీత ఆనందానికి దారి తీస్తుంది. ఇదే పరమాత్మతో మమైక్యానికి, ఆనందాన్ని ఇస్తుంది. అనేకానేక వైరాగ్య పరంపరలు పరమాత్మవైపు ఆకర్షనకు దారి ఏర్పరచును.

– **పి. గిరిరాజు సిద్ధాంతి**

Click here to get your free novaPDF Lite registration key